## విలేఖరులు కావలెను

ప్రతికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:255 | బుధవారం ఏప్రిల్ 15, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# అంబేద్కర్ మోడీ నివాళులు

## దేశ నిర్మాణాంలో అంబేద్కర్ కృషి అపూర్వమని వెల్లడి



డాక్టర్ భీమ్ రావ్ రాంజీ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ నివాళులు అర్పించారు. దేశ నిర్మాణంలో అంబేద్కర్ కృషి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. న్యాయబద్ధమైన, ప్రగతిశీల సమాజాన్ని నిర్మించేందుకు బాబాసాహెబ్ జీవితం, కృషి తరతరాలకు స్ఫూర్తినిస్తున్నాయని ప్రశంసించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. 'డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు. దేశ నిర్మాణ దిశగా ఆయన చేసిన కృషి ఎంతో స్ఫూర్తిదాయకం. ఒక న్యాయబద్ధమైన, ప్రగతిశీల సమాజాన్ని నిర్మించేందుకు ఆయన జీవితం, కృషి తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉన్నాయి' అని ట్వీట్ చేశారు.మరోవైపు అంబేద్కర్ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా పలువురు ప్రముఖులు నివాళులు అర్పించారు. ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్, తెలంగాణ సిఎం రేవంత్,మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సహా వివిధ రాష్ట్ర ప్రముఖ నేతలు నివాళులు అర్పించారు. దేశం కోసం ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. అలాగే అంబేద్కర్ వాదులు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆయణ్ని గుర్తు చేసుకుంటున్నారు

# ఇకపై లోక్‌సభలో 850 స్థానాలు..?

నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ బిల్లులకు రంగం సిద్ధమైంది. ఈ నెల 16న రెండు బిల్లులను కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనుంది. ఈ రెండింటి గురించి పార్లమెంటరీ వ్యవహారాలశాఖ ఎంపీలకు సమాచారం ఇచ్చింది. ఆ ప్రతులను వారికి పంపింది. నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించిన బిల్లు ప్రతిపాదనల ప్రకారం.. రాష్ట్రాల్లో 815 వరకు లోక్‌సభ స్థానాలు పెంచనున్నారు. కేంద్ర పాలిత ప్రాంతాల్లో 35 వరకు స్థానాలు పెరిగే అవకాశం ఉంది. దీంతో మొత్తం లోక్‌సభ స్థానాలు 543 నుంచి 850కి చేరొచ్చని తెలుస్తోంది. లోక్‌సభలో ఇందుకు సంబంధించిన బిల్లు ఆమోదం పొందిన తర్వాత కేంద్ర ప్రభుత్వం డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటుచేసి చకచకా సీట్ల పెంపు కార్యక్రమం పూర్తిచేసి 2029 ఎన్నికల్లో అమలు చేయనున్నట్లు తెలుస్తోంది.

2లో..



# వైకాపా ఉన్మాదం..

## ఉగ్రవాదం కంటే ప్రమాదకరంగా మారింది



అమరావతి: జగన్ ఏం చెబితే అది చేస్తాం.. ఆత్మాహుతి దళంగా పనిచేస్తామంటున్నవారు నాయకులా..? లేక ఉగ్రవాదులా? అని మంత్రి పార్థసారథి మండిపడ్డారు. రాష్ట్ర వినాశనం కోరుకుంటున్న వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడారు. "అగ్రనాయకత్వం ఆలోచనలో తప్పు ఉంటే చర్చించాల్సింది పోయి.. గుడ్డిగా అనుసరిస్తారా? అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకోవడమే వైకాపా పనిగా పెట్టుకుంది. రాష్ట్రంలో వైకాపా ఉన్మాదం.. ఉగ్రవాదం కంటే ప్రమాదకరంగా మారింది. వైకాపా హయాంలో అరాచక పాలన సాగింది. ప్రజాస్వామ్య వ్యవస్థలను నిర్వీర్యం చేసింది. అభివృద్ధి కంటే.. విధ్వంసానికి ప్రాధాన్యత ఇచ్చింది" అని మండిపడ్డారు.

# దేశానికి గాంధీ, అంబేద్కర్ రెండు కళ్లు

- బలమైన దేశంగా ఎదగడానికి బాబా సాహెబ్ కృషి
- తెలంగాణలో దళితులు అభ్యున్నతికి పెద్దపీట
- దళితబిడ్డలు ఉన్నత పదవుల్లో ఉంటే ఓర్వలేకపోతున్నారు
- ప్రస్తుత డీలిమిటేషన్‌తో తెలంగాణకు తీరని అన్యాయం
- అంబేద్కర్ జయంతి వేడుకల్లో సిఎం రేవంత్ రెడ్డి



దేశానికి గాంధీ, అంబేద్కర్ రెండు కళ్లలాంటి వారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.స్వాతంత్ర్య పోరాటంలో మహాత్మా గాంధీ పాత్ర ఎంత ఉందో.. దేశాభివృద్ధిలో అంబేద్కర్ పాత్ర అంతే ఉందన్నారు. లోయర్ ట్యాంక్‌బండ్‌లో నిర్వహించిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ.. ఆ ఇదకదరు మహానుభావులు దేశానికి రెండు కళ్లలాంటి వారని అన్నారు. రక్తం చిందకుండా యుద్ధం గెలవచ్చని గాంధీ నిరూపించారు. బలమైన దేశంగా భారత్ ఎదగడానికి అంబేద్కర్ కృషి చేశారు. ప్రజల కలలు సాకారం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. అలాగే తెలంగాణ ఉద్యమంలో గద్దర్ పాత్రను ఎవరూ మర్చిపోలేరని సీఎం తెలిపారు. గత ప్రభుత్వ కేబినెట్‌లో దళితులకు ప్రాధాన్యం ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ కేబినెట్‌లో దళితులకు ప్రాధాన్యం ఇచ్చామ న్నారు. దళిత బిడ్డ బడ్జెట్ ప్రవేశపెడితే చూడలేకపోతున్నారంటూ విమర్శించారు.

2లో..

# నీటికుంటలో పడి ఇద్దరు చిన్నారుల మృతి



యర్రగొండపాలెం: మార్కాపురం జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. నీటికుంటలో పడి ఇద్దరు చిన్నారులు మృతి చెందారు. యర్రగొండపాలెం మండలం బోయలపల్లిలో ఈ ఘటన చోటుచేసుకుంది. మృతులను శశి(12), దీపక్(10)గా గుర్తించారు. పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

2లో..

# పాతర ఏరివేత అంత సులువుకాదు!



2లో..

## ఆర్టీసీలో సమ్మె నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి: మంత్రి పొన్నం



2లో..

## కాంగ్రెస్ పార్టీయే తెలుగు ప్రజలను బంట్రోతులుగా చూసింది: కిషన్‌రెడ్డి

హైదరాబాద్: తెలుగు ప్రజలను కాంగ్రెస్ పార్టీయే బంట్రోతులుగా చూసిందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆక్షేపించారు. అంజయ్య, ఇతర సీఎంలను కాంగ్రెస్ పెద్దలు ఎలా అవమానించారో ప్రజలు గమనించారని అన్నారు.



2లో..

## నాతవరంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



### స్పీకర్ అయ్యన్న, హోంమంత్రి అని నివాళి

నాతవరంలో నిర్వహించిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో స్పీకర్ అయ్యన్నపాత్రుడు, హోం మంత్రి అనిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాతవరం, గొలుగొండ, కేడీ పేట ప్రాంతాల్లో నూతనంగా నిర్మించిన పోలీస్ స్టేషన్ భవనాలను నేతలు ప్రారంభించారు. పీఎం సూర్యఘర్ ముఫ్తీ బిజిలీ యోజన పథకం కింద ఎస్సీ, ఎస్టీ సోలరైజేషన్ పక్రియను స్పీకర్, హోంమంత్రి ప్రారంభించారు. హోం మంత్రిగా ఎలా ఉండాలో అనిత నిరూపించారని, అసెంబ్లీలో కూడా ఆమె ప్రసంగాలు అందరికీ అర్థమయ్యేలా స్పష్టంగా ఉంటాయని స్పీకర్ అయ్యన్నపాత్రుడు కొనియాడారు. అయ్యన్నపాత్రుడు తన రాజకీయ గురువని, ఆయన ప్రోత్సాహంతోనే తాను ఈ స్థాయికి చేరానని హోం మంత్రి వంగలపూడి అనిత భావోద్వేగ వ్యాఖ్యలు చేశారు.



2లో..

## తెలంగాణలో దారెత్తిస్తున్న ఎండలు



2లో..

## పులివెందులలో గంజాయి, నాటుసారా విక్రయాలు..

### 18 మంది అరెస్టు



2లో..

పులివెందుల: కడప జిల్లా పులివెందులలో గంజాయి, నాటుసారా విక్రయిస్తున్న 18 మందిని పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల నుంచి 15 కిలోల గంజాయి, 110 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు వివరాలను జిల్లా ఎస్పీ విశ్వనాథ్ మీడియాకు వెల్లడించారు. గంజాయి సరఫరా చేస్తూ పట్టుబడిన వారిలో వివేకా హత్య కేసులో పలుమార్లు సీబీఐ విచారణ ఎదుర్కొన్న భరత్‌కుమార్ యాదవ్ కూడా ఉన్నాడు. వైకాపా హయాంలో తుపాకీ లైసెన్స్ కలిగి, ఒకరిని కాల్చి చంపిన కేసులో భరత్ నిందితుడు.

# అంబేడ్కర్ తొలి ప్రధాని అయివుంటే...

దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత, భారత్ కేవలం రాజకీయ స్వేచ్ఛ మాత్రమే కాదు, నాగరికత పునర్నిర్మాణ అంచులపై కూడా నిలిచింది. అలాంటి సమయంలో నాయకత్వం కేవలం పరిపాలనను మాత్రమే కాకుండా దేశ స్వరూపాన్ని, భవిషత్తును నిర్ణయిస్తుంది. ఆ సమయంలో జవహర్‌లాల్ నెహ్రూ పదవిలోకి వచ్చారు. కానీ అదే కాలంలో అత్యంత నిర్మాణాత్మకంగా ఆలోచించే మరో మహత్తర మేధస్సు అధికారానికి దూరంగా నిలిచింది. అది డా. బి.ఆర్.అంబేడ్కర్. ఆయన కేవలం రాజ్యాంగ శిల్పి మాత్రమే కాదు, భారతదేశాన్ని ఒక సంక్లిష్ట జీవిగా అర్థం చేసుకున్న తత్వవేత్త, సామాజికంగా విభజితమైన, ఆర్థికంగా అసమానమైన, వ్యూహాత్మకంగా బలహీనమైన దేశంగా చూశాడు. ఆయన దృష్టి అలంకారాత్మకమైనది కాదు; అది పునాది స్థాయిలో ఉన్నది. ఆయన భారతదేశపు తొలి ప్రధానమంత్రిగా ఉంటే, ఈ గణతంత్రం కేవలం స్వేచ్ఛా దేశంగా మాత్రమే కాకుండా, ఈ రోజుకి ఒక ప్రపంచ శక్తిగా ఎదిగేది. ఇప్పుడు భారత్ విభజన, దాని వల్ల ఏర్పడ్డ నిరంతర సమస్యలను పరిశీలిద్దాం.

స్వతంత్ర భారతదేశం ఎదుర్కొన్న మొదటి, అత్యంత కీలక సమస్య విభజనే. అనేకమంది నాయకులు దీనిని భావోద్వేగపూరితంగా, ఒక విషాద ఘట్టంగా చూశారు. కానీ అంబేడ్కర్ దీనిని విశ్లేషణాత్మకంగా చూశారు. తన ృఖుఎఆర్ఖుఅ శీర్జ్ష్ట్రవ ్రఖుతీశ్‌ఆశీఅ శీట ×అుఎఖు' అనే గ్రంథంలో, ఆయన ఒక కఠినమైన, అవసరమైన ప్రశ్నను లేవనెత్తారు: తమను తాము వేర్వేరు జాతులుగా భావించే రెండు సమూహాలు నిరంతర ఘర్షణ లేకుండా కలిసి జీవించగలవా? ముస్లింలకు ప్రత్యేక దేశం కోసం జిన్నా చేసిన డిమాండ్‌ను అంబేడ్కర్ అనివార్యంగా మాత్రమే కాకుండా, ఒక అవకాశంగా కూడా చూశారు. కానీ చరిత్రలో చోటుచేసుకున్న అస్తవ్యస్తతకు బదులుగా, అంబేడ్కర్ పథకం ప్రకారం వ్యవహరించేవారు. తొందర పాటుతో జరిగిన విభజనకు బదులుగా, ఆయన దశలవారీ మార్పును నిర్దేశించేవారు. 1) హడావిడిగా కాకుండా రెండు నుంచి మూడు సంవత్సరాల ప్రణాళికబద్ధంగా విభజన జరిగేది. 2) స్పష్టమైన సరిహద్దుల నిర్ధారణ జరిగేది. 3) భూభాగ విభజన, ఆస్తుల విభజన జనాభాకు అనుగుణంగా ఉండేది. ఉదాహరణకు విభజన సమయంలో భారత్‌లోని మొత్తం ముస్లిం జనాభాలో కేవలం 60శాతం పాకిస్థాన్‌లో స్థిరపడ్డారు, కాని 40శాతం భారత్‌నే ఎంచుకున్నారు. 3) ముఖ్యంగా ఆయన భారత్--పాకిస్థాన్ మధ్య సంపూర్ణ జనాభా మార్పిడిని గ్రీకు--టర్కీ నమూనాలో ప్రతిపాదించారు. దీని ద్వారా దీర్ఘకాలిక సామాజిక అస్థిరతను నివారించవచ్చని ఆయన నమ్మారు. లక్షల మంది ప్రాణాలు కోల్పోవడం, కోట్ల మంది నిరాశ్రయులుకావడం వంటి విషాదాలు గణనీయంగా తగ్గేవి. విభజన తాత్కాలిక బాధ, దీర్ఘకాల లబ్ధిగా మారేది.

అంబేడ్కర్ ప్రధానమంత్రిగా జమ్మూ--కశ్మీర్‌ను తక్షణం, పూర్తిగా రాజ్యాంగపరంగా ఏకీకృతం చేసేవారు. దీర్ఘకాల అంతర్జాతీయీకరణ, అనిశ్చితి ఉండేవి కాదు. ఆర్టికల్ 370 వంటి ప్రత్యేక హోదాను అంగీకరించేవారు కాదు. మొత్తం కశ్మీర్ భారతదేశంలో ఒక సాధారణ రాష్ట్రంలా కలిసిపోయేది.ఆర్థిక శాస్త్రవేత్తగా, జల విధాన నిపుణుడిగా, ఆయన నదులను జాతీయ శక్తి సాధనాలుగా చూశారు. ఇండస్ నదులపై ప్రవాహ వినియోగాన్ని గరిష్ఠంగా పెంచేవారు, ముందుగానే సాగునీటి మౌలిక సదుపాయాలను నిర్మించేవారు, ఏ ఒప్పందాన్నైనా పరస్పర ప్రయోజనం--వ్యూహాత్మక లాభాల ఆధారంగా చర్చించేవారు. ఆయన దృష్టిలో నీరు కేవలం జలశక్తిగా కాకుండా దేశానికి సైనిక శక్తిగా మార్చేవారు. నదుల అనుసంధానం, అలానే అంతర్రాష్ట్ర నీటి తగాదాలు లేకుండా ఒక స్పష్టమైన జాతీయ విధానం అమలు చేసేవారు.టిబెట్‌ను ఒక బఫర్ ప్రాంతంగా కోల్పోవడం వల్ల కలిగే పరిణామాలను అంబేడ్కర్ ముందుగానే అంచనా వేశారు. టిబెట్ స్వతంత్రత కోల్పోతే, భారతదేశం చైనాతో ప్రత్యక్ష ఒత్తిడిని ఎదుర్కొంటుందని హెచ్చరించారు. ఆయన విధానం చైనా విస్తరణకు వ్యతిరేకంగా బలమైన రాజనీతి చర్యలు తీసుకునేందుకు, టిబెట్ స్థితిని అంతర్జాతీయ వేదికలపై ప్రస్తావించడం అయ్యేది. అలాగే నేపాల్--మయన్మార్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యాలు లేదా ఏకీకరణ ద్వారా ఒక రక్షణ వలయాన్ని సృష్టించేవారు.

విభజనతో భారతదేశం సెంట్రల్ ఆసియాతో తన సంబంధాన్ని కోల్పోయింది. ఇది అంబేడ్కర్ అంగీకరించేవారు కాదు. ఆయన ఆర్థిక భౌగోళిక దృష్టిలో, సరిహద్దు ప్రాంతాల ద్వారా ట్రాన్సిట్ కారిడార్లను ఏర్పరచి, భారతదేశం ఖండాంతర వాణిజ్య మార్గాలతో అనుసంధానంగా ఉండేలా చేసేవారు. విభజనకు ముందు షరతుగా దీనిని ఉంచేవారు.కలాత్ (బలోచిస్తాన్) సంస్థానాన్ని భారతదేశంలో కలపడానికి వచ్చిన అవకాశాన్ని జవహర్‌లాల్ నెహ్రూ తిరస్కరించడం వ్యూహాత్మక లోపంగా మారింది. ఖాన్ ఆఫ్ కలాత్ చేసిన విలీన అభ్యర్థనను అంగీకరించి ఉంటే, గ్వాదర్ పోర్ట్ ప్రాప్తి, ఇరాన్--అఫ్గానిస్తాన్‌తో భౌగోళిక అనుసంధానం లభించేవి, భారతదేశ ఆర్థిక, భౌగోళిక పరపతి ప్రపంచానికి అనివార్యం కల్పించేది.సంస్థానాల విలీన ప్రక్రియను అంబేడ్కర్ మరింత కఠినంగా అమలుచేసేవారు. హైదరాబాద్ సంస్థానాన్ని 1948లో సర్దార్ వల్లభభాయ్ పటేల్ సైనిక చర్య ద్వారా విలీనం చేశారు. అంబేడ్కర్ నేతృత్వంలో ఇది మరింత ముందుగానే జరిగి ఉండేది.గోవా 1961 వరకు పోర్చుగీసు వలస పాలనలో కొనసాగడం అంబేడ్కర్ దృష్టిలో సరికాదు. ఆయన ఒక కచ్చితమైన కాలపరిమితి విధించి, అవసరమైతే తక్షణ చర్య తీసుకునేవారు. సార్వభౌమత్వం విషయంలో ఆయన ఏ మాత్రం రాజీపడేవారు కారు.ఒక ఆర్థికవేత్తగా, దూరదృష్టితో స్టేట్ సోషలిజం విత్ ప్రైవేట్ క్యాపిటలిజం అనే సిద్ధాంతంతో, 1991లో మాజీ ప్రధాని పీవీ నరసింహారావు ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణల మోడల్ ప్రవేశపెట్టేవారు. భూసంస్కరణలు, పారిశ్రామీకరణ, లేబర్ రైట్స్, నేషనల్ ఎకనామిక్ కౌన్సిల్, ఆర్థిక విప్లవానికి నాంది పలికేవారు.చిన్న రాష్ట్రాలు, అభివృద్ధికి సోపానాలని ఆయన నమ్మకం. అందుకే ఆర్టికల్ 3లో పొందుపరిచారు అంబేడ్కర్. ఎలాంటి ప్రాణనష్టం, ఉద్యమాలు లేకుండా భాష ఆధారిత, ప్రాంత ఆధారిత చిన్న రాష్ట్రాల ఏర్పాటు ఎప్పుడో జరిగేది. జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలు ఎప్పుడో ఏర్పడేవి. తెలంగాణ మొదట నుంచి ప్రత్యేక రాష్ట్రంగానే ఉండేది.

అంబేడ్కర్ మొదటి నుంచి మహిళా సాధికారత, సమాన హక్కులు, రాజకీయ, ఆర్థిక సమతుల్యత కోసం పోరాడారు. కేంద్ర మంత్రిగా ఆయన రాజీనామాకు కారణం మహిళా సాధికారత కోసం తాను ప్రవేశపెట్టిన హిందూ కోడ్ బిల్‌ను నెహ్రూ వ్యతిరేకించడమే.భారత్ బలంగా, ఐక్యంగా ఉండాలంటే, పోరాడి తెచ్చుకున్న స్వాతంత్ర్యం సురక్షితంగా ఉండాలంటే బలమైన కేంద్ర ప్రభుత్వం ఉండాలని అంబేడ్కర్ రాజ్యాంగంలో పొందుపరిచారు. అందుకోసం ఫెడరేషన్ కాకుండా యూనియన్ ఆఫ్ స్టేట్స్‌గా అభివర్ణించారు. ఐక్యత కంటే ఏకతకు ప్రాధాన్యం ఇచ్చారు.బీసీ కమిషన్ ఏర్పాటుకు పట్టు పట్టారు. అలాగే రిజర్వేషన్ అనే పదం కాకుండా రిప్రజెంటేషన్ అనే పదం వాడారు. ఆర్థిక, సామాజిక, రాజకీయ, విద్య రిజర్వేషన్స్ ద్వారా భారత కులాల ఐక్యతకు, ఏకీకరణ కొరకు పాటుపడ్డారు. దురదృష్టవశాత్తు ఇందుకు నెహ్రూ సహకరించలేదు. విద్య విముక్తికి మార్గమని, ప్రజలందరికీ ప్రయోజనకరమైన విద్యనందించడం ప్రభుత్వ బాధ్యతగా అంబేడ్కర్ భావించారు.దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడే రెండో రాజధాని అవసరం అని, అందుకు హైదరాబాద్ అనుకూల ప్రాంతమని ఎప్పుడో అంబేడ్కర్ చెప్పారు. ఇప్పుడు భారత్ ఆలోచిస్తోంది. అందుకోసమే రాష్ట్రపతి శీతాకాల విడిదికి హైదరాబాద్ వేదిక అయ్యింది.ఒక సామాజిక సంస్కర్త, విద్యావేత్త, ఆర్థిక నిపుణుడు, న్యాయకోవిదుడు, రాజనీతిజ్ఞుడు, శ్రామికవర్గ సంస్కర్త, మహిళా సాధికారత సాధన ప్రదాత, నీటి నిపుణుడు, రాజ్యాంగ ప్రదాత, విదేశీ వ్యవహారాల నిపుణుడు, ముఖ్యంగా ప్రగాఢ దేశభక్తుడు అయిన అంబేడ్కర్‌ను కులం ఆధారిత రిజర్వేషన్ అంశానికి పరిమితం చేయడం శోచనీయం.అంబేడ్కర్ భారత తొలి ప్రధానిగా ఉన్నట్లయితే, ప్రజాస్వామ్యం, జనాభా నిర్మాణం, భౌగోళికత, ఆర్థిక ప్రగతి, వంశ పారంపర్య రాజకీయాలు... ఇవన్నీ మరింత స్పష్టంగా ఉండేవి. విభజన శాశ్వత సమస్యగా కాకుండా, ఒక ముగింపు దశగా మారేది. అంబేడ్కర్ కేవలం స్వతంత్ర భారతదేశాన్ని మాత్రమే ఊహించలేదు; న్యాయసమ్మతమైన భారతదేశాన్ని ఒక విశ్వగురువుగా భావించారు. అంబేడ్కర్ ప్రధానమంత్రిగా ఉండివుంటే సింగపూర్ లీ క్వాన్ యూ శైలిని పోలి ఉండేది. భారతదేశం ఇప్పటికే ఒక గ్లోబల్ సూపర్ పవర్ అయి ఉండేది. స్వతంత్ర భారతదేశ నాయకత్వాన్ని ఆయనకు దక్కకపోనివ్వడం వల్ల మన జాతి ఒక గొప్ప ఆరంభాన్ని, అవకాశాన్ని కోల్పోయింది.

# పాతర పరివేత అంత సులువుకాదు!

మొదటిపేజీ తరువాయి
హర్మూజ్ జలసంధిలో సాగర మందుపాతరలు (సీ మైన్స్) ఎగిసిపడుతున్నాయి. కీలకమైన ఈ నౌకాయాన మార్గాన్ని మూసేందుకు ఇరాన్ వీటిని భారీగా అమర్చింది. ఇప్పుడు అవెక్కడున్నాయో తెలియదంటోంది. ఈ నేపథ్యంలో వాటిని తొలగించేందుకు అమెరికా నౌకాదళం రంగంలోకి దిగింది. ఈ మందుపాతరలను అమర్చడం సులువే. వాటిని గుర్తించి, తొలగించడమే కష్టం. ఇది దీర్ఘకాల ప్రక్రియ. వ్యయ ప్రయాసలమయం.

**ఏమిటీ మందుపాతరలు?**

సీ మైన్స్ పాత పరిజ్ఞానమే. 14వ శతాబ్దంలోనే చైనాలో వీటిని వాడినట్లు ప్రాచీన ఆధారాలు చెబుతున్నాయి. ఇవి నౌకలు, జలాంతర్గాములను పేల్చేయడానికి వాడే విస్ఫోటక పదార్థాలు. శత్రువును నిర్దేశిత ప్రదేశంలోకి రాకుండా చూడటానికి లేదా నిర్దిష్ట ప్రదేశానికి శత్రువును పరిమితం చేయడానికి వీటిని ఉపయోగిస్తుంటారు.

ఎన్ని రకాలు?

సముద్ర మందుపాతరలను నౌకలు, విమానాలు, జలాంతర్గాముల ద్వారా మోహరించొచ్చు. వాటిలో పలు రకాలు ఉంటాయి.

కాంటాక్ట్ మైన్స్: నీటిలో నౌక తగిలినప్పుడు ఈ మందుపాతరలు విస్ఫోటం చెందుతాయి. వీటి మోహరింపు చాలా సులువు.

ఇన్‌ఫ్లూయెన్స్ మైన్స్: ఇవి అధునాతనమైనవి. పేలడానికి నౌక ఢీ కొట్టాల్సిన అవసరం లేదు. ఈ మందుపాతరలు సెన్సర్ల ద్వారా నౌకలను గుర్తించి, విస్ఫోటం చెందుతాయి.

ఉప్పునీటి గుండా కదులు తున్నప్పుడు నౌకలు ఉత్పత్తి చేసే స్థిర విద్యుత్ ఆధారంగా ఒకరకం మందుపాతరలు విస్ఫోటం చెందుతాయి.

అయస్కాంత మందుపాతరలు.. నౌకల ప్రయాణం వల్ల నీటి అయస్కాంత తీరుతెన్నుల్లో వచ్చే మార్పుల ఆధారంగా స్పందిస్తాయి.

నౌకలు చేసే ధ్వనులకు స్పందించి అకౌస్టిక్ మందుపాతరలు పేలతాయి.

నిర్దిష్ట రకం నౌక కదలిక వల్ల నీటి పీడనంలో వచ్చే మార్పునకు అనుగుణంగా ప్రెజర్ మైన్స్ పేలుతాయి.

కొన్ని మందుపాతరల్లో వీటన్నింటి కలయిక ఉంటుంది. అలాంటివాటిని గుర్తించి, నిర్వీర్యం చేయడం కష్టం.

రిమోట్ కంట్రోల్ సాయంతో పేల్చేసే మందుపాతరలు కూడా ఉంటాయి.

భిన్న లోతుల్లో..

డ్రిఫ్టింగ్ మైన్స్: వీటిని నీటిలో పెడతారు. అవి సాగర జలాల ప్రవాహాలకు అనుగుణంగా కదిలిపోతాయి.

మూర్డ్ మైన్స్: ఇవి చాలా పెద్దగా ఉంటాయి. లంగరుతో స్థిరంగా ఉంచుతారు. నీటి ఉపరితలానికి కొంచెం కింద ఇవి తేలియాడుతూ ఉంటాయి.

బాటమ్ మైన్స్: సాగర గర్భంలో వీటిని అమరుస్తారు. లక్ష్యంగా ఎంచుకున్న నౌకకు అనుగుణంగా ఇందులో పలురకాల సెన్సర్లను ఉపయోగిస్తారు.

లింపెట్ మైన్స్: ఇవి చాలా చిన్న మందుపాతరలు. గజ ఈతగాడు నీటిలో డైవింగ్ చేసుకుంటూ వెళ్లి నౌకకు అమరుస్తాడు. నిర్దిష్ట సమయం తర్వాత పేలేలా వీటికి టైమర్ పెడతారు.

**తొలగింపు రెండు రకాలు**

మైన్ స్వీపింగ్: ఇది పాత విధానం. ఇందులో ప్రత్యేక యుద్ధనౌక లేదా విమానానికి వెనుకభాగంలో పొడవైన తీగ లేదా ప్రత్యేక పరికరాలను ఏర్పాటు చేస్తారు. అది సాగరాన్ని ఒకరకంగా ఊడ్చుకుంటూ వెళుతుంది. ఈ క్రమంలో మందుపాతరలు తారసపడితే.. వాటి కేబుళ్లను తెంచేస్తుంది. ఫలితంగా అవి పైకి తేలియాడుతాయి. అక్కడ వాటిని నాశనం చేస్తారు.

మైన్ హంటింగ్: ఇది ఆధునిక విధానం. ఇందులో ప్రత్యేక పరికరాలు కలిగిన యుద్ధనౌకలు నేరుగా మందుపాతరలను వేటాడుతాయి. సోనార్‌ను ఉపయోగించి వాటిని గుర్తిస్తాయి. రిమోట్ వాహనాల సాయంతో వాటిని నాశనం చేస్తాయి. కొన్ని నౌకలు మైన్ స్వీపింగ్, మైన్ హంటింగ్ కూడా చేయగలవు. స్వయంచోదిత వాహనాలు సోనార్ సాయంతో సాగర గర్భాన్ని స్కాన్ చేస్తాయి.

# దేశానికి గాంధీ, అంబేడ్కర్ రెండు కళ్లు



గతంలో భట్టి విక్రమార్కకు సీఎల్పీ నేత హోదాను తొలగించేలా కుట్రలు జరిగాయని సీఎం రేవంత్ ఆరోపించారు. ఎస్సీ నాయకుడు స్పీకర్‌గా, ఆర్థిక మంత్రిగా ఉండకూడదా అని ప్రశ్నించారు. గత పదేళ్లలో ఎనాడైనా డైట్ ఛార్జీలు పెంచారా అని నిలదీశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కడితే ఓర్వలేక పోతున్నారంటూ వ్యాఖ్యానించారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్ విధానంతో పిల్లల భవిష్యత్తు మారుతుందని

తెలిపారు. ఇంటిగ్రేటెడ్, పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటుకు కృషి చేస్తున్నామని చెప్పారు. అధికారంలోకి వచ్చాక 67వేల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించామన్నారు. 67వేల ఉద్యోగాల్లో 87శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకే వచ్చాయని వెల్లడించారు. పదేళ్ల విధ్వంసం.. వందేళ్ల నష్టానికి దారి తీసిందని సీఎం వ్యాఖ్యానించారు. ఆనాడు చేసిన అప్పులు చెల్లిస్తూ.. తప్పులు సరిదిద్దుతూ పాలన కొనసాగిస్తున్నామని వివరించారు. మహిళా రిజర్వేషన్లు, సీట్ల పెంపుపై కేంద్రం గందరగోళం సృష్టిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా రిజర్వేషన్ల ముసుగులో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. 50 శాతం జనాభా ఆధారంగా.. మరో 50 శాతం జీఎస్‌డీపీ ఆధారంగా హైబ్రిడ్ మోడల్‌లో డీలిమిటేషన్ చేపట్టాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ హయాంలోనే మహిళా రిజర్వేషన్ బిల్లుకు రాజ్యసభలో ఆమోదం లభించిందని.. కానీ లోక్‌సభలో కొన్ని పార్టీలు అడ్డుకున్నాయని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. సమాన అవకాశాలతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడపవచ్చని అంబేడ్కర్ మార్గదర్శనం చేశారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

పేదలకు నాణ్యమైన విద్య కోసం గతంలో లేని విధంగా చర్యలు చేపట్టాం. తెలంగాణ పబ్లిక్ స్కూల్ విధానంతో పిల్లల భవిష్యత్ మారుతుంది. తెలంగాణ ఇంటిగ్రేటెడ్, పబ్లిక్ స్కూళ్ల ఏర్పాటుకు కృషి చేస్తున్నాం. గతంలో చేసిన అప్పులు, తప్పులను సరిదిద్దుకుంటూ ముందుకెళు తున్నాం. పదేళ్ల విధ్వంసం.. వందేళ్ల నష్టానికి దారి తీసిందని సీఎం అన్నారు. కాంగ్రెస్ హయాంలోనే మహిళా రిజర్వేషన్ బిల్లు రాజ్యసభలో ఆమోదం పొందింది. ఈ బిల్లును లోక్‌సభలో కొన్ని పార్టీలు అడ్డుకున్నాయి. ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసే ప్రయత్నం చేస్తున్నారు. దక్షిణాదిన కుటుంబ నియంత్రణ వల్ల జనాభా తగ్గి సీట్లు కోల్పోయే పరిస్థితి. కేంద్రం ఆదేశాలు పాటించి జనాభా నియంత్రణ పాటిస్తే నష్టం చేస్తున్నారు. తెలంగాణకు తీరని నష్టంపై అభ్యంతరం లేవనెత్తాం అని సీఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

# నాతవరంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు

మొదటిపేజీ తరువాయి
సభాపతి అయ్యన్నపాత్రుడు నేతృత్వంలో రాజధాని అమరావతి బిల్లుకు చట్టబద్ధత కల్పించడం చారిత్రాత్మకమని తెలిపారు. గత ప్రభుత్వంలో దుర్వినియోగమైన ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను ప్రస్తుత ఎన్డీఏ ప్రభుత్వం.. దళితవాడల అభివృద్ధికి వినియోగిస్తోందని వెల్లడించారు. రాష్ట్రంలో గంజాయి అక్రమ రవాణాపై రాజీలేని పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. అమాయక గిరిజనులు ఈ ఊబిలో పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని హెచ్చరించారు. నేరగాళ్లు, రౌడీ మూకలపై పీడీ యాక్ట్ ప్రయోగిస్తామని, ఎన్డీపీఎస్ చట్టాన్ని మరింత కఠినంగా అమలు చేస్తామని స్పష్టం చేశారు. రాబోయే ఆరు నెలల్లో నర్సీపట్నం నియోజకవర్గంలో గంజాయి రవాణా, రౌడీయిజాన్ని పూర్తిగా అణచివేస్తామని హోం మంత్రి అనిత హామీ ఇచ్చారు.

# ఆర్టీసీలో సమ్మె నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి: మంత్రి పొన్నం

మొదటిపేజీ తరువాయి
హైదరాబాద్: ఆర్టీసీ కార్మికులు సమ్మె నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. ఉద్యోగుల సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించడానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనం, కార్మిక సంఘాలకు సంబంధించిన అంశాలు ప్రభుత్వ పరిధిలో ఉన్నాయని.. ఈ రెండు అంశాలు తప్ప మిగతా సమస్యలపై చర్చించడానికి సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. ఇటీవలే ఆర్టీసీ ఉద్యోగులకు 2.1 శాతం డీఏ అమలులోకి తీసుకువచ్చామని.. ప్రస్తుతం ఎలాంటి డీఏ బకాయిలు పెండింగ్‌లో లేవన్నారు. ఆర్టీసీ ఉద్యోగులకు పీఆర్సీ అంశం కూడా ఆలోచిస్తున్నామని తెలిపారు. సంస్థ ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రకటించారు.

# కాంగ్రెస్ పార్టీయే తెలుగు ప్రజలను బంట్రోతులుగా చూసింది: కిషన్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి
జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన చేస్తే దక్షిణాదికి నష్టమని ఇన్ని రోజులు అన్నారని, జనాభా ప్రాతిపదికన కాకుండా ప్రతి రాష్ట్రంలో 50 శాతం సీట్లు పెంచుతుంటే.. ఇప్పుడు కూడా వితండవాదం చేస్తున్నారని మండిపడ్డారు. డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ బిల్లులపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడారు.

"దక్షిణాదికి కీలక శాఖలు ఇవ్వట్లేదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఉప రాష్ట్రపతి పదవులు చేపట్టిన వెంకయ్యనాయుడు, సీపీ రాధాకృష్ణన్ దక్షిణాది వాళ్లు కాదా? ఎంపీ లక్ష్మణ్ ఉత్తరాదికి వలసపోతారని విమర్శిస్తున్నారు. రాహుల్ గాంధీ యూపీ వదిలిపెట్టి.. కేరళకు రాలేదా? దక్షిణాది సీఎంలు వెళ్తే.. రాహుల్ గాంధీ దిల్లీలో అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వట్లేదు. రాహుల్ గాంధీ ఆలోచనలు.. రేవంత్‌రెడ్డి డబ్బుతో కాంగ్రెస్ పార్టీ నడుస్తోంది.

జనాభా ప్రకారం నియోజకవర్గాల పునర్విభజన చేస్తే.. దక్షిణాదికి నష్టమని భావించే మోదీ కొత్త ప్రతిపాదన చేశారు. గతంలో ఉత్తరాది రాష్ట్రాలకు ఎక్కువ సీట్లు కేటాయించింది.. కాంగ్రెస్ పార్టీ కాదా? ఏ పార్టీ అధికారంలో ఉండాలనేది అంతిమంగా ప్రజలు నిర్ణయిస్తారు. ఏ రాష్ట్రానికీ నష్టం జరగకూడదనే 50శాతం నిష్పత్తిలో పెంచుతున్నారు. జనగణన పూర్తి కావడానికి చాలా సమయం పడుతుంది. ఈసారి జనగణనతోపాటు కులగణన చేస్తున్నాం. ఈ రెండూ పూర్తి కావడానికి సమయం ఎక్కువ పడుతుంది" అని కిషన్‌రెడ్డి అన్నారు.

# తెలంగాణలో తారెత్తిస్తున్న ఎండలు

మొదటిపేజీ తరువాయి
హైదరాబాద్: తెలంగాణలో ఎండలు మండుతున్నాయి. ఉదయం 9 గంటల నుంచే భానుడు భగభగమంటున్నాడు. రాష్ట్రంలో వివిధ చోట్ల 42 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇవాళ ఉమ్మడి ఆదిలాబాద్, మహబూబ్‌నగర్‌తోపాటు నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, హైదరాబాద్ జిల్లాలకు వాతావరణశాఖ ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. ఇవాళ ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్.. బుధవారం ఉమ్మడి ఆదిలాబాద్‌తోపాటు నిజామాబాద్, ఖమ్మం జిల్లాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉంది. గురువారం నుంచి ఎండలు మరింత తారెత్తించే అవకాశమున్నట్లు వాతావరణశాఖ తెలిపింది.

# ఇకపై లోక్‌సభలో 850 స్థానాలు..?

మొదటిపేజీ తరువాయి
సీట్ల పెంపు దామాషా ప్రకారం ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు కూడా పెరుగుతాయని సమాచారం. జనగణన తర్వాత అందులో వచ్చిన లెక్కల ఆధారంగా దామాషా ప్రకారం సీట్ల పెంపునకు అనుమతిస్తే ఉత్తర, దక్షిణ భారతదేశాల మధ్య తేడా వచ్చే అవకాశం ఉందని తొలినుంచి దక్షిణాది రాజకీయపార్టీలు ఆందోళన వ్యక్తంచేస్తున్న నేపథ్యంలో.. అన్ని రాష్ట్రాల్లో సగటున లోక్‌సభ, అసెంబ్లీ సీట్లు 50% పెంచాలని నిర్ణయించినట్లు తెలిసింది. దీనివల్ల అన్ని రాష్ట్రాలకూ ఇప్పుడున్న రాజకీయ ప్రాతినిధ్యం యథాతథంగా కొనసాగే అవకాశం ఉంటుందని సమాచారం.

సమావేశం కానున్న ఇండియా కూటమి..

నియోజకవర్గాల పునర్విభజన బిల్లుపై బుధవారం ఇండియా కూటమి నేతలు భేటీకానున్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసంలో ఈ సమావేశం జరగనుంది. బిల్లులో ప్రతిపాదించిన అంశాలపై సమాచారం అందిన నేపథ్యంలో.. వాటిపై చర్చించనున్నారు.

# కొన్ని దేశాలు డ్రోన్లు, హెలికాప్టర్ల సాయంతో సీ మైన్‌లను పసిగడుతున్నాయి.



ఛత్తీస్‌గఢ్‌లోని వేదాంత పవర్ ప్లాంట్‌లో భారీ పేలుడు (దీశ్రీఖర్ ఫ్ జూశీషవతీ జూశ్రీఖత్) చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో తొమ్మిది మంది మృతి చెందగా.. 30మందికి పైగా కార్మికులు తీవ్ర గాయాలపాలైనట్లు అధికారులు వెల్లడించారు. మంగళవారం కార్మికులు పని చేస్తున్న సమయంలో బాయిలర్‌లో వైఫల్యం తలెత్తడంతో ఒక్కసారిగా పేలుడు సంభవించినట్లు ప్రత్యక్ష సాక్షులు వెల్లడించారు. వెంటనే కార్మికులు బయటకు పరుగులు తీయడానికి ప్రయత్నించడంతో ప్లాంట్‌లోపల తొక్కిసలాట వంటి పరిస్థితి ఏర్పడిందన్నారు. దీంతో మరికొంతమంది గాయాలపాలయ్యారు. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

# మల్లెలమడుగులో హై లెవెల్ బ్రిడ్జ్ నిర్మాణం -- రహదారి కష్టాలకు శాశ్వత పరిష్కారం.

**•ఎమ్మెల్యే పాయంకు కృతజ్ఞతలు తెలిపిన స్థానిక ప్రజలు.**

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**
ఎన్నో ఏళ్లుగా వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న మల్లెలమడుగు గ్రామ ప్రజలకు ఇక ఉపశమనం లభించనుంది. గ్రామంలోని మల్లికార్జున స్వామి ఆలయం సమీపంలో సుమారు రూ.25 లక్షల అంచనా వ్యయంతో హై లెవెల్ బ్రిడ్జ్ నిర్మాణ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.

వర్షాకాల కష్టాలకు చెక్:
ప్రతి ఏడాది వర్షాకాలంలో వాగు దాటేందుకు గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతూ వచ్చారు. ముఖ్యంగా విద్యార్థులు, రైతులు, అత్యవసర సేవల కోసం వెళ్లేవారు ప్రమాదకర పరిస్థితులను ఎదుర్కొనేవారు. ఇప్పుడు ఈ హై లెవెల్ బ్రిడ్జ్ నిర్మాణంతో ఆ సమస్యలకు పూర్తిస్థాయి పరిష్కారం లభించనుంది.

ఎమ్మెల్యే హామీ నిలబెట్టిన పాయం వెంకటేశ్వర్లు:
స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గ్రామ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా గమనించి వెంటనే స్పందించారు. గిరిజన సంక్షేమ శాఖ నిధులతో రూ.25 లక్షలు మంజూరు చేయించి పనులను వేగంగా ప్రారంభించడమే కాకుండా, వచ్చే వర్షాకాలానికి ముందే అందుబాటులోకి తీసుకొస్తామని ఇచ్చిన హామీని



నిలబెట్టుకునే దిశగా చర్యలు చేపట్టారు.

**ప్రజల్లో హర్షం:**
బ్రిడ్జ్ నిర్మాణం జరుగుతుండటంతో గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న సమస్యకు పరిష్కారం లభించడంతో ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

గత ప్రభుత్వాలపై విమర్శలు:
స్థానికులు మాట్లాడుతూ, గత ప్రభుత్వాలు ఈ సమస్యను పట్టించుకోకుండా మాటలకే పరిమితమయ్యాయని విమర్శించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ నిధులు మంజూరు చేసి పనులు చేపడుతుండటాన్ని అభినందించారు.

కాంగ్రెస్ నాయకుల అభిప్రాయం:
కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ,
"ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కాని సమస్యను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రత్యేక చొరవతో పరిష్కరించటం



అభినందనీయం. ఈ బ్రిడ్జ్ నిర్మాణంతో గ్రామ ప్రజల కష్టాలు శాశ్వతంగా తొలగిపోతాయి" అని తెలిపారు.

భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి పనులు
అశ్వాపురం మండలంలోని అంతర్గత ప్రాంతాల్లో ఉన్న ఇతర వాగులపై కూడా ఇలాంటి హై లెవెల్ బ్రిడ్జ్‌ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని నాయకులు తెలిపారు. గ్రామీణ రహదారులను మెరుగుపరచడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు.

మొత్తంగా, మల్లెలమడుగు గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఈ హై లెవెల్ బ్రిడ్జ్ స్థానిక ప్రజల జీవితాలను సులభతరం చేయడంతో పాటు గ్రామ అభివృద్ధికి కొత్త దిశను చూపనుంది.

# సమస్యల పరిష్కారంలో చురుకుదనం -- ప్రజలతో స్నేహపూర్వకంగా మెలుగుతున్న సీఐ పులి రమేష్

**•ఎల్కతుర్తి సీఐ పులి రమేష్ సేవలు ప్రశంసనీయం**

**ఎల్కతుర్తి, ఏప్రిల్ 14 (జనసముద్రం)**
హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న సీఐ పులి రమేష్ పోలీస్ శాఖలో తన కర్తవ్యనిష్ఠ, సమర్థతతో విశేష గుర్తింపు పొందుతున్నారు. ఎల్కతుర్తి సర్కిల్ పరిధిలోని ఎల్కతుర్తి, వంగర, భీమదేవరపల్లి పోలీస్ స్టేషన్లలో శాంతి భద్రతలను కట్టుదిట్టంగా నిర్వహిస్తూ ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకున్నారు.పులి రమేష్ గతంలో వరంగల్ జిల్లా సహా జనగాం, నర్సంపేట, యనమాముల ప్రాంతాల్లో పనిచేసి విశేష అనుభవాన్ని సంపాదించారు. పోలీస్ టాస్క్ ఫోర్స్‌లో పనిచేసిన సమయంలో ఉన్నతాధికారుల ప్రశంసలు అందుకున్నారు. ఎక్కడైనా సంఘటన చోటుచేసుకున్న వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించడం ఆయన ప్రత్యేకతగా నిలిచింది.హుస్నాబాద్ నియోజకవర్గ పరిధిలోని భీమదేవరపల్లి మండలంలో జరిగిన కొత్తకొండ వీరభద్ర



స్వామి ఆలయ జాతర (2025--2026) సందర్భంగా పోలీస్ బందోబస్తును కట్టుదిట్టంగా ఏర్పాటు చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విజయవంతంగా నిర్వహించడంలో ఆయన కీలక పాత్ర పోషించారు.అలాగే గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించడంలో కూడా సమర్థత కనబరిచారు.ముల్కనూర్ సమ్మక్క జాతర సమయంలో డీసీపీ ధార కవిత, సీపీ సన్‌ప్రీత్ సింగ్, ఏసీపీ పింగళి ప్రశాంత్ రెడ్డి వంటి అధికారులతో సమన్వయంతో పనిచేసి మంచి పేరు తెచ్చుకున్నారు. ఎల్కతుర్తి కార్మెల్ కాన్వెంట్ పాఠశాలలో విద్యార్థులకు మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించి ప్రశంసలు అందుకున్నారు.ఏప్రిల్ 13, 2026న చింతలపల్లి గ్రామంలో నిర్వహించిన "అరైవ్ అలైవ్" కార్యక్రమంలో సీఐ పులి రమేష్ చురుకైన పాత్ర పోషించారు. సీపీ సన్‌ప్రీత్ సింగ్ గ్రామానికి వచ్చే వరకు గ్రామస్తులను ఓర్పుతో సమన్వయం చేస్తూ బయటకు వెళ్లకుండా నియంత్రించి పరిస్థితులను చక్కబెట్టారు. దీంతో గ్రామస్తులకు ఉపశమనం కలిగింది.సర్కిల్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటూ ప్రజలతో స్నేహపూర్వకంగా మెలుగుతున్నారు. అన్ని రాజకీయ పార్టీలతో సమన్వయం కలిగి ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించడంలో ముందుంటున్నారు.ప్రజలు మెచ్చిన పోలీస్ అధికారిగా సీఐ పులి రమేష్ తన క్రమశిక్షణ, నిబద్ధత, సేవాభావంతో పై అధికారుల ప్రశంసలు అందుకుంటూ ఎల్కతుర్తి ప్రాంతంలో ప్రజల మనసులు గెలుచుకుంటున్నారు.

# ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు...

**మిర్యాలగూడ పట్టణం.ఏప్రిల్ 14.(జనసముద్రం న్యూస్):**
భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో అధికారికంగా అన్ని కుల సంఘాలు,రాజకీయ పార్టీలు మరియు దళిత సంఘాలతో కలిసి ఘనంగా నిర్వహించారు,ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ప్రభుత్వ విప్ నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం డీసీసీ అధ్యక్షులు పున్నా కైలాష్ నేత పాల్గొన్నారు,రాజీవ్ భవన్ నందు అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు,అనంతరం అన్ని కుల సంఘాల రాజకీయ పార్టీల నాయకులతో కలిసి రాజీవ్ చౌక్ నుంచి బస్టాండ్ నందు గల అంబేద్కర్ విగ్రహం వరకు ఘనంగా భారీ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించారు,అనంతరం నాయకులు,సంఘాల నాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రహం ప్రాంగణంలో న్యాయ భోజ్,సహా పంక్తి భోజనాలు చేసి బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో ఉచిత బ్లెడ్ బ్యాంక్ ప్రారంభించి దాతలు రక్త దానం చేసి బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో ఉచిత పెరుగన్నం పంపిణీ కార్యక్రమం ప్రారంభించి ఇట్టి కార్యక్రమం వేసవి కాలం వరకు కొనసాగుతుందని తెలియజేసారు,ఇట్టి సందర్భంగా శాసనసభ్యులు బత్తుల



లక్ష్మా రెడ్డి మాట్లాడుతూ నేడు ప్రపంచ మేధావి,భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా అందరితో కలిసి ఇలా ఘనంగా నివాళులు అర్పించడం చాలా గర్వంగా ఉందని బాబా సాహెబ్ అందించిన రాజ్యాంగం వల్లే నేడు మనమందరం సమాన హక్కులతో జీవిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ రాజ్యాంగ విలువలను కాపాడటంలో ముందుంటుందని దళితులు,గిరిజనులు మరియు వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ చేసిన పోరాటం మరువలేనిదన్నారు,ఆయన బాటలోనే నడుస్తూ ప్రజా ప్రభుత్వం పరిపాలన కొనసాగిస్తుందని చదువుకో వ్యవస్థీకృతం అవ్వు పోరాడు అన్న బాబాసాహెబ్ పిలుపును మన యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు,పేద పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని అందులో భాగంగా ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో విద్యకు పెద్ద పీఠ వేసిందని ప్రజా పాలనలో భాగంగా



అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ఇందిరమ్మ ఇళ్లు మరియు సన్నబియ్యం ఇతర సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి పేదవారికి చేరేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని దేశంలో ప్రజాస్వామ్యం పరిరక్షించబడాలన్నా సామాజిక అసమానతలు తొలగిపోవాలన్నా అంబేద్కర్ సిద్ధాంతాలే మనకు మార్గదర్శకాలు కావున ఆయన ఆశయ సాధనలో మనమందరం భాగస్వాములం అవుదామని పిలుపునిచ్చారు,అలాగే మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధిలో కూడా కుల రాజకీయ పార్టీలకి అతీతంగా అందరు ఐకమత్యంతో భాగస్వాములు అవ్వాలని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో అధికారులు,నియోజకవర్గ కుల సంఘాల నాయకులు,ఉద్యోగ సంఘాల నాయకులు,రాజకీయ పార్టీల నాయకులు,దళిత సంఘాల నాయకులు,అంబేద్కర్ అభిమానులు,కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు

# అక్షర సూరీడు అంబేద్కర్ కు ఘనంగా నివాళులు

**•వివక్షతపై "వెపన్" లా వ్యవహరించిన గొప్ప విద్యావేత్త**

**జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి:14 ఏప్రిల్**
కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలో గలజమ్మికుంట (బాలురు) ఉన్నత పాఠశాలలో బి.ఆర్.అంబేద్కర్ 135 వ జయంతి ఉత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాదం సురేష్ బాబు ముందుగా బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన యోధుడు సామాజిక న్యాయం సమానత్వాన్ని ప్రోత్సహించేందుకు అహర్నిశలు శ్రమించారని, బౌద్ధమతం ప్రాధాన్యతనివివరించారు. తదనంతరం సహోపాధ్యాయుడు రాం. రాజయ్య




మాట్లాడుతూ అక్షర సూర్యుడు, అపర మేధావి, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌సామాజిక రుగ్మతలైన అంటరానితనం, వివక్షత నిర్మూలన కై ఒక "వెపన్" లా పోరాటం చేసిన గొప్ప సంఘసంస్కర్త.దాదాపు రెండు సంవత్సరముల 11 నెలల 18 రోజులు దేశ దేశాలు తిరిగి భారతదేశానికి ఒక గిఫ్ట్ గా భారత రాజ్యాంగాన్ని రచించి అందజేశారు. ఎన్నుకోబడిన పాలకులు మంచి



వారైతేనే రాజ్యాంగం మంచి, చెడు నిర్ధారణ చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. ఆర్థిక, అసమానతలను తొలగించేందుకు "విద్య" అనే సాధనాన్ని ఉపయోగించాలని,అందుకు ఉపాధ్యాయులే దిశా నిర్దేశకులని పేర్కొంటూ దేశంలోని బడులను బలోపేతం చేస్తే ఆ దేశం అభ్యున్నత స్థితికి చేరుకుంటుందని గుర్తు చేశారు. మహిళల హక్కుల పరిరక్షణలో అంబేద్కర్ చూపిన దూరదృష్టి విశేషమైనదని తెలిపారు. ఈ జయంతి వేడుకలలో సహోపాధ్యాయులు యేసుమని, వనజ, లక్ష్మి, శ్రీనివాస్, సమ్మయ్య, ప్రకాష్, చంద్రశేఖర్ (రిటైర్డ్ టీచర్) తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు





**•అంబేద్కర్ త్యాగాలను కీర్తించిన వక్తలు**

**జన సముద్రం న్యూస్, కోహెడ ఏప్రిల్ 14: (కోహెడ ప్రసాదరావు)**
భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ 135వ, జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలో అన్ని గ్రామాల్లో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగాను వైభవంగాను నిర్వహించారు. ఆయాగ్రామ పంచాయతీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల కేంద్రమైన కోహెడలోని ముఖ్య కూడలి వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

అంబేద్కర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలలో అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడి గా కీర్తించారు.

అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా,సంఘ సంస్కర్తగా , మహిళల హక్కుల కోసం ఎంతో కృషి చేశారని ,అంటరానితనం నిర్మూలన,కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటం,సమానత్వం,రాజ్యాంగ రచనలో ఆయన పాత్ర, మరియు విద్యా, కార్మిక హక్కుల కోసం చేసిన చట్టాలు ఆ మహాత్ముని ఈ భారత దేశం ఎప్పటికీ మరువలేదని పలువురు తమ ప్రసంగాలలో పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ ఉత్సవ కమిటీ చైర్మన్ బందెల బాలకిషన్, ఏ ఏం సీ చైర్మన్ బోయిని నిర్మల - జయరాజు, సర్పంచ్ బందెల సుజాత, ఎంపిడివో కృష్ణయ్య,ఎస్ ఐ అభిలాష్,తహసీల్దార్ నవీన్ కుమార్,మాజీ జడ్పీటీసీ సభ్యులు పొన్నాల లక్ష్మయ్య,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంద ధర్మయ్య, సీ పీ ఐ పార్టీ అధ్యక్షులు వేల్పుల శ్రీనివాస్, బీ ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పెరుగు నరేందర్ రెడ్డి,బీ జె పీ సీనియర్ నాయకులు ఖమ్మం వెంకటేశం,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్ణాకంటి మంజుల రెడ్డి,మాజీ వార్డు సభ్యులు వేల్పుల వెంకట్ స్వామి,సీనియర్ నాయకులు కొక్కుల సురేష్, రాష్ట్ర నాయకులు గవ్వ వంశీధర్ రెడ్డి, జాతీయ బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి వలుస సుభాష్,తెలంగాణ జాక్ కన్వీనర్ మంద మల్లేశం,బండ వెంకట్ స్వామి యాదవ్,అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు వేల్పుల జాన్,అడ్వకెట్ జెరిపోతుల కిరణ్ కుమార్,సామాజిక కార్యకర్త డాక్టర్ వేల్పుల జయ శంకర్,గూడ స్వామి, బందెల రాజమౌళి, తలారి నర్సయ్య,వివిధ గ్రామాల సర్పంచ్ లు మాజీ ఎంపిటిసిలు,వార్డు సభ్యులు అంబేద్కర్ వాదులు, పెద్ద సంఖ్యలో మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక న్యాయం కోసం అంబేద్కర్ మార్గంలోనే నడవాలి





**•సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాసులు**

**వెల్దండ,ఏప్రిల్,15(జనసముద్రం న్యూస్)**
భారత రాజ్యాంగ నిర్మాత డా, బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా చేర్కూర్ గ్రామ లో సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి, ఆమనగల్ మున్సిపల్ కౌన్సిలర్ పాపిశెట్టి రామకృష్ణ, మాజీ జెడ్పీటిసి విజేత రెడ్డి పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు, అనంతరం గ్రామ సర్పంచ్ బచ్చల కూర శ్రీనివాసులు మరియు పాలకవర్గం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ప్రారంభించారు ఈ సందర్భంగా సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాసులు మాట్లాడుతూ,అంబేద్కర్ సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం పోరాడిన మహానుభావుడని అన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం, విద్యా ప్రాధాన్యతపై ఆయన చూపిన దారిలోనే దేశం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. రాజ్యాంగ రూపకర్తగా అంబేద్కర్ సేవలు అపారమని, ఆయన ఆలోచనలు నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు,ముఖ్యంగా యువత విద్యపై దృష్టి పెట్టి సమాజంలో మార్పు తీసుకురావాలని సూచించారు, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామచంద్రయ్య,మాజీ ఎంపిటిసి భీమయ్య గౌడ్,ఉప సర్పంచ్ కొండలు,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పుట్టరామ్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు శేఖర్,బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ఎండి అల్లిలుద్దీన్, యువ నాయకుడు వై మహేష్, మాజీ ఉపసర్పంచ్ నరసింహ, మరియు గ్రామపంచాయతీ పాలకమండలి మరియు అంబేద్కర్ యువజన సంఘం నాయకులు అలాగే

# ఘనంగా కుషాయిగూడ డిపోలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**మల్కాజిగిరి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 12**
కుషాయిగూడ డిపోలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డిపో మేనేజర్ వి. వేణుగోపాల్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్: నవభారత రాజ్యాంగ నిర్మాతఆయన కేవలం ఒక వర్గానికి మాత్రమే నాయకుడు కాదు, ఈ దేశ తలరాతను మార్చిన గొప్ప దార్శనికుడు. ఏప్రిల్ 14, 1891న జన్మించిన ఆయన జీవితం.. విద్య మరియు పట్టుదల యొక్క గొప్పతనానికి ఒక నిదర్శనం. నేడు మనం ఆయనను జ్ఞానానికి చిహ్నంభారత రాజ్యాంగ పితామహుడుగా గౌరవించుకుంటున్నాం.కష్టాల నుంచి శిఖరాగ్రం వరకుచిన్నప్పుడు కులం పేరుతో ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నారు. కొలంబియా యూనివర్సిటీ మరియు లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ వంటి ప్రపంచ ప్రసిద్ధ సంస్థలలో చదువుకున్నారు.నేటికీ అక్కడ ఆయన విగ్రహాలు ఆయన తెలివితేటలకు నిదర్శనంగా నిలిచాయి.సమానత్వానికి పునాదిరాజ్యాంగ ముసాయిదా కమిటీ అధ్యక్షుడిగా, మన రాజ్యాంగాన్ని న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం మరియు సౌభ్రాతృత్వం



అనే పునాదులపై నిర్మించారు. ఈ కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ చంద్రమౌళి రవికిరణ్, నర్సింగ్ రావు, కౌసల్య, రోజా, షర్మిల, మంజు వాణి, వనిత, ప్రెసిడెంట్ చక్రం మోహన్, ఎస్సీ ఎస్టీ సెక్రటరీ పండరి, రామకృష్ణ, సుగుణాకర్,దయానంద్, రాజు, బీసీ గౌరవ అధ్యక్షుడు గడ్డం యాదగిరి, బిసి సంఘ అధ్యక్షుడు ఉపేందర్, వి సురేందర్, దుర్గేష్ మెకానిక్లు డ్రైవర్లు కండక్టర్లు అధికంగా పాల్గొనడం జరిగింది.

# గజగట్లపల్లి లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**జన సముద్రం న్యూస్, చిన్న శంకరంపేట మండలం, ఏప్రిల్ 14, మెదక్ జిల్లా**
అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని చిన్న శంకరంపేట మండలం గజగట్లపల్లి గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి ఎస్ఐ నారాయణ గౌడ్, సర్పంచ్ నాగభూషణం ఉప సర్పంచ్ రాజు, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. భారతరత్న బడుగు బలహీన వర్గాల వారికి సమాన హక్కులు కల్పించాలని పోరాడినయోధుడు బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సంతోష్, లింగం రాజ్, మత్స్య కార్మిక సంఘం అధ్యక్షుడు వెంకట్, శంకర్, ప్రవీణ్, సంతోష్, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్, గ్రామ అంబేద్కర్ సంఘం యువకులు, పెద్దలు పాల్గొన్నారు.



# ఎల్కతుర్తిలో ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు





•ముఖ్య అతిథులుగా సీఐ పులి రమేష్, ఎస్ ఐ అక్కినేపల్లి ప్రవీణ్ కుమార్

ఎల్కతుర్తి, ఏప్రిల్ 14 (జనసముద్రం)

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీఐ పులి రమేష్, ఎస్‌హెచ్‌ఓ అక్కినేపల్లి ప్రవీణ్ కుమార్, సర్పంచ్ మునిగడ లావణ్య హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సీఐ పులి రమేష్ మాట్లాడుతూ, అంబేద్కర్ ఆలోచనలు, ఆశయాలు ప్రతి ఒక్కరి జీవితంలో మార్గదర్శకంగా ఉండాలని పేర్కొన్నారు. కుటుంబ బాధ్యతలను గుర్తించి, ముఖ్యంగా పిల్లల విద్యపై తల్లిదండ్రులు దృష్టి సారించాలని సూచించారు. యువత డ్రగ్స్, గంజాయి వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న రోడ్డు భద్రత చర్యలపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలని, ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి వాహనం నడపాలని అన్నారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం ప్రమాదకరమని, గ్రామాల్లో "నో హెల్మెట్ -- నో ఎంట్రీ" నియమాన్ని అమలు చేయాలని సూచించారు.అనంతరం ఎస్‌హెచ్‌ఓ అక్కినేపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, అంబేద్కర్ జీవితం స్ఫూర్తిదాయకమని, చిన్ననాటి నుంచే అనేక అవమానాలు ఎదుర్కొన్నా, తన సంకల్పంతో గొప్ప స్థాయికి ఎదిగారని కొనియాడారు. ఆయన గురువు పేరు తన పేరుగా మార్చుకుని చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన మహనీయుడని అన్నారు.అనంతరం పోలీస్ సిబ్బందితో కలిసి అంబేద్కర్ జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. రోడ్డు భద్రత నియమాలను అందరూ కచ్చితంగా పాటించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం దాట్ల నరేష్ అధ్యక్షతన జరిగింది.మహనీయుల జయంతి మరియు వర్ధంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ అంబాల సుమన్, ప్రధాన కార్యదర్శి బొంకురి కార్తీక్, కార్యదర్శి జూపాక శ్రీనివాస్, సహాయ కార్యదర్శి చదిరాం రాకేష్, కోశాధికారి మేకల కిషన్, ముఖ్య సలహాదారు ఆరేపల్లి చంద్రమౌళి తదితరులు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.అలాగే మార్కెట్ కమిటీ చైర్మన్ సంతాజీ, ఎల్కతుర్తి సర్పంచ్ మునిగడ లావణ్య, వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, రాజకీయ నాయకులు, బహుజనవాదులు, అంబేద్కర్ వాదులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ప్రత్యేకంగా జిలుగుల మరియు జగన్నాథ్‌పూర్ గ్రామాల నుండి యువత డీజే సౌండ్స్, భారీ నీలిరంగు జెండాలతో ఉత్సాహంగా ర్యాలీగా చేరి కార్యక్రమానికి ఆకర్షణగా నిలిచారు. చివరగా బొంకురి కార్తీక్ వందన సమర్పణ చేశారు.

# మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో డా. బి.ఆర్. అంబేద్కర్‌కు ఘన నివాళులు.



జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:

భారత రాజ్యాంగ శిల్పి, దళితుల అభ్యున్నతి కోసం జీవితాన్ని అంకితం చేసిన మహానేత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాదిగ జేఏసీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి సిద్దెల తిరుమలరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అంబేద్కర్ సమాజంలో అణగారిన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడి, వారికి విద్య, ఉపాధి, సామాజిక గౌరవం కల్పించేందుకు రాజ్యాంగంలో బలమైన హామీలు అందించారని పేర్కొన్నారు. ఆయన చూపిన మార్గంలో నడవడం ప్రతి భారతీయుడి బాధ్యత అని తెలిపారు.మాదిగ జేఏసీ తరఫున రాష్ట్ర ప్రజలకు పిలుపునిస్తూ, సమానత్వం, సామాజిక న్యాయం, హక్కుల పరిరక్షణ కోసం అంబేద్కర్ ఆశయాలను కార్యరూపంలో పెట్టాలని కోరారు. అంబేద్కర్ గారి కలల సమాజం నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సుంకన్నపల్లి నాగరాజు, కన్నెగంటి వేణు, పుడుతూరి విక్రమ్, బోయిల్ల రాజు, శ్రీరామ్ మూర్తి, రవి, సందీప్, మధు, ప్రశాంత్, సిద్దెల కృష్ణ, లింగంపల్లి రమేష్, రావులపల్లి వెంకటేశ్వర్లు, ఎస్ అనిల్ కుమార్, ప్రవీణ్, మధు, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పదంగా ద్విచక్ర వాహనం - ఆందోళనలో గ్రామ ప్రజలు.



జన సముద్రం న్యూస్ , పినపాక నియోజకవర్గం ప్రతినిధి, ఏప్రిల్ 14.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలంలోని తొగ్గూడెం గ్రామం చివరలో గోపాలరావుపేటకు వెళ్లే రహదారి పక్కన ఒక మోటార్ బైక్ గత నాలుగు రోజులుగా అనుమానాస్పదంగా నిలిచివుండటం స్థానికుల్లో ఆందోళన కలిగిస్తోంది.స్థానికుల సమాచారం ప్రకారం, ఆ బైక్ యజమాని ఎవరో తెలియకపోవడంతో పాటు, ఎవరూ తీసుకెళ్లకపోవడం అనుమానాలకు తావిస్తోంది. నాలుగు రోజులుగా అదే ప్రదేశంలో ఉండటంతో గ్రామస్థులు భయాందోళనలకు గురవుతున్నారు.

సంబంధిత అధికారులు స్పందించి బైక్ యజమాని వివరాలు గుర్తించి, అవసరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డా. బి.ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతి వేడుకలను హుజూర్‌నగర్ డివిజన్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు



జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 15 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం ఆర్సి రిపోర్టర్ అలవాల రవికుమార్

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్.ఈ./ఓపి/సూర్యాపేట శ్రీ ఎ. శ్రీనివాసులు గారు మరియు డి.ఈ./ఓపి/హుజూర్‌నగర్ శ్రీ ఎన్. వెంకట కిష్టయ్య గారు హాజరై, డా. బి.ఆర్. అంబేద్కర్ గారి కాంస్య విగ్రహానికి పుష్పాంజలి ఘటించి, వారి సేవలను స్మరించారు.

ఈ సందర్భంగా సభలో వెంకట కృష్ణయ్య డివిజనల్ ఇంజనీర్ గారు మాట్లాడుతూ స్త్రీల హక్కుల కోసం ముఖ్యంగా పనిచేయు చోట ఎదురయ్యే వేధింపులకు మరియు సమాన పనికి సమాన వేతనం ప్రసూతి సెలవులు పురుషులతో సమానంగా ఓటు హక్కు కల్పించి అందరికంటే ఎక్కువగా మహిళల ఉద్ధరణ కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు చాలా హక్కులను మన రాజ్యాంగంలో కల్పించడం జరిగిందని కొనియాడారు. ముఖ్యంగా మహిళలు భారతదేశంలో వారికి కల్పించిన హక్కులను గుర్తించక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు అంటే ఒక రిజర్వేషన్లకు సంబంధించి దిగువ కులాలకు మాత్రమే పోరాటం చేశాడు అనేది అపోహతో వారిని నిమ్న కులానికి పరిమితం చేయడం దుర్మార్గం అని వారి యొక్క ప్రతిభను ప్రజలకు తెలియకుండా ఇప్పటివరకు జరుగుతూ వస్తుందంటూ విమర్శించారు. శ్రీ శ్రీనివాసులు సూపరిండెంట్ ఇంజనీర్ సూర్యాపేట గారు ముఖ్య అతిథులు మాట్లాడుతూ డా. బి.ఆర్. అంబేద్కర్ గారు సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం కోసం చేసిన సేవలు అపారమని, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పేర్కొన్నారు. అలాగే విద్య, క్రమశిక్షణ, ఐక్యత ద్వారా సమాజ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సభ అతిథులుగా డివిజన్ అధ్యక్షులు శ్రీ బి. వెంకటేశ్వర్లు గారు, డివిజన్ కార్యదర్శి శ్రీ ఎ. రాజు గారు పాల్గొన్నారు. అదేవిధంగా డివిజన్ పరిధిలోని ఏ.డి.ఈలు, ఏ.ఈలు, సబ్ ఇంజినీర్లు మరియు యూనియన్ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమం చివరలో డా. బి.ఆర్. అంబేద్కర్ గారి ఆశయాలను కొనసాగిస్తూ సమాజ సేవలో ముందుండాలని ప్రతిజ్ఞ చేశారు.

## ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికపై మండల స్థాయి సమీక్ష సమావేశం.



జనసముద్రం న్యూస్, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, ఏప్రిల్ 14.

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పినపాక ఎంపీడీవో కార్యాలయంలో సర్పంచులు, ఉప సర్పంచులు, గ్రామ సెక్రటరీలతో ఎంపీడీవో వెంకటేశ్వర రావు సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో ప్రణాళికలో భాగంగా చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు, గ్రామాల వారీగా అవసరాల గుర్తింపు, ప్రభుత్వ పథకాల సమర్థ అమలు వంటి అంశాలపై సమగ్రంగా చర్చించారు. ముఖ్యంగా తాగునీరు, పారిశుద్ధ్యం, రహదారులు, విద్యుత్, విద్యా సదుపాయాల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.అలాగే ప్రతి గ్రామంలో ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని, వేగంగా పరిష్కరించే విధంగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలని, ఎలాంటి లోపాలు లేకుండా పని చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో మండల అధికారులు, సర్పంచులు, ఉప సర్పంచులు, సెక్రటరీలు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా డా.బాబా సాహెబ్ అంబేద్కర్ గారి 135వ జయంతి వేడుకలు



•అంబేద్కర్ గారి చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:

భారత రాజ్యాంగ నిర్మాత,దళిత హక్కులకు మార్గదర్శకుడు డా.బాబా సాహెబ్ అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బాల్యం నుండి కులవ్యవస్థను ఎదుర్కొంటూనే ఉన్నత విద్యను అభ్యసించి ఒక ప్రముఖ భారతీయ న్యాయవాదిగా,ఆర్థిక శాస్త్రవేత్తగా,రాజకీయ నేతగా, సంఘసంస్కర్తగా అంబేద్కర్ ఎదిగారని,అంటరానితనం,కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశారని,విదేశాలలో విద్యను అభ్యసించి ప్రపంచ దేశాలు ఆశ్చర్యపడేలా అతి పెద్ద ప్రజాస్వామ్య భారత రాజ్యాంగాన్ని తన ఆధ్వర్యంలో రచించి దిశానిర్దేశం చేశారని అన్నారు.స్వాతంత్ర్య భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రిగా,బలహీన వర్గాల ఆశాజ్యోతిగా నిలిచి నేటి యువతకు ఆదర్శంగా నిలిచిన మహనీయుడని కొనియాడారు.డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి ఆశయాల సాధన కోసం మనమంతా కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ సత్యనారాయణ,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,సీఐలు ప్రతాప్,వెంకటేశ్వర్లు, ఇంద్రసేనారెడ్డి,కరుణాకర్,ఆర్ఐలు సుధాకర్,రవి, నరసింహారావు, లాల్ బాబు,కృష్ణారావు మరియు ఎస్సైలు జి.ప్రవీణ్,జె.ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## బయ్యారంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ.



జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:

పినపాక మండలం బయ్యారం గ్రామంలో భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏడుల బయ్యారం సీఐ వెంకటేశ్వరరావు, ఎస్సై పోగుల సురేష్ హాజరై అంబేద్కర్ గారి సేవలను స్మరించారు. సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముఖ్యంగా పాల్గొన్న నాయకుల పేర్లు కూడా ప్రకటిస్తూ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమాలు.



జన సముద్రం న్యూస్ , పినపాక నియోజకవర్గం ప్రతినిధి, ఏప్రిల్ 14.

ఏప్రిల్ ,మే నెలల్లో అగ్ని ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఉంటాయని వీటి నివారణకై మండలంలోని ప్రజలందరూ తగు జాగ్రత్తలు తీసుకొని ప్రతి ఒక్కరు అప్రమత్తతతో వ్యవహరించాలని పినపాక మండల కేంద్రంలోని అగ్నిమాపక శాఖ కార్యాలయం సిబ్బంది తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1944 ఏప్రిల్ 14న ఒక నౌకలో జరిగిన అగ్ని ప్రమాదంలో విధి నిర్వహణలో ఉన్న 66 మంది అగ్నిమాపక దళ సిబ్బంది అసువులు బాసిన కారణంగా వారి జ్ఞాపకార్థం అగ్నిమాపక వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి సంవత్సరం వేసవి కాలంలో అధికంగా అగ్ని ప్రమాదాలు సంభవించే అవకాశం ఉంది... కావున ప్రజల్లో అవగాహన పెంచడానికి ప్రభుత్వం తరఫున ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని ప్రజల్లో అగ్ని ప్రమాదాల నివారణలపై చైతన్యం పెంచడం ప్రమాదాల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవడం అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలో తెలియజేయడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని తెలిపారు .చిన్న జాగ్రత్తలతో పెద్ద అగ్ని ప్రమాదాల నుంచి కాపాడుకోవచ్చుని, గ్రామాల్లోని ప్రజలు తమ గృహాల్లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరగకుండా, గ్యాస్ లీకేజీని అరికట్టటం వంటి తగు జాగ్రత్తలతో వ్యవహరించడం ద్వారా ప్రమాదాలు జరగకుండా నివారించే అవకాశం ఉందని అన్నారు. అగ్ని ప్రమాదం సంభవించిన వెంటనే 101 కి చరవాణి ద్వారా సమాచారం అందిస్తే వెంటనే అగ్నిమాపక శాఖ సిబ్బంది స్పందించి ప్రమాద తీవ్రతను తగ్గించి, ఆస్తి నష్టం ,ప్రాణనష్టం జరగకుండా కాపాడే వీలు ఉంటుందని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో అగ్నిమాపక కార్యాలయ సిబ్బంది వెంకటాద్రి, చందు, రామానాయుడు, ఉదయ్ తేజ పాల్గొన్నారు.

## డాక్టర్ బి ఆర్ బాబా సాబ్ అంబేద్కర్ గారి 135 వ జయంతి సందర్భంగా కల్వకుర్తి ఎల్ ఐ సి ఆఫీసులో అంబేద్కర్ గారి జయంతి ఉత్సవాలు



కల్వకుర్తి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 14

కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బ్రాంచ్ మేనేజర్ సి భాస్కర్ రెడ్డి గారు, ఐ సి ఈ యూ యూనియన్ నాయకులు అధ్యక్షులు డి హుస్సేన్ పాషా గారు, ఎజెంట్స్ యూనియన్ సెక్రటరీ తాళ్ల సురేష్ గౌడ్, ఎజెంట్స్ కన్వీనర్ కనుక సత్యనారాయణ ,కటికమ్ రమేష్ గౌడ్,స్టాఫ్ ఎస్ ప్రవీణ్ రాజ్ , సబ్ స్టాఫ్ , యండి రవూఫ్, ఎస్కె ఖాజా, శేఖర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## దళిత సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు..



దామరచర్ల మండలం.ఏప్రిల్ 14.(జనసముద్రం న్యూస్):

మండల కేంద్రంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు,ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ బంటు రేణుక శ్రీ మరియు వాడపల్లి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు,గ్రామ సర్పంచ్ బంటు రేణుక శ్రీ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్పించిన ప్రాథమిక హక్కులతో పాటు మనమందరం సామాజిక బాధ్యతగా ఉండాలని వారు ఎంతో కృషి తోటి భారత రాజ్యాంగాన్ని నిర్మించారని వాటిని అందరూ అనుసరించి సిద్ధాంతాలను పాటించాలని అన్నారు,ఎస్సై శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ అంబేద్కర్ కేవలం కులానికి మతానికి కాదని భారతదేశ రాజ్యాంగం నిర్మాణంలో క్రియాశీలక పాత్ర పోషించారని మహిళలకు రాజ్యాంగ రిజర్వేషన్లు 33 శాతం రావడానికి కారణం కేవలం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు,ఇట్టి కార్యక్రమంలో సీనియర్ నాయకులు కుందూరు వీర కోటిరెడ్డి,మాజీ ఎంపీటీసీ సోము సైదిరెడ్డి,దుర్గంపూడి నారాయణరెడ్డి,మాజీ ఎంపీపీ నందిని రవితేజ,మాజీ జెడ్పిటిసి ఆంగోత్ లలిత హాతిరామ్,మాజీ సర్పంచ్ లు బంటు కిరణ్,గూగులోతు వీరబాబు,బైరం నరసయ్య,గ్రామ ఉపసర్పంచ్ గాలి విజయ్ ప్రియాంక,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజుల శ్రీనివాస్ నాయుడు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాగు నాయక్,శ్యామ్ సుందర్ రెడ్డి,కొండారపు పూర్ణచందర్ నాయుడు,కర్ణం మోహన్ రెడ్డి,మరేడ్డి గోవింద్ రెడ్డి,కొమ్ము దాసు,రఫీ భాయ్,బైరం గోపి,వినోద్ నాయక్,సందాల శంబయ్య,శెట్టిపల్లి పరమేష్,ఎస్కె గాలిబ్,బైరం దయానంద్,ఆకారపు గోపాల్,సయ్యద్ ఖాదర్,ఎండి సద్దాం,కొత్తపల్లి శ్రీనివాస్,బైరం శేఖర్,కోట ప్రసాద్,కోట చందు,మేడి సందీప్,బైరం శ్యాం,బైరం సైదులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా 77వ గణతంత్ర వేడుక నిర్వహణ

జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 15 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గ ఆర్సి రిపోర్టర్ అలవాల రవికుమార్



హుజూర్ నగర్ పట్టణంలోని కోర్టు ఆవరణంలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద భారత రాజ్యాంగం నిర్మాణ 77 వసంతాల గణతంత్ర వేడుకలు ఘనంగా అంబేద్కర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది అంబేద్కర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు మీసాల శరత్ బాబు జండా ఆవిష్కరణ చేసి డా" బి.ఆర్ అంబేద్కర్ గారు భారత రాజ్యాంగ నిర్మాణంలో చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీనియర్ నాయకులు మాజీ జడ్పిటిసి గల్లా వెంకటేశ్వర్లు, ఎమ్మార్పీస్ జిల్లా నాయకులు చింతిరాల నాగయ్య. మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మీసాల కిరణ్ కుమార్, ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులు మంద నాగరాజు, ఎమ్మార్పీ సీనియర్ నాయకులు మంద వెంకటేశ్వర్లు, ఐఎన్ టిసి నాయకులు మెల్లచెరువు ముక్కంటి, మరియు పట్టణ నాయకులు యాడవెల్లి వీరబాబు, దాసరి పున్నయ్య, గొట్టముక్కల రాములు, చంద్రయ్య, లచ్చయ్య, సైదులు, లక్ష్మణ్, వెంకట్, సురేష్, రవీంద్ర,రాము, వెంకటరామ్, మహేష్, వీరబాబు, నాగేష్, శ్రీను, రవి, వీరబాబు, ప్రేమ్, నరేందర్, ప్రవీణ్, సాయి, సాత్విక్, జీవన్, రవీంద్ర, పండు,తదితరులు పాల్గొని గణతంత్ర వేడుకను ఘనంగా నిర్వహించారు.

# మహిళల ఆర్థిక అభివృద్ధి దిశగా ప్రభుత్వం చేయూత,

- తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి,

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 14, 2026:** తెలంగాణ రాష్ట్రంలోని మహిళల ఆర్థిక అభివృద్ధి దిశగా ప్రభుత్వం చేయూత అందిస్తుందని తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. మంగళవారం జిల్లాలోని చెన్నూర్ మండల కేంద్రంలో గల మైనారిటీ ఫంక్షన్ హాల్ లో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ, అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్ప్రెన్యూర్స్ ఆఫ్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల మహిళలకు ఏర్పాటు చేసిన కుట్టు శిక్షణ కార్యక్రమానికి మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, అలీప్ సంస్థ సంయుక్త కార్యదర్శి కవిత రాజేష్, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, రాంప్ ప్రాజెక్టు అధికారి మహమ్మద్ ఖాసీం, చెన్నూర్ మండల తహసిల్దార్ మల్లికార్జున్, మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, మున్సిపల్ చైర్ పర్సన్ పెద్దింటి పద్మ, వైస్ చైర్ పర్సన్ వినీత్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, మాట్లాడుతూ మహిళల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి దిశగా ప్రభుత్వం చేయూత అందించి ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఈ క్రమంలో చెన్నూర్ కు 400 కుట్టు మిషన్లను కేటాయించి మహిళలకు శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలను వివిధ వ్యాపార రంగాలలో రుణ సదుపాయం కల్పించి ప్రోత్సహించడం జరుగుతుందని, ఈ క్రమంలో కుట్టు శిక్షణ పొందిన మహిళలు స్వయం ఉపాధి పొందాలని, కుటుంబ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు





ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థుల ఏకరూప దుస్తులను తయారు చేసేందుకు కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారని, ఇదే తరహాలో భవిష్యత్తులో మరిన్ని అవకాశాలు కల్పించడం జరుగుతుందని, పనిలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని తెలిపారు. డా. బి.ఆర్. అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో మహిళ రిజర్వేషన్ పొందుపరిచారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలు కుటుంబ యజమానిగా గుర్తిస్తూ ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి పథకంలో ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకు రాయితీ గ్యాస్, గృహజ్యోతి పథకంలో 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్ కార్డు అందించి ప్రజా సంక్షేమానికి కృషి చేస్తుందని తెలిపారు. బ్యాంకు లింకేజీ ద్వారా దాదాపు 3 వేల కోట్ల రుణ సదుపాయం కల్పించి మహిళల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందించడం జరిగిందని తెలిపారు.

మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ కుట్టు మిషన్ల కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ మిషన్లను అందించడం జరిగిందని, అర్హత కలిగి కుట్టు మిషన్ రానివారు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మహిళల ఆర్థిక అభివృద్ధిలో భాగంగా స్వయం ఉపాధి కల్పించేందుకు కుట్టు మిషన్లు అందించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్లు వంటి అనేక పథకాలను అమలు చేస్తుందని, బ్యాంకు లింకేజీ ద్వారా స్వయం సహాయక సంఘాలకు రుణ సదుపాయం కల్పించి ఆర్థిక అభివృద్ధికి ప్రోత్సహిస్తుందని తెలిపారు. రుణం పొందిన సంఘాల మహిళలు సకాలంలో తిరిగి చెల్లించినట్లయితే మళ్లీ రుణం పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళల ఆర్థిక అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని, వివిధ రకాల వ్యాపారాలలో మహిళల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. మైనారిటీ సంక్షేమ శాఖ ద్వారా ఏర్పాటుచేసిన 15 రోజుల శిక్షణ కార్యక్రమంలో అందించిన శిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి పొందాలని తెలిపారు. అంతకుముందు చెన్నూర్ మండలం సోమనపల్లి లో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్య అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టి విద్యారంగాన్ని బలోపేతం చేస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా నియోజకవర్గానికి ఒక ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఏర్పాటులో భాగంగా సోమనపల్లిలో చేపట్టిన పాఠశాల నిర్మాణ పనులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. జూనియర్, సీనియర్ విద్యార్థులకు ప్రత్యేక వసతి గృహాలు, అంతర్గత రహదారులు, విద్యుత్ సరఫరా ఇతరత్రా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. పాఠశాల నిర్మాణంలో 3 బదిలీలలో పనులు చేయించాలని, 400 మంది కార్మికులతో పనులను వేగవంతం చేయాలని తెలిపారు. నిర్మాణానికి కావలసిన సామాగ్రి, ఇసుక ఇతర అన్ని సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటామని, ఈనెల 28వ తేదీ నుండి జూన్ 28వ తేదీ వరకు పాఠశాలకు సంబంధించి అన్ని పనులను ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల సముదాయం సంబంధిత పటాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమాలలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# దివ్య క్షేత్రంభద్రాచలం, అంబేద్కర్ సెంటర్లో ఘనంగా జరిగిన రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతి వేడుకలు.





**జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 14 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.**

భద్రాచలం అంబేద్కర్ కూడలి వద్ద భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి135 వ జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.లి భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం. వెంకట్రావు తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ శ్రీ పొదెం వీరయ్య, సర్పంచి పూ నెం. కృష్ణ, ఉప సర్పంచ్, మండల కాంగ్రెస్ ప్రెసిడెంట్ పరిమి. శ్రీనివాసరావు మొదలగు వారు కాంగ్రెస్ పార్టీ నుండి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. టిఆర్ఎస్ పార్టీ నుండి జిల్లా లీడర్.మానె. రామకృష్ణ, ప్రబోధ్ కుమార్, కె. సాయిబాబా, వార్డ్ మెంబర్ కావూరి. గోపి , పట్టణ ప్రముఖులు తుమ్మలపల్లి. ధనేశ్వరరావు, సీతా మహాలక్ష్మి మొదలగువారు బడుగు బలహీన వర్గాల వారికి అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడుతూ ఘనంగా నివాళులు అర్పించారు. అలాగే ఎస్సీ, ఎస్టి, మైనార్టీ వర్గాల వారు కూడా రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి. అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడుతూ, అన్నదానం నిర్వహించారు ఈ కార్యక్రమంలో స్థానిక ఏ ఎస్ పి పాల్గొని అంబేద్కర్ సేవలను ప్రస్తుతించారు,

భారతరత్న బాబా సాహెబ్ అంబేద్కర్ జన్మదిన సందర్భంగా గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామావఝుల. రవికుమార్ భారత ప్రజలకు స్వర్గీయ అంబేద్కర్ చేసిన సేవలు, కల్పించిన రాజ్యాంగ హక్కుల వల్లనే నేటి సమాజంలో ప్రతిభారతీయపౌరునికి సమాజంలో గౌరవం లభిస్తోందని తెలియజేస్తూ, భారతరత్న అంబేద్కర్ మహాశయునికి ఘనంగా నివాళులు సమర్పించారు.

# భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 136వ జయంతి వేడుకలు బండి రమేష్

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి. ఏప్రిల్ 15**

కూకట్పల్లి నియోజకవర్గంలో వాడవాడల ఘనంగా జరిగాయి. కెపిహెచ్బి కాలనీ టెంపుల్ బస్టాప్ వద్ద కాంగ్రెస్ నాయకుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అంబేద్కర్ నూతన విగ్రహాన్ని టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులమతాలకు ప్రాంతాలకు వర్గాలకు అంబేద్కర్ అతీతమని అలాంటి వ్యక్తిని ఏ ఒక్క వర్గానికి మతానికో పరిమితం చేయరాదన్నారు. భారతదేశ తొలి న్యాయ శాఖ మంత్రిగా అణగారిన వర్గాల ప్రజల పట్ల ఆయన విశాల దృక్పథంతో వ్యవహరించారన్నారు. ఆయన రాసిన రాజ్యాంగం మరెన్నో దేశాలకు మార్గదర్శకంగా నిలిచిందని కొనియాడారు. నియోజకవర్గ వ్యాప్తంగా అల్లాపూర్, బాలనగర్, కేపీహెచ్బీ టెంపుల్ బస్ స్టాప్, వై జంక్షన్, ఓల్డ్ బోయిన్పల్లి, దయార్గూడ ప్రతి డివిజన్లోనూ స్థానిక నాయకులతో కలిసి రమేష్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలవేసి ఘనంగా



నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్ , డివిజన్ అధ్యక్షులు ,బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు , యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు ,సేవ్ దళ్ నాయకులు మరియు కార్యకర్తలు మరియు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# డా. బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధనతో భారత దేశాభివృద్ధి సాధ్యం,

- తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి,
- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 14, 2026:**

రాజ్యాంగ నిర్మాత, సమానత్వ సమాజం కోసం కృషి చేసిన మహనీయుడు డా. బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధన తో దేశాభివృద్ధి సాధ్యమని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. డా. బి.ఆర్. అంబేద్కర్ 135 వ జయంతిని పురస్కరించుకొని మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఐ.బి చౌరస్తాలో జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, వివిధ బి. సి. సంఘాల నాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం నస్పూర్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మంచిర్యాల డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, ఇన్చార్జ్ జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రావు, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, వివిధ బిసి సంఘాల నాయకులతో కలిసి





హాజరై కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, దళిత, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డా. బి.ఆర్. అంబేద్కర్ భారత దేశానికి అందించిన సేవలు సదా స్మరణీయమని తెలిపారు. భారతదేశ స్వాతంత్ర ఉద్యమంలో తన వంతు పాత్ర పోషించడమే కాకుండా సమాజంలో సమానత్వం, మహిళల అభివృద్ధి, కుల, మత, వర్ణ, వర్గ ప్రాంత విభేదాలు లేకుండా దేశ పౌరులుగా అందరూ సమానమైన అని తెలుపుతూ రాజ్యాంగ రచన చేశారని, విద్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. ఆనాటి సమాజంలోని అసమానతలను ఎదుర్కొని ఉన్నత విద్యను అభ్యసించి, సమాన అవకాశాల కోసం రాజ్యాంగాన్ని రచించారని తెలిపారు. మన దేశ రాజ్యాంగం వివిధ దేశాల రాజ్యాంగాల ప్రేరణతో రూపొందించబడిందని, తద్వారా నేడు దేశ పరిపాలన సులభతరమైందని తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశంలో రాజ్యాంగం అందరికీ ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. సంక్షేమ పథకాల అమలు రాజ్యాంగం ప్రకారమే జరుగుతోందని, ప్రతి ఒక్కరికీ చదువుకునే హక్కు, స్వేచ్ఛగా జీవించే హక్కులు రాజ్యాంగం ద్వారా కల్పించబడిందని తెలిపారు. మంచిర్యాల డి సి పి ఏ. భాస్కర్, మాట్లాడుతూ డా. బి.ఆర్. అంబేద్కర్ విశ్వ మానవతావాది అని, అందరి వాడని తెలిపారు. తాను ఎదుర్కొన్న కష్టాలు మరెవ్వరూ అనుభవించకూడదనే సంకల్పంతో సమానత్వానికి పునాది వేశారని తెలిపారు. మహిళలకు అవకాశాలు కల్పించడం, కార్మికులకు 8 గంటల పని విధానం అమలు, ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడం వంటి కీలక సంస్కరణలకు కృషి చేశారని అన్నారు.అనంతరం డా. బి.ఆర్. అంబేద్కర్ పై తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు బీర్పూర్ శ్రీనివాస్ రచించి, మామిళ్ళ లచ్చన్న ఆలపించిన గీతాన్ని ఆవిష్కరించారు. అంబేద్కర్ గొప్పతనాన్ని ప్రతిబింబిస్తూ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, పాటలు, నాటకాలు అందరినీ అలరించాయి. కులాంతర వివాహాలు చేసుకున్న జంటలకు ప్రోత్సాహకాలు అందజేశారు.అంతకుముందు తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ కర్మాగార, గనులు భూగర్భ శాఖామంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, మంచిర్యాల పట్టణంలోని ఐ. బి. చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. తదనంతరం మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్ని మధుకర్, అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమాలలో సంబంధిత శాఖల అధికారులు, బి.సి. సంఘాల ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకలు..

- భారత రాజ్యాంగ పితామహుడుకి ఘన నివాళులు..
- జై భీమ్ అంటూ నినాదాలతో మారుమోగిన మండల కేంద్రం.

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**

బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని గ్రామపంచాయతీ కార్యాలయంలో మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమం గ్రామ సర్పంచ్ పోలబోయిన సుజాత , ఎంపీడీవో డి.వి.వి. కుమార్ ఆధ్వర్యంలో జరిగింది..

ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, ఆయన సేవలను స్మరించుకున్నారు..ఈ కార్యక్రమాన్ని పుష్కరించుకొని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ మాట్లాడుతూ, డాక్టర్ అంబేద్కర్ దేశానికి



అందించిన రాజ్యాంగం, సమానత్వం, సామాజిక న్యాయం కోసం చేసిన కృషి గురించి వివరించారు.ముఖ్యంగా యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో

కరకగూడెం ఎస్సై పివిఎన్ రావు ,పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ , ఉప సర్పంచ్ బుడగం రాము , మండల నాయకులు ఎర్ర సురేష్ ,మాజీ సర్పంచ్ తోలెం నాగేశ్వరరావు, షేక్ రఫీ , ముంజాల సాయిబాబా , కరకపల్లి నాగేష్ ,పోలీస్ సిబ్బంది, వార్డ్ మెంబర్లు,ప్రజలు, స్థానిక నాయకులు, అధికారులు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

# బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు...

- భారీ బైక్ ర్యాలీ నిర్వహించిన శ్రేణులు..

**మిర్యాలగూడ పట్టణం.ఏప్రిల్ 14.(జనసముద్రం న్యూస్):**

భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు,ఇట్టి కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి మరియు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు,పట్టణంలోని రెడ్డి కాలనీలో గల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద బాబాసాహెబ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు,అనంతరం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుండి వందలాది మంది కార్యకర్తలతో భారీ బైక్ ర్యాలీ



నిర్వహించారు,జై భీమ్,జై భారత్,జై తెలంగాణ అని నినాదాలు చేసారు,తదుపరి సాగర్ రోడ్డులో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి మరియు చర్చి రోడ్డు,ఆర్ ఎండ్ బి గెస్ట్ హౌస్ వద్ద గల అంబేద్కర్ విగ్రహాలకు మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహ రెడ్డి,నాయకులు నల్లమోతు సిద్ధార్థ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు,ఇట్టి సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి అద్భుతమైన రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు అంబేద్కర్ అని



కొనియాడారు,కుల రహిత సమాజం కోసం అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని బాబాసాహెబ్ ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు.ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు,పార్టీ మండల అధ్యక్షులు,అనుబంధ సంఘాల నాయకులు,అంబేద్కర్ సంఘ నాయకులు మరియు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డా. బి.ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతి వేడుకలు

**జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 15 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం ఆర్సి రిపోర్టర్ అలవాల రవికుమార్**

హుజూర్ నగర్ పట్టణంలోని కోర్టు ఆవరణంలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద భారత రాజ్యాంగం నిర్మాణ 77 వసంతాల గణతంత్ర వేడుకలు ఘనంగా అంబేద్కర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది అంబేద్కర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు మీసాల శరత్ బాబు జండా ఆవిష్కరణ చేసి డా" బి.ఆర్ అంబేద్కర్ గారు భారత రాజ్యాంగ నిర్మాణంలో చేసిన



కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీనియర్ నాయకులు మాజీ జడ్పిటిసి గల్లా వెంకటేశ్వర్ల, ఎమ్మార్పీస్ జిల్లా నాయకులు చింతిరాల నాగయ్య. మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మీసాల కిరణ్ కుమార్, ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులు మంద నాగరాజు, ఎమ్మార్పీ సీనియర్ నాయకులు మంద వెంకటేశ్వర్లు, ఐఎన్ టిసి నాయకులు మెల్లచెరువు ముక్కంటి, మరియు పట్టణ నాయకులు యాడవెల్లి వీరబాబు, దాసరి పున్నయ్య, గొట్టముక్కల రాములు, చంద్రయ్య, లచ్చయ్య, సైదులు, లక్ష్మణ్, వెంకట్, సురేష్, రవీంద్ర,రాము, వెంకటరామ్, మహేష్, వీరబాబు, నాగేష్, శ్రీను, రవి, వీరబాబు, ప్రేమ్, నరేందర్, ప్రవీణ్, సాయి, సాత్విక్, జీవన్, రవీంద్ర, పండు,తదితరులు పాల్గొని గణతంత్ర వేడుకను ఘనంగా నిర్వహించారు.

# డాక్టర్ అంబేద్కర్ జయంతి వేడుకల్ని ఘనంగా నిర్వహించిన ఎర్రబెల్లి సతీష్ రావు

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి ఏప్రిల్ 15**

కూకట్పల్లి ఎల్లమ్మ బండ పరిధిలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎల్లమ్మ బండ పి జె ఆర్ నగర్ లోని బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహానికి మరియు మహంకాళి నగర్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి



అనంతరం వాంబే కాలనీ వాసులు మరియు టీం ఈఎస్ఆర్ సభ్యులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ స్థాపనకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా విగ్రహ నిర్మాణం కోసం కేటాయించిన స్థలంలో భూమిపూజ నిర్వహించి, కొబ్బరికాయలు కొట్టి కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించిన టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు లిఎర్రబెల్లి సతీష్ రావుఈ కార్యక్రమాలలో బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు, రాములు గౌడ్, సురభి రమేష్ రావు, నాగేశ్వర్ రావు, నాగభూష్ణం, శంకర్ గౌడ్, శ్రీధర్ రావు, ప్రదీప్ రెడ్డి, నాయక్, కళ్యాణ్, వెంకటేష్, రాజు, నర్సింహా, రవి, శ్రీనివాస్ రావు, నాయుడు, కుమార స్వామి, సురేష్, వీరేష్, బస్వారాజ్, రమేష్, నరేష్, కృష్ణ, గణేష్, లక్ష్మి, శ్యామల, గణిత, సావిత్రి, ప్రీతి మరియు ఈఎస్ఆర్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు...

## ఘనంగా బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి ఏప్రిల్ 15**

కూకట్పల్లి పరిధిలో బేగంపేట్ మయూర్ మార్గ్ దగ్గర అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత.. దళిత బహుజన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని.. నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ స్వతంత్ర హక్కులను కల్పించిన మహానుభావుడు అంబేద్కర్ గురించి ఎంత చెప్పినా తక్కువేనని.. ఇటువంటి మహనీయుల చరిత్రను భావితరాలకు తెలియచెప్పేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు..

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మాజీ కార్పొరేటర్ మహేశ్వరీ శ్రీహరి, సురేష్, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జీలుగులలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా -- త్వరలో విగ్రహావిష్కరణకు కంకణం

- సర్పంచ్ ఘనబోయిన సృజన రాజు యాదవ్,ఉప సర్పంచ్ పెద్ది శ్రీపాల్ రెడ్డి అధ్యక్షతన

**ఎల్కతుర్తి ఏప్రిల్ 14(జనసముద్రం)**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం జీలుగుల గ్రామంలో గ్రామ సర్పంచ్ ఘనబోయిన సృజన రాజు యాదవ్, ఉప సర్పంచ్ పెద్ది శ్రీపాల్ రెడ్డి అధ్యక్షతన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహించారు. గ్రామపంచాయతీ ఆవరణంలో, చౌరస్తా వద్ద అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామంలో అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లో విస్తరింప చేయాలని ఆయన చూపిన సమానత్వ మార్గాన్ని అనుసరించాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అంబేద్కర్ నాయకులు మాట్లాడుతూ, వచ్చే 2027 అంబేద్కర్ జయంతి నాటికి గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్ఠించాలని సంకల్పం వ్యక్తం చేశారు. ఇందుకోసం గ్రామస్తులందరూ కలిసికట్టుగా కృషి చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు పలు నాయకులు, యువకులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## తితిదేకి రూ.27 లక్షలు విరాళం



తిరుమల: కర్ణాటక రాష్ట్రం బెళగావికి చెందిన ప్రవీణ్ సోన్వాల్కర్ మంగళవారం తితిదే శ్రీవేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.17 లక్షలు విరాళంగా అందించారు. అదేవిధంగా సుభాష్ సోన్వాల్కర్ అనే భక్తుడు శ్రీవేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.10 లక్షలు విరాళంగా అందించారు. ఈ మేరకు దాతలు తిరుమలలోని తితిదే ఛైర్మన్ క్యాంపు కార్యాలయంలో ఛైర్మన్ బీ.ఆర్.నాయుడుకు విరాళం డీడీలను అందజేశారు.

## అనంతసాగర్ గ్రామంలో ణతీ.బిఆర్ అంబేద్కర్ జన్మదిన వేడుకలు

### ఛత్రపతి శివాజీ మహారాజ్ కి పూల మాల వేసి స్మరించుకున్నారు



చేగుంట మండలం అనంతసాగర్ గ్రామంలో ణతీ. బి ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు ఘనంగా విగ్రహానికి పూల మాలలు వేసి గరుపుకోవడం జరిగినది భారత రాజ్యాంగ నిర్మాత, ప్రముఖ సంఘ సంస్కర్త డా. భీమ్రావ్ రామ్జీ అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14న మధ్యప్రదేశ్‌లోని మోవ్ (వీప్త్రశీష) లో జన్మించారు. రామ్జీ మకోజీ సక్పాల్, భీమాబాయి దంపతుల 14వ మరియు చివరి సంతానంగా ఆయన జన్మించారు. బాబాసాహెబ్ అని పిలువబడే ఆయన దళిత హక్కుల కోసం పోరాడి, స్వాతంత్ర్య భారతదేశపు మొదటి న్యాయశాఖ మంత్రిగా పనిచేశారు.

ముఖ్య వివరాలు:

జన్మదినం: 14 ఏప్రిల్ 1891

జన్మస్థలం: మోవ్, సెంట్రల్ ప్రావిన్స్ (ప్రస్తుత మధ్యప్రదేశ్)

తల్లిదండ్రులు: భీమాబాయి, రామ్జీ మకోజీ సక్పాల్

బిరుదు: భారత రాజ్యాంగ పితామహుడు (ుూతీఎప్త్రఙవవ్ శీట ప్త్రవ ×అుఱుఱఅ జశీఅరట్ఱ్ఱశీఅ)

ఈ కార్యక్రమం లో సర్పంచ్ శ్రీధర్ ఉప సర్పంచ్ స్వామి సెక్రటరీ రాజేష్ వార్డ్ సభ్యులు మాజీ సర్పంచ్ వివిధ పార్టీ నాయకులు అంబేద్కర్ యువజన నాయకులు బాబు నవీన్

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి

మహబూబాబాద్ జిల్లా

**జన సముద్రం న్యూస్ రిపోర్టర్ గంగారం ఏప్రిల్ 14**



గంగారం మండల కేంద్రంలో తుడుం దెబ్బ ఆధ్వర్యంలో ఘనంగా బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ నాయకులు ఎమ్మార్పీఎస్ నాయకులు పేసా కమిటీ సభ్యులు. సర్పంచులు యువకులు ఉద్యోగస్తులు పాల్గొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూర్కా యాదగిరి మాట్లాడుతూ సమాజంలో సమానత్వం కోసం అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమానంతరం గంగారం పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా గ్రామంలోని ప్రతి ఒక్కరూ ద్విచక్ర వాహనం కారు నడిపే వారు విధిగా సీటు బెల్టు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని తద్వారా రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా ఉంటారని ఏఎస్ఐ సూచించారు. అనంతరం గ్రామస్తుల చేత రోడ్డు భద్రత నియమాలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేపించారు.

ఈ కార్యక్రమంలో అడ్వకేట్ వాసం ఆనందు గంగారం సర్పంచ్ జజ్జరి రాము ఉప సర్పంచ్ చింత వినోద్ కుమార్ వార్డు సభ్యులు కుంజ సమ్మక్క న్యూ డెమోక్రసీ నాయకులు బూర్క వెంకటయ్య. ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు బూర్కా యాదగిరి ఎమ్మార్పీఎస్ గంగారం మండల అధ్యక్షులు మెంతిని సురేష్ తుడుం దెబ్బ నాయకులు పెనక వెంకన్న ఈసంశ్యాం పుణ్యం సందీప్ పేసా కమిటీ సభ్యులు ఇక సురేందర్ పెనక లక్ష్మీనారాయణ సువర్ణపాక సతీష్ ఇరుప రామచందర్ గుంట వసంతరావు వచ్చిన లక్ష్మణరావు ఆదివాసి ఉద్యోగులు ముడిగ రామచందర్ సుంచ శ్రీనివాస్ మహేందర్ మొల్కం వీరస్వామి జజ్జరి శివకృష్ణ ఉద్యోగ సంఘాల రాష్ట్ర అధ్యక్షులు సువర్ణపాక పాపారావు బుర్క శ్రీరాములు పర్చక వీరస్వామి యూత్ సభ్యులు ఈసం రణధీర్ బూర్గ భరత్ జజ్జరి ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలకు మంచి భవిష్యత్తును అందించడమే చైతన్య స్కూల్ లక్ష్యం

### కరస్పాండెంట్ దశరథం గౌడ్

**వెల్దండ,ఏప్రిల్,15(జనసముద్రం న్యూస్)**



పిల్లలకు మంచి భవిష్యత్తును అందించడమే చైతన్య హై స్కూల్ లక్ష్యమని కరస్పాండెంట్ మట్ట దశరథం గౌడ్ అన్నారు,రాఘయి పల్లి చైతన్య హైస్కూల్లో వార్షికోత్సవ మరియు అన్యువల్ డే ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా చిన్నారులు ఆధునిక, సంస్కృతిక, జానపదం నృత్యాలతో అదరగొట్టారు, అనంతరం కరస్పాండెంట్ మట్ట దశరథం గౌడ్ మాట్లాడుతూ ప్రతి విద్యా సంవత్సరం విద్యార్థుల కోసం తీసుకుని నిర్ణయాలను, అనుభవాలను క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామని, తల్లిదండ్రుల సహకారం నిష్ఠాత్ములైన ఉపాధ్యాయ బృందం కృషితో పిల్లలకు మంచి నడవడిక, విలువలను నేర్పించవచ్చన్నారు, పాఠశాల పురోగతికి తల్లిదండ్రుల సహకారం మరువలేనిదని రాష్ట్ర జిల్లా మండల స్థాయిలో తిరుగులేని పది ఫలితాలలో పాఠశాలకు ప్రత్యేక గుర్తింపు వచ్చిందని అన్నారు, తల్లిదండ్రులుగా పిల్లల పట్ల శ్రద్ధ ప్రేమ బాధ్యతతో వివరించడం చాలా అవసరమని అన్నారు,

## భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన: దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్





**జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 14.దేవరకొండ. జిల్లా. నల్గొండ**

ఈ శతాబ్దపు మహా మేధావి,కోట్లాది బ్రతుకుల్లో భరోసాగా అన్నపు కంచంలో మెతుకై మెరిసిన అన్నార్తుల ఆశా దీపమైన డా బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా నేడు దేవరకొండ పట్టణంలో డా బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, వారి సేవలు కొనియాడిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ దేవరకొండ ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం అనే మహత్తర విలువలను మన రాజ్యాంగం ద్వారా అందించిన మహనీయుడని ఆయన కొనియాడారు.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చూపిన మార్గం సమాజానికి ఎల్లప్పుడూ దిశానిర్దేశం చేస్తూనే ఉంటుందని పేర్కొన్నారు.

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా అందరికీ సమాన అవకాశాలు కల్పించే సమాజ నిర్మాణం కోసం మనమంతా కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు.సామాజిక న్యాయం, సమానత్వం కోసం అంబేద్కర్ స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పునరుద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, నియోజక వర్గ ముఖ్య నాయకులు, అంబేద్కర్ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు, కౌన్సిలర్ల , అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దేశానికి అంబేద్కర్ సేవలు మరువలేనివి -- గోడిశాల రామనాథం.

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**



దేశ నిర్మాణంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివని పినపాక కాంగ్రెస్ మండల అధ్యక్షులు గోడిశాల రామనాథం పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన యువతకు పిలుపునిచ్చారు.

విద్యతో పాటు బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని సూచించారు.సమాజంలో సమానత్వం కోసం పోరాడడం నేర్చుకోవాలని యువతకు సూచన చేశారు.

మహిళలకు సమాన హక్కులు, ఆస్తి హక్కుల కోసం అంబేద్కర్ రాజ్యాంగంలో ప్రత్యేక నిబంధనలు తీసుకొచ్చారని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గంగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మారెడ్డి, సర్పంచులు తోలం స్వప్న, అలివేలు, మధ్యల సమ్మయ్య, మట్ట బాబురావు, ఉప సర్పంచులు ధనలక్ష్మి, నిట్ట శిరీష, సందీప్ రెడ్డి, బోడ తిరుపతి, సంపత్, శ్రీనివాస్ రెడ్డి, స్వతంత్ర రెడ్డి, నాగయ్య, తులసమ్మ, నరసింహారావు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి

**95 న్యూస్ చేగుంట ప్రతినిధి,ఏప్రిల్14**



చేగుంట మండల కేంద్రం లోని తాసిల్దార్ ఎంపీడీవో కార్యాలయాల తో పాటు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పాటు మండలం లో ఉన్న అన్ని గ్రామాల్లో గ్రామ పంచాయతీల వద్ద అంబేద్కర్ కూడలిలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు అంబేద్కర్ చిత్రపటాలకు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు ఈ సందర్భంగా పలువురు వక్తలు నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ మనస్ఫూర్తిగా తీసుకొని నేటి యువత ముందుకు వెళ్లాలని అన్నారు. నేడు జరుగుతున్న ఈ రిజర్వేషన్లు అంబేద్కర్ వల్లనేనని గుర్తు చేశారు. కొన్నిచోట్ల సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించగా మరికొన్ని చోట్ల ర్యాలీలు అన్నదానాలు నిర్వహించారు ఈ. ఈ కార్యక్రమంలో మండల అధికారులతో పాటు ఆయా గ్రామాల సర్పంచ్ లు వార్డు సభ్యులు ఉపసర్పంచ్ లు అంబేద్కర్ యువజన సంఘ సభ్యులు అధికారులు,అనధికారులు,యూత్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జాఫర్ పల్లి లో ఘనంగా అంబేద్కర్ జయంతి



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని పరిగి మండలం జాఫర్ పల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించిన డిసిసి ఉపాధ్యక్షులు లాల్ కృష్ణ ప్రసాద్,గ్రామ సర్పంచ్ మహేష్ కుమార్.అనంతరం వారు మాట్లాడుతూ. సమాజంలో అణగారిన వర్గాల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేసిన గొప్ప వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. ప్రతి ఒక్కరు ఆయన మార్గంలోనే నడుస్తూ ఆయన సూచనలు తప్పకుండా పాటించాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ ఆశయ సాధన కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అంజయ్య, వార్డు మెంబర్ భారతమ్మ శ్రీనివాస్,గ్రామ పెద్దలు, ఉపాధ్యాయుడు వెంకటయ్య,గంగా శ్రీనివాస్, జంగయ్య,మధు, శ్రీనివాస్, శివ కుమార్,శివ కుమార్, అనిల్,ఆంజనేయులు,గంగా బాలరాజు,అంతరములు, మల్లేష్ పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డా. బి.ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతి వేడుకలు

**జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 15 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం ఆర్సి రిపోర్టర్ అలవాల రవికుమార్**

అంబేద్కర్ 135 జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి





పూలమాలలు వేసి నివాళులర్పించి అంబేద్కర్ ధర్మ పోరాట సమితి సభ్యులు మరియు హుజూర్నగర్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ నందిగామ శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కమిటీ అధ్యక్షులు నందిగామ నరసింహారావు గౌరవ అధ్యక్షులు నందిగామ గోవింద్ నందిగామ ముక్కంటి కె నరసింహారావు వెంకటేష్ మరియు నందిగామ గోపి గోపయ్య తదితరులు పాల్గొన్నారు

## అంబేద్కర్ ఆశయాల సాధనకు ఐక్యంగా ర్యాలీ.



**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**

పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు అంబేద్కర్ సేవాసమితి ఆధ్వర్యంలో మణుగూరు మండలంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘనంగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని అంబేద్కర్ ఆశయాలను ప్రజలకు చాటిచెప్పారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సమానత్వం, సామాజిక న్యాయం కోసం చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన చూపిన మార్గంలో నడుచుకుంటూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, మండల ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, మహిళా నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబెద్కర్ జయంతి వేడుకలు మాజీ కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

**జన సముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి ఏప్రిల్ 15**



ఎల్లమ్మబండ పరిధిలో భారత రాజ్యాంగ ప్రధాన రూపశిల్పి డాక్టర్ భీమ్‌రావ్ రామ్జీ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని అంబేద్కర్ నగర్, శివమ్మా కాలనీ లోని అంబేద్కర్ విగ్రహాలకు డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మరియు యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ పూలమాలవేసి నివాళు లర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ అంబేద్కర్ మహోన్నతమైన వ్యక్తి అని, పేద, బడుగు బలహీనులకు రాజ్యాంగ పరంగా అనేకచట్టాలు తెచ్చి వారి అభ్యున్నతికి కృషి చేశారన్నారు. సామాజిక న్యాయం కోసం జరిగే సమరశీల పోరాటాలపై చెరగని ముద్రవేసిన మహనీయుని బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలు నేటి యువతకు ఆదర్శమని అన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, దళిత నాయకులు, అంబేద్కర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఓఆర్ఆర్‌పై ప్రమాదం.. ఇద్దరి మృతి.. ముగ్గురికి తీవ్రగాయాలు




హైదరాబాద్: రంగారెడ్డి జిల్లా పెద్దఅంబర్‌పేట వద్ద ఔటర్ రింగ్‌రోడ్డు (ఓఆర్ఆర్)పై ప్రమాదం జరిగింది. మొక్కలకు నీళ్లు పోస్తున్న ట్యాంకర్‌ను కారు ఢీ కొట్టింది. ఈ ఘటనలో ఇద్దరు మృతి చెందగా.. ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు క్షతగాత్రులను సమీపంలోని ఆస్పత్రికి తరలించారు.

# బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ : నవులూరి శివారెడ్డి



**జనసముద్రంన్యూస్, మాచర్ల, ఏప్రిల్ 14;**

భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని జయభారత్ నేషనల్ పార్టీ మాచర్ల నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే అభ్యర్థి నవులూరు శివారెడ్డి అన్నారు. మంగళవారం అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా అంబేద్కర్ గురించి శివారెడ్డి మాట్లాడుతూ.. 1891ఏప్రిల్ 14న మహారాష్ట్రంలోని మహో లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జన్మించాడు. చిన్నతనం నుంచి అంటరానితనాన్ని ఎదుర్కొని, గొప్ప పట్టుదలతో చదివేవాడు. అంబేద్కర్ రాజ్యాంగ శిల్పి. భారత ప్రజాస్వామ్యానికి ఆయనే పునాది వేశాడు. అంబేద్కర్ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘసంస్కర్త మరియు భారతదేశ మొట్టమొదటి న్యాయ శాఖ మంత్రి. అంటరానితనం, కుల నిర్మాణం కోసం ఎంతో కృషి చేశాడని శివారెడ్డి అన్నారు. బోధించు - సమీకరించు - పోరాడు అనే నినాదంతో లండన్ విశ్వవిద్యాలయంలో డాక్టరేట్ పట్టాలను పొంది చాలా అరుదైన గౌరవాన్ని సొంతం చేసుకున్నారు. భారతదేశ స్వాతంత్రం కోసం, పత్రికా ప్రచురణ కోసం, దళితుల సామాజిక రాజకీయ హక్కులు కోసం, భారత రాజ్యాంగ వ్యవస్థాపన కోసం కృషి చేశాడని, 1990లో భారత ప్రభుత్వం ఆయనకు అత్యున్నత పురస్కారమైన భారతరత్న అవార్డు ఇవ్వడం జరిగిందని, భారతదేశ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిన నాయకుడు బాబాసాహెబ్ అంబేద్కర్ అని అన్నారు. సమ సమాజ స్థాపన కోసం, భారతదేశ ప్రజలందరికీ సమాన హక్కులు ఉండాలని రాజ్యాంగ నిర్మాణంలో పొందుపరిచిన సమాన హక్కులు ప్రజల యొక్క అభ్యున్నతికి దిక్సూచిగా ఈ దేశానికి రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు అంబేద్కర్ అని, రిజర్వేషన్లు, హక్కులు, సమానత్వం, కోసం అణగారిన వర్గాల కోసం కృషి చేసిన కృషీవలుడు. బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ అని శివారెడ్డి కొనియాడారు.

# నరసరావుపేటలో జరిగిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు





**జనసముద్రంన్యూస్, నర్సరావుపేట పల్నాడు జిల్లా, ఏప్రిల్ 14;**

పల్నాడు జిల్లా నర్సరావుపేట పట్టణం లో అంబేద్కర్ జయంతి వేడుకలను ఆదివారం నిర్వహించారు.

ఈ సందర్భంగా పలువురు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా, నర్సరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీ కృష్ణ దేవరాయలు, నర్సరావుపేట శాసన సభ్యులు అరవింద్ బాబు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శిల్పా కళా శాఖ ఛైర్మన్ మంజులరెడ్డి, రాష్ట్ర ఎస్సీ కమిషనర్ మెంబెర్ బిక్షం దాసు, విశ్వ బ్రాహ్మణ ఛైర్మన్ గంగాధరావు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ మరియు మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు పాల్గొన్నారు.

# కెవికె రామారావు కి ఘన నివాళి





**జనసముద్రంన్యూస్, నర్సరావుపేట, ఏప్రిల్ 14;**

ప్రముఖ దినపత్రిక ఈనాడు జర్నలిస్ట్, పెద్దలు, గౌరవనీయులు కె.వి.కె.రామారావు అకాల మరణాన్ని చింతిస్తూ ఆయనకు ఘనమైన నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకులు వై. చెంచయ్య, ప్రముఖ వైద్యులు డాక్టర్ మత్రి పెద్దయ్య, ప్రముఖ న్యాయవాది సీజే ప్రతాప్, జి. అమరలింగం, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు, సిపిఐ సీనియర్ నాయకులు ఉప్పలపాటి రంగయ్య, ఎస్.కె చిన్న జాన్ సైదా, పిడిఎఫ్ నాయకులు నల్లబెట్టి రామారావు, కోయ రామారావు తదితరులు నివాళులర్పించడం జరిగింది.



# డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కు ఘన నివాళి

**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, ఏప్రిల్ 14;**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా వెల్దుర్తి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కు ఘన నివాళులు





**జనసముద్రంన్యూస్, మాచర్ల, ఏప్రిల్ 14;**

మాచర్ల పట్టణంలోని పార్క్ సెంటర్లో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఆదివారం అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, వివిధ సంఘాల నాయకులు, మాచర్ల పట్టణ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# అంబేద్కర్ రాజ్యాంగం దేశ ప్రజలకు రక్షణ కవచం మంత్రి నారాయణ

**- బాబాసాహెబ్ ఆశయ సాధనే ప్రభుత్వ లక్ష్యం**

**- అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా ఘనంగా నివాళు లర్పించిన మంత్రి నారాయణ దంపతులు**



**నెల్లూరు, ఏప్రిల్ 14, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖామాత్యులు డాక్టర్ పొంగూరు నారాయణ తన సతీమణి రమాదేవి తో కలిసి పాల్గొన్నారు .హైదరాబాద్ లోని తన నివాసంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

**ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ**

అంబేద్కర్ రచించిన అద్భుత రాజ్యాంగం వల్లే నేడు దేశంలో ప్రతి పౌరుడికి సమాన హక్కులు, గౌరవం దక్కుతున్నాయని కొనియాడారు. బడుగు, బలహీన వర్గాల సాధికారత కోసం ఆయన చేసిన పోరాటం చిరస్మరణీయమన్నారు .

బాబాసాహెబ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ అభివృద్ధి పథంలో పయనించాలని మంత్రి పిలుపునిచ్చారు.

# ఐపీఎల్ బెట్టింగ్‌పై పోలీసుల గట్టి నిఘా

## జిల్లా ఎస్పీ పి. జగదీష్ ఐపిఎస్ హెచ్చరిక



**జనసముద్రం న్యూస్ అనంతపురం అర్బన్ ఏప్రిల్ 14**

ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్ మ్యాచ్‌ల నేపథ్యంలో జిల్లా ఎస్పీ పి. జగదీష్ ఐపిఎస్ క్రికెట్ బెట్టింగ్‌లపై కఠిన హెచ్చరికలు జారీ చేశారు.

ఐపీఎల్‌ను ఆసరాగా తీసుకొని ఆన్లైన్ మరియు ఆఫ్‌లైన్ రూపాల్లో విస్తరిస్తున్న బెట్టింగ్ ముఠాలను పూర్తిగా అణిచివేయడానికి జిల్లా పోలీస్ శాఖ సమగ్ర చర్యలు చేపట్టిందని తెలిపారు.

సులభంగా డబ్బు సంపాదించాలనే ఆశతో బెట్టింగ్‌లో పడితే అది కేవలం ఆర్థిక నష్టమే కాకుండా వ్యక్తిగత జీవితం, కుటుంబ స్థిరత్వం, భవిష్యత్తు అవకాశాలను కూడా ప్రమాదంలో పడేస్తుందని ఆయన హెచ్చరించారు.

బెట్టింగ్ వ్యసనం అప్పులు, బెదిరింపులు, మానసిక ఒత్తిడి మరియు నేర సంబంధాలకు దారితీస్తుందని పేర్కొన్నారు.

**హైటెక్ నిఘా బెట్టింగ్ మాఫియాకు చెక్**

జిల్లాలో అక్రమ బెట్టింగ్‌ను అరికట్టేందుకు పోలీసులు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగి స్తున్నారు. ఆన్లైన్ బెట్టింగ్ యాప్స్, వెబ్‌సైట్లు, డార్క్ వెబ్ కార్యకలాపాలపై సైబర్ బృందాలు నిరంతర నిఘా కొనసాగిస్తున్నాయి.

బాల్ టూ బాల్ బెట్టింగ్ జరిగే ప్లాట్‌ఫార్ములపై ట్రాన్సాక్షన్ ప్యాటర్న్‌లను విశ్లేషించి అనుమానాస్పద కార్యకలాపాలను గుర్తిస్తున్నారు. ఫేస్బుక్, ఇన్‌స్టాగ్రామ్, టెలిగ్రామ్ వంటి సోషల్ మీడియా వేదికలలో జరుగుతున్న బెట్టింగ్ ప్రచారాలను ట్రాక్ చేసే చర్యలు కూడా తీసుకుంటున్నారు.

అదేవిధంగా అనుమానాస్పద ప్రాంతాలు, హాట్‌స్పాట్‌లలో సీసీటీవీ ఫుటేజ్ విశ్లేషణతో పాటు గ్రౌండ్ లెవెల్ సమాచారం సేకరణ కొనసాగుతోంది.

**బెట్టింగ్‌లో పాల్గొంటే కఠిన చర్యలు...**

క్రికెట్ బెట్టింగ్‌లో పాల్గొన్న, నిర్వహించిన లేదా ప్రోత్సహించిన వారిపై చట్టప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్టులు చేస్తామని ఎస్పీ స్పష్టం చేశారు

సస్పెక్ట్ షీట్లు ఓపెన్,

బ్యాంకు ఖాతాలను ఫ్రీజ్ చేయడం,

డిజిటల్ పరికరాలను స్వాధీనం చేసుకోవడం

వంటి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

భవిష్యత్తులో ఉద్యోగాలు, విదేశీ అవకాశాలు కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

జిల్లావ్యాప్తంగా ప్రత్యేక బృందాలతో నిరంతర తనిఖీలుకొనసాగుతున్నాయని,అక్రమకార్యకలాపాల ను ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని అన్నారు.

**ప్రజలకు జిల్లా ఎస్పీ విజ్ఞప్తి**

మీ పరిసరాల్లో ఎక్కడైనా క్రికెట్ బెట్టింగ్ జరుగుతున్నట్లు గమనించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు.

సమాచారం ఇచ్చిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు.

తల్లిదండ్రులు తమ పిల్లలపై పర్యవేక్షణ పెంచాలని, యువత తమ భవిష్యత్తును కాపాడుకునేలా బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని సూచించారు.

# ప్రపంచ మేధావి,భారతరత్న, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి





**జనసముద్రంన్యూస్, మాచర్ల, ఏప్రిల్ 14;**

మాచర్ల పట్టణంలోని అంబేద్కర్ పార్కు నందు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆయనకు ఘన నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా దళిత బహుజన భీమ్ సేన రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు జార్జి మాట్లాడుతూ.. మన భారతదేశానికి పెద్ద రాజ్యాంగాన్ని అందించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఏప్రిల్ 14న, 1891న మహారాష్ట్రలోని మహో లో జన్మించాడు. చిన్నతనం నుంచి అంటరానితనాన్ని ఎదుర్కొని, గొప్ప పట్టుదలతో చదివేవాడు. రాజ్యాంగ శిల్పి భారత ప్రజాస్వామ్యానికి పునాది వేశాడు. భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘసంస్కర్త, భారతదేశ మొట్టమొదటి న్యాయ శాఖ మంత్రి, అంటరానితనం, కుల నిర్మాణం కోసం ఎంతో కృషి చేశాడు, దళితులు, మహిళలు మరియు కార్మికుల హక్కుల కోసం ఎంతో కృషి చేశాడు. బోధించు, సమీకరించు, పోరాడు అనే నినాదంతో. లండన్ విశ్వవిద్యాలయంలో డాక్టరేట్ పట్టాలను పొంది చాలా అరుదైన గౌరవాన్ని పొందాడు. భారతదేశ స్వాతంత్రం కోసం, పత్రిక ప్రచురణ కోసం, దళితుల సామాజిక రాజకీయ హక్కులు, భారత రాజ్యాంగ వ్యవస్థాపన కోసం కృషి చేశాడు. 1990లో భారత ప్రభుత్వం అత్యున్నత పురస్కారం భారతరత్న ఇవ్వడం జరిగింది. భారతదేశ చరిత్రలో చిరస్మరీయంగా నిలిచిన నాయకుడు బాబాసాహెబ్ అంబేద్కర్ అని అన్నారు. హ్యూమన్ రైట్స్ ప్రొటెక్ట్ వెల్ఫేర్ ఎవర్నెస్ ఆర్ గణేషన్ ఏపీ రాష్ట్ర అధ్యక్షులు గురజాల అప్పారావు మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సమసమాజ స్థాపన కోసం, భారతదేశ ప్రజలందరికీ సమాన హక్కులు ఉండాలని రాజ్యాంగ నిర్మాణంలో పొందుపరిచిన సమాన హక్కులు ప్రజల యొక్క అభ్యున్నతికి దిక్సూచిగా రాజ్యాంగం నిర్మించినాడు అని అన్నారు. దళిత సీనియర్ నాయకులు పొన్నాల ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఈ దేశానికి రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు రిజర్వేషన్లు, హక్కులు, సమానత్వం, కోసం అణగారిన వర్గాల కోసం కృషి చేసిన మహనీయుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని అన్నారు. ఈ కార్యక్రమంలో బొల్లెద్దుల యేసుపాదం. నాదేండ్ల ధశరద్, కుక్క మూడి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కుక్కునూరు మండలంలో వాడవాడల అంబేద్కర్ జయంతి వేడుకలు.. పాల్గొన్న కూటమి నాయకులు..





**కుక్కునూరు ది 14 ఏప్రిల్ 2026,**
**జనసముద్రం ప్రతినిధి మణికంఠ.**

కుక్కునూరు మండల కేంద్రం మొదలుకొని కుక్కునూరు మండలంలోని ప్రతి గ్రామంలో కూడా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.

మండల కేంద్రంలో గ్రంథాలయ ప్రాంగణంలో గల అంబేద్కర్ విగ్రహానికి పలు పార్టీల నాయకులు కుల సంఘాల నాయకులు పాత్రికేయ మిత్రులు పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. అదే విధంగా కివ్వక గ్రామంలో సమతా సైనిక్ దళ్ మండల అధ్యక్షులు నాచుపల్లి నాగరాజు నాయకత్వంలో,ఎస్ ఎస్ డి నాయకుల సహకారంతో కివ్వాక గ్రామంలోని కార్యకర్తలచే ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసిన ప్రతి చోట అందరికీ అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది. మండల కేంద్రంలో డీజే తో బైక్ ర్యాలీలు నిర్వహించడం జరిగింది.

కుక్కునూరు గ్రామపంచాయతీ పరిధిలో గ్రామ సచివాలయంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఈ గ్రామ సభలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై ప్రస్తావించటం జరిగింది. ఈ కార్యక్రమాలలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ములిశెట్టి నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు పిచ్చుకల రాజు పాదం రాము, సరిహద్దుసత్యనారాయణ, జనసేన మండలాధ్యక్షులు ములిసెట్టి యుగంధర్, ఉపాధ్యక్షులు మోదం పురపు వెంకన్న బాబు, మంత్రి గోపాలకృష్ణ, భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కెవిఎన్ దొర, మండల ప్రధాన కార్యదర్శి బాల మణికంఠ, మండలంలో గల పలు గ్రామాలకు చెందిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన నాయకుల, దార సంజీవరావు, కూరాకుల బాబురావు, కాకర్ల రమణయ్య, కూరాకుల గోపాలరావు, వీరమల్ల ప్రవీణ్, పెంకె వెంకటేశ్వర్లు, భూషణం, శ్రీను, బల్లెం వెంకటేష్, బుడుగుల రవికుమార్, వేల్పుల వెంకన్న బాబు, పాగా వెంకటేశ్వర్లు, రాయి రవి, అధిక సంఖ్యలో మహిళా మణులు కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది. ఇచ్చి కార్యక్రమాలను ఉద్దేశించి మండల నాయకులు అంబేద్కర్ వాదులు అంబేద్కర్ యొక్క గొప్పతనం గురించి వారు రాజ్యాంగం రచించడం వల్ల దేశానికి కలిగిన ప్రయోజనాల గురించి కొనియాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఆశయ సాధన కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అందరూ తూచా తప్పకుండా పాటిస్తూనే భారతదేశం అభివృద్ధి సాధ్యమైతుందని తెలియజేశారు.

# భారతరత్న డాక్టర్ భీమ్రావ్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ



**జనసముద్రం న్యూస్,బీచ్ రోడ్డు,విశాఖపట్నం,ఏప్రిల్15,**

భారతరత్న డాక్టర్ భీమ్రావ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా బీచ్ వాకర్స్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బీచ్ రోడ్డు, యోగా విలేజ్ సమీపంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు.

ఈ సందర్భంగా మాట్లాడిన బీచ్ వాకర్స్ ఫ్రెండ్స్ అసోసియేషన్ కార్యదర్శి దండు నాగేశ్వరావు రాజ్యాంగ నిర్మాతగా డాక్టర్ అంబేద్కర్ దేశానికి అపూర్వమైన సేవలు అందించారని అన్నారు.

సమాజంలో అణగారిన, పీడిత ప్రజలకు సమాన హక్కులు, సమాన అవకాశాలు కల్పించడానికి ఆయన జీవితాంతం పోరాడారని పేర్కొన్నారు. భారత రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరుడికి స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం వంటి మౌలిక హక్కులను కల్పించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు.

అలాగే హిందూ కోడ్ బిల్లును తీసుకువచ్చి మహిళలకు ఆస్తి హక్కులు, సమాన హక్కులు కల్పించేందుకు కృషి చేసిన గొప్ప సామాజిక సంస్కర్త డాక్టర్ అంబేద్కర్ అని తెలిపారు. మహిళా సాధికారతకు ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎస్. త్రినాథస్వామి, మృతంజయరావు, బొట్టా వేణుగోపాలరావు తదితరులు మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ త్యాగాలు, దేశ నిర్మాణంలో ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. యువత అంబేద్కర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజంలో సమానత్వం, సోదరభావం పెంపొందించే దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమం అనంతరం సభ్యులు “జై భీమ్” నినాదాలతో అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని సంకల్పం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో బీచ్ వాకర్స్ ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు, వాకర్స్ మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘన నివాళులు





**మల్కాజ్గిరి ఏప్రిల్ 12 జనసముద్రం న్యూస్**

భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఈరోజు మైనంపల్లి హనుమంతరావు ఈస్ట్ ఆనంద్ బాగ్ చౌరస్తాలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా గౌతమ్ నగర్ 182 డివిజన్, మిర్జాలగూడ 181 డివిజన్ పరిధిలోని ఇంద్ర నెహ్రూ నగర్, జెఎల్ఎస్ నగర్, జ్యోతి నగర్ మరియు మిర్జాలగూడ చౌరస్తాలలో కూడా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారికి నాయకులు, కార్యకర్తలు కలిసి నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో బి-బ్లాక్ ప్రెసిడెంట్ వెంకటేష్ యాదవ్, గౌతమ్ నగర్ 182 డివిజన్ ప్రెసిడెంట్ వైనాల ప్రవీణ్ కుమార్, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ నిఖిల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పివి సత్యనారాయణ, ముత్యం యాదగిరి, కనుమల నాగరాజు, బాలరాజు యాదవ్, సిరిగిరి రాజు, జన్నయ్య, కొమురయ్య, ఇస్తారు శంకర్, ఎన్. ప్రభాకర్, సనాది నరసింహ, వెల్ టాప్ సాయి, రాజు ముదిరాజ్, శ్రీకాంత్ యాదవ్, పృధ్వి యాదవ్, సత్యనారాయణ, లడ్డు బాయ్, సౌండ్ శ్రీనివాస్, వెంకట్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

అలాగే కాంగ్రెస్ పార్టీ డిసిసీ సెక్రెటరీ శ్రీరామ్ యాదవ్, పరమేష్, మహిళా నాయకురాలు లక్ష్మి, కనకలక్ష్మి మరియు స్థానిక కాలనీవాసులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వారి ఆలోచనలు, సిద్ధాంతాలు సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు.

## అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఘనంగా అన్నదాన కార్యక్రమం
## ముఖ్య అతిథిగా డా. బత్తినీ నరసింహ గౌడ్ పాల్గొన్నారు

**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 12**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఈరోజు మౌలాలి మరియు భారత్ నగర్ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించడంతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాతీయ ప్రధాన కార్యదర్శి టి ఎన్ టి యు సి డా. బత్తినీ నరసింహ గౌడ్ హాజరై, అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ, అంబేద్కర్ గారు సాధించి పెట్టిన హక్కుల్లో ముఖ్యమైనది ఓటు హక్కు అని, అది ప్రతి పౌరుడికి సమానంగా లభించిన శక్తివంతమైన ఆయుధమని తెలిపారు. ఆ హక్కును సద్వినియోగం చేసుకుంటూ ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.



ఈ కార్యక్రమంలో సిలుముల కృష్ణ కిరణ్, దుర్గయ్య, బుడంపల్లి శ్రీను, సునందా రావు, వెంకటేష్, ప్రకాష్, వేణు, బిక్షపతి, రమణ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ జయంతి వేడుకల సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సేవలను స్వీకరించారు.

## మల్కాజిగిరిలో అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన బహుజన కులాల చైతన్య వేదిక



**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 12**

బహుజన కులాల చైతన్య వేదిక ఆధ్వర్యంలో మల్కాజిగిరి అసెంబ్లీ పరిధిలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహించారు.

ఈ సందర్భంగా వినాయకనగర్ గుట్ట, మౌలాలి ఆనంద్ బాగ్ చౌరస్తా, చింతల్ బస్తీ ప్రాంతాల్లో ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ గారి ఆశయాలను స్మరించుకుంటూ సామాజిక న్యాయం, సమానత్వం కోసం ఆయన చేసిన కృషిని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో వగ్గు చంద్రశేఖర్ రావు, జినికుంట్ల రమేష్ గౌడ్, కరణం గోపి, జీడి నవీన్ గౌడ్, అప్పాల శ్రీనివాస్, చెరకు సాంబరాజు ముదిరాజ్, జోగు శ్రీనివాస్, బుర్ర రాజు గౌడ్, సంతోష్, సత్యనారాయణ, చుక్క సుధాకర్, జీడి బాలచందర్ గౌడ్, బికే శ్రీనివాస్, బాలనర్సయ్య, సాయి రెడ్డి, రాజ్ కుమార్, స్పైడర్ శ్రీనివాస్, నర్సింగ్ రావు, విజయ్ మనోహర్, భాస్కర చారి, లవ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా బిఆర్ అంబేద్కర్ జయంతి.

**మిర్యాలగూడ పట్టణం.ఏప్రిల్ 14.(జనసముద్రం న్యూస్):**

భారతీయ జనతా పార్టీ మిర్యాలగూడ శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి పురస్కరించుకొని పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు,అనంతరం బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాధినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ అని వారి కృషితో దేశంలో అంత్యోదయ ఫలాలు అందుకొని సామాన్యులు కూడా ఉన్నత స్థాయికి ఎదిగినారని ప్రధాని నరేంద్ర మోడీ కూడా వారి స్ఫూర్తితో దేశాభివృద్ధికి పాటుపడుతున్నారని యువకులు అంబేద్కర్ ఆశయాలను



స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలని అన్నారు. ఇట్టి కార్యక్రమంలోకన్మంతరెడ్డిఅశోక్,రేపాలపురుషోత్తం, బంటు సైదులు,చిలుకూరి శ్యామ్,పట్టణ ప్రధాన కార్యదర్శి భాషిపాక శంకర్,ఐల శ్రీను,మేడి నవీన్, మోదుగ అశోక్,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా వికలాంగులకు దుస్తులు పంపిణీ





**నరసాపురం ఏప్రిల్ 14 జనసముద్రం**
**పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్**

పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం సబ్ కలెక్టర్ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకలో ముఖ్యఅతిథిగా ఆర్డీవో దాసిరాజు పాల్గొని ముందుగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం నరసాపురం మదర్ తెరిసా దివ్యాంగుల సంక్షేమ సంఘం సభ్యులకు పురుషులకు స్త్రీలకు కలిపి 20 మందికి దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం ఆర్డీవో దాసరాజు మీడియాతో మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు పురస్కరించుకుని దివ్యాంగ సంక్షేమ సంఘ సభ్యులకు ఈ దుస్తులు పంపిణీ కార్యక్రమం చేయడం చాలా ఆనందాన్నిచ్చింది అని అన్నారు. సంఘ సభ్యులే కాకుండా ప్రజలందరూ అంబేద్కర్ సిద్ధాంతాలకు అనుగుణంగా ముందుకు సాగాలని ఆయన్ని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా మదర్ తెరిసా సంఘ అధ్యక్షుడు చిక్కాల వాసు మాట్లాడుతూ ఆర్డీవో దాసిరాజు అంబేద్కర్ 135 వ జయంతి రోజున మా యూనియన్ సభ్యులకు దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారని దీనికి మా సంఘం తరఫున ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను అన్నారు. అంతేకాకుండా ఆర్డీవో దాసిరాజు భవిష్యత్తులో మరిన్ని స్వచ్ఛంద కార్యక్రమాలు ఏర్పాటు చేయలని కోరుకుంటున్నట్లుగా తెలిపారు.

## అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా వల్భాపూర్‌లో ఘనంగా విగ్రహావిష్కరణ



- సమానత్వమే లక్ష్యం: జయంతి వేదికగా నేతల సందేశం
- అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు సాగాలి: నాయకులు
- అంబేద్కర్ ఆశయాలే మా అజెండా: ఎమ్మార్పీఎస్





**ఎల్కతుర్తి ఏప్రిల్ 14,(జనసముద్రం)**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం వల్భాపూర్ గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమాన్ని గ్రామ ఉపసర్పంచ్ అంబాల అనిల్ కుమార్,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు అంబాల సంపత్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్, అంబేద్కర్ కమిటీ సంయుక్తంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన నాయకులు, గ్రామ పెద్దలు అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు, సామాజిక న్యాయం, సమానత్వం కోసం ఆయన చేసిన కృషిని కొనియాడారు. సమాజంలోని ప్రతి వర్గం అభివృద్ధి చెందేందుకు అంబేద్కర్ చూపిన మార్గాన్ని అనుసరించాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఉపసర్పంచ్ అంబాల అనిల్ కుమార్ మాట్లాడుతూ, అంబేద్కర్ విగ్రహావిష్కరణకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. గ్రామ అభివృద్ధికి అంబేద్కర్ ఆలోచనలు దారిదీపంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధన ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ అంబాల అనిల్ కుమార్, వార్డ్ సభ్యులు అంబాల కిషోర్, నూరేళ్ళ కుషాల్ కుమార్, అంబాల సంజీవ్ రావు, రవి, బాబు, తో పాటు అంబేద్కర్ విగ్రహావిష్కరణకు కృషిచేసిన వారు గ్రామ పెద్దలు వెంకటేశ్వర్లు, ఐలయ్య, మహేందర్, రాజేశం, సుదర్శన్, శంకర్, నాగరాజు, రాజు,అడ్వకేట్ పవన్ కుమార్, యువ నాయకులు రాహుల్, రజనీకాంత్, వినోద్, సాగర్, నరేష్, కుమారస్వామి,ఎమ్మార్పీఎస్ నాయకులు, అంబేద్కర్ సంఘం ప్రతినిధులు, యువకులు,గ్రామస్తులు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కార్యక్రమం సందర్భంగా నినాదాలు,సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం విశేషంగా నిలిచింది.

## పెద్దవీడు గ్రామ పంచాయతీలో ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు

**జానసముద్రం న్యూస్, ఏప్రిల్ 14 పెద్దవీడు**

రంగారెడ్డి జిల్లా, షాబాద్ మండలం పెద్దవీడు గ్రామ పంచాయతీ ఆవరణలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్, వార్డు సభ్యులు మరియు గ్రామ ప్రముఖులు కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

గ్రామంలోని ప్రజా ప్రతినిధులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, కొబ్బరికాయలు కొట్టి ఆయన సేవలను స్మరించుకున్నారు.

ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, సమాజంలో




సమానత్వం కోసం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాజాసులోచన (దేవేందర్ రెడ్డి),వార్డు సభ్యులు,బొప్పి ప్రవీణ్, బండోని పవన్ గౌడ్, గ్రామ పెద్దలు, కమ్మంబావి రవి, లింగానోళ్ల రాజు, బొప్పి మహేందర్, బొప్పి రాఘవేందర్, లింగానోళ్ల యాదయ్య, కమ్మంబాయి యాదయ్య, యువకులు గడ్డ మహేందర్,బొప్పి ప్రవీణ్,మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన ఈ వేడుకలు గ్రామస్తుల మధ్య ఐక్యతను, రాజ్యాంగ విలువలను చాటిచెప్పాయి.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా అనంతపురంలో పలువురు నాయకులు ఘన నివాళులు అర్పించారు.

**జనసముద్రం న్యూస్ అనంతపురం అర్బన్ ఏప్రిల్ 14**

జిల్లా పరిషత్ సమీపంలోని అంబేద్కర్ కూడలిలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్, సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, ఎడిసిసి బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి తదితరులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ గారి 135వ జయంతి జరుపుకోవడం ఆనందంగా ఉందని వారు తెలిపారు.

స్థానిక విజయనగర న్యాయ కళాశాలలో కార్యక్రమంలో ప్రిన్సిపల్ హెచ్. రాఘవేంద్ర చార్, వైస్ ప్రిన్సిపల్ ఎం. మహేష్, బోధన సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14న మహారాష్ట్రలోని మహోలో జన్మించారని తెలిపారు. చిన్నతనం నుంచే అంటరానితనాన్ని ఎదుర్కొంటూ, గొప్ప పట్టుదలతో చదువుకుని భారత రాజ్యాంగ శిల్పిగా నిలిచారని చెప్పారు. ఆయన భారతదేశానికి



అంబేద్కర్ విగ్రహానికి అనంతపురం జిల్లా కలెక్టర్ తో కలసి నివాళులు అర్పిస్తున్న, దగ్గుపాటి ప్రసాద్, బండారు శ్రావణ శ్రీ, ఎమ్మెస్ రాజు , ఏడిసిసి బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి

ప్రజాస్వామ్యానికి పునాది వేసి, న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నాయకుడు, సంఘసంస్కర్తగా విశిష్ట సేవలు అందించారని పేర్కొన్నారు. దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం ఆయన చేసిన కృషి అమూల్యమని అన్నారు.

"బోధించు, సమీకరించు, పోరాడు" అనే నినాదంతో



విజయనగర న్యాయ కళాశాలలో అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కళాశాల సిబ్బంది మరియు విద్యార్థులు

సమాజంలో సమానత్వం కోసం ఆయన పోరాడారని, లండన్ విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పొందిన అరుదైన గౌరవం కూడా సాధించారని వివరించారు. భారత రాజ్యాంగ నిర్మాణం, స్వాతంత్ర్య ఉద్యమం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. 1990లో భారత ప్రభుత్వం ఆయనకు భారతరత్న పురస్కారం ప్రదానం చేయడం ఆయన గొప్పతనానికి నిదర్శనమని తెలిపారు.

## నెల్లూరు సిటీ లో మిన్నంటిన అంబేడ్కర్ జయంతి వేడుకలు

- అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి
- ఘన నివాళులు అర్పించిన మేయర్, డిప్యూటీ మేయర్,దళిత నేతలు .
- అంబేడ్కర్ ఆశయ సాధనే మా లక్ష్యం అంటూ ప్రతిన .
- జై భీమ్ నినాదాలతో హోరెత్తిన నెల్లూరు వీఆర్సీ కూడలి.
- మంత్రి నారాయణ స్ఫూర్తితో అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి: మేయర్ సుజాత అశోక్.
- అంబేడ్కర్ ఆశయాల వారధి మంత్రి నారాయణ: డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్.

**నెల్లూరు, ఏప్రిల్ 14, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

నెల్లూరు సిటీ నియోజకవర్గంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ 135వ జయంతి వేడుకలు జనసందోహం మధ్య అంబరాన్నంటాయి. వీఆర్సీ సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి మేయర్ సుజాత అశోక్, డిప్యూటీ



మేయర్ రూప్ కుమార్ యాదవ్, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షురాలు విజేతా రెడ్డి డివిజన్ ఇంచార్జీలు ,దళిత నేతలు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.జై భీమ్ నినాదాలతో హోరెత్తించారు.

ఈ సందర్భంగా మేయర్ సుజాత అశోక్ మాట్లాడుతూ సమసమాజ నిర్మాణం కోసం అంబేడ్కర్ చేసినకృషిఅజరామరమని కొనియాడారు. మంత్రి నారాయణ సహకారంతో బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి, బాబాసాహెబ్ ఆశయ సాధనకు కట్టుబడి పనిచేస్తామన్నారు.డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ అంబేడ్కర్ ఆశయాల సాధనకు కూటమి ప్రభుత్వం కృషిచేస్తోందన్నారు.

బాబాసాహెబ్ ఆలోచనలకు అనుగుణంగా నగర అభివృద్ధిని సాగిస్తూ, అణగారిన వర్గాల పక్షపాతిగా మంత్రి నారాయణ నిలుస్తున్నారని పేర్కొన్నారు. సమసమాజ స్థాపన కోసం బాబాసాహెబ్ చూపిన ఐకమత్య మార్గంలో నడుస్తామని నగర నేతలు ప్రతిన బూనారు .

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దార్ల వెంకటేశ్వర్లు, 9వ డివిజన్ క్లస్టర్ ఇంచార్జ్ బాలాజీ, 44 వ డివిజన్ ఇంచార్జ్ హరి కృష్ణ,మైనుద్దీన్, మహిళా క్లస్టర్ ఇంచార్జ్ రేవతి, నారా శ్రీనివాసులు నాయుడు, ప్రశాంత్, వాసు, నాదెండ్ల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ నిర్మాతకు మంత్రి ఆనం ఘన నివాళి

**ఆత్మకూరులో డావ బి.ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతి మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి**

**నెల్లూరు, ఏప్రిల్ 14, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

ఆత్మకూరు మున్సిపల్ బస్టాండ్ సెంటర్ లోరాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు ఆనం రామనారాయణ రెడ్డి బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు

ఈ కార్యక్రమంలో స్తానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజా సంఘాలు, ఎస్సీ, ఎస్టీ బలహీనవర్గాల నేతలు,జనసేన,బిజెపి,తెలుగుదేశం పార్టీ నాయకులు, పెద్దఎత్తున పాల్గొని భారత రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళి అర్పించారు



# నేతన్నల ఇళ్లలో వెలుగులు... యం ఎల్ ఏ బీ వీ జయనాగేశ్వర్ రెడ్డి

జనసముద్రం న్యూస్ ప్రతినిధి
,ఎమ్మిగనూరు న్యూస్ ఏప్రిల్ 14-

నేతన్నలకు కరెంటు బిల్లుల భారాన్ని తగ్గించి ఆదాయాన్ని పెరిగేలా చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం

– నెలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ అందిస్తామని కూటమి ప్రభుత్వం చేనేతలకు లిఉచిత విద్యుత్ పథకం అమలులోకి వచ్చిన సందర్భంగా, ఎమ్మిగనూరు పట్టణంలోని తేరు బజార్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ

– ఎమ్మిగనూరు ప్రాంత చేనేత కార్మికుల పరిస్థితిపై చర్చించాల్సిన అవసరం ఉందని తెలిపారు. హైదరాబాద్ ప్రాంతంతో పోల్చితే, ఇక్కడి చేనేత కార్మికుల కష్టం మరియు శ్రమకు తగిన గుర్తింపు లభించడం లేదని పేర్కొన్నారు.లిబి

– చేనేత వృత్తి కేవలం నూలుతో వస్త్రాలు తయారు చేయడం మాత్రమే కాదని, అది కష్టం, శ్రమ, చెమటతో పాటు గౌరవం మరియు సంస్కారాన్ని ప్రతిబింబించే గొప్ప వృత్తి అని అన్నారు. ప్రతి చీర, ప్రతి వస్త్రంలో చేనేత కళాకారుల ఆత్మగౌరవం ప్రతిబింబిస్తుందని, ఇది కేవలం జీవనోపాధి మాత్రమే




కాకుండా మన సంప్రదాయం అని వివరించారు.

– పద్మశ్రీ మాచాని సోమప్ప , ఎమ్మిగనూరులో స్థాపించిన చేనేత సంఘం ఒకప్పుడు వేలాది సభ్యులతో విజయవంతంగా కొనసాగిందని, ప్రస్తుతం ఆ సంఖ్య గణనీయంగా తగ్గి సుమారు 200 మందికి మాత్రమే పరిమితమైందని తెలిపారు. ఈ సమావేశంలో పాల్గొన్న అనేక మంది ఇంకా సంఘ సభ్యులుగా లేకపోవడం విచారకరమని అన్నారు.

– ప్రతి చేనేత కళాకారుడికి లాభం చేకూరాలనే లక్ష్యంతోనే ఆ సంఘం ఏర్పాటు చేయబడిందని, తాను ఎమ్మెల్యేగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఈ అంశంపై లోతుగా అధ్యయనం చేసినట్లు తెలిపారు. సంఘం ఏర్పాటు యొక్క ప్రధాన ఉద్దేశ్యం ప్రతి కళాకారుడికి న్యాయం జరిగేలా చూడడమేనని స్పష్టం చేశారు.

– గత ప్రభుత్వం చేనేత రంగాన్ని నిర్లక్ష్యం చేసిందని, అయితే ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం చేనేత రంగ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోందని అన్నారు. సంఘం పరిధిలో మగ్గం నిర్వహించే చేనేత కార్మికులకు ప్రభుత్వం నిర్దిష్ట నిధుల రూపంలో సహాయం అందిస్తున్నదని వివరించారు.

– సంఘానికి వెలుపల ఉన్న చేనేత కార్మికులకు ఈ ప్రయోజనాలు అందుబాటులో ఉండవని పేర్కొంటూ, అందరూ సంఘంలో సభ్యులుగా చేరి ప్రభుత్వ పథకాల లబ్ధి పొందాలని ఎమ్మెల్యే బి వి జయ నాగేశ్వరరెడ్డి కోరారు..

ఎమ్మిగనూరు నియోజకవర్గానికి చెందిన నేతన్నలు పెద్దసంఖ్యలోతరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వరెడ్డి,,మార్కెట్ యార్డ్ చైర్మన్ కె. మల్లయ్య,,మరియుచేనేతసభ్యులు,,టిడిపికార్యకర్తలు.

# బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

- ఒంటిమిట్ట లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు
- "దేశ సుస్థిరతకు రాజ్యాంగమే మూలం" తహశీల్దార్ దామోదర్ రెడ్డి
- సమానత్వానికి అంబేద్కర్ మార్గదర్శి" ఎస్ఐ శ్రీనివాసులు
- "యువతకు ఆదర్శం అంబేద్కర్ జీవితం" భాను ప్రకాష్ రాజు
- "సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాటం" పంచాయతీ కార్యదర్శి కిషోర్
- పాలాభిషేకం, పూలమాలలతో నివాళులు అంబేద్కర్ సేవలపై నేతల ప్రశంసలు

ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 14:

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ అని పలువురు వక్తలు కొనియాడారు.భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్‌అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ఒంటిమిట్టలో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు.

ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి ముందుగా పాలాభిషేకం నిర్వహించి, అనంతరం పూలమాలలు వేసి పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు ఘన నివాళులు అర్పించారు.

"దేశ సుస్థిరతకు రాజ్యాంగమే మూలం" ఎంఆర్ఓ దామోదర్ రెడ్డి

మండలతహసీల్దార్ దామోదర్ రెడ్డి మాట్లాడుతూ, అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం దేశానికి బలమైన పునాది అని పేర్కొన్నారు.

"రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరుడికి సమాన హక్కులు, న్యాయం, స్వేచ్ఛ లభిస్తున్నాయి. అంబేద్కర్ దూరదృష్టి వల్లే భారత దేశం ప్రజాస్వామ్య పరంగా బలంగా నిలిచింది. ప్రతి ఒక్కరూ రాజ్యాంగాన్ని





గౌరవించి దాని విలువలను ఆచరించాలి" అని అన్నారు.

**"సమానత్వానికి అంబేద్కర్ మార్గదర్శి" ఎస్ఐ శ్రీనివాసులు**

ఎస్ఐ శ్రీనివాసులు మాట్లాడుతూ, అంబేద్కర్ దేశానికి దార్శనికుడని తెలిపారు.

"అంబేద్కర్ సమాజంలో సమానత్వ భావనను పెంపొందించడానికి జీవితాంతం పోరాడారు. ఆయనఆలోచనలునేటికీసమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయి. ప్రతి ఒక్కరూ ఆయన చూపిన మార్గాన్ని అనుసరించాలి" అని సూచించారు.

**"యువతకు ఆదర్శం అంబేద్కర్ జీవితం" భాను ప్రకాష్ రాజు**

బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు రుద్రరాజు భాను ప్రకాష్ రాజు మాట్లాడుతూ, అంబేద్కర్ జీవితం నేటితరానికి గొప్ప స్ఫూర్తి అని అన్నారు. "విద్య ద్వారా ఎదగడం, సమాజానికి సేవ చేయడంఇవి అంబేద్కర్ చూపిన మార్గాలు. యువత ఆయనను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలి" అని పేర్కొన్నారు.

**"సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాటం" పంచాయతీ కార్యదర్శి కిషోర్**

ఒంటిమిట్ట పంచాయతీ కార్యదర్శి కిషోర్ మాట్లాడుతూ,అంబేద్కర్ చేసిన సేవలు అమూల్యమని అన్నారు.

"సమాజంలో వెనుకబడిన వర్గాలకు న్యాయం చేయాలని అంబేద్కర్ జీవితాంతం కృషి చేశారు. ఆయన రచించిన రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన అవకాశాలను కల్పిస్తోంది. అంబేద్కర్ ఆశయాలను మనం ఆచరణలో పెట్టినప్పుడే నిజమైన నివాళి అర్పించినట్లవుతుంది" అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కిషోర్, బొబ్బిలి రాయుడు, ఆలూరు వెంకట సుబ్బయ్య, చంద్రపాల్, నరసింహ, గఫూర్ తదితరులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం

ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, అంబేద్కర్ చేసిన సేవలు భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం, విద్యా ప్రాధాన్యతపై ఆయన చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. పాలాభిషేకం, ఘన నివాళులతో ఒంటిమిట్టలో అంబేద్కర్ జయంతి వేడుకలు జరిగాయి.

# ఒంటిమిట్టలో శాంతి భద్రతల కోసం ప్రత్యేక చర్యలు ఒంటిమిట్ట నూతన సీఐ శ్రీహరి

## కొత్త సీఐ శ్రీహరిని కలిసిన టిడిపి నేతలు

ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 14:

రాష్ట్ర ప్రాధాన్యత గల ఆలయం ఉన్న ఆధ్యాత్మిక క్షేత్రం ఒంటిమిట్టలో ఇటీవల బాధ్యతలు స్వీకరించిన సీఐ శ్రీహరిని మంగళవారం తెలుగు దేశం పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖ కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొంటూ, కొత్త సీఐగా బాధ్యతలు చేపట్టిన శ్రీహరి సమర్థవంతంగా విధులు నిర్వర్తిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ, రాష్ట్ర అధికారిక దేవాలయంగా పేరుగాంచిన ఒంటిమిట్టలో సేవ చేయడం శ్రీహరికి అదృష్టంగా భావించాల్సిన విషయమని అన్నారు. ఇక్కడ సంవత్సరాంతం జరిగే పూజా కార్యక్రమాలు, బ్రహ్మోత్సవాల సందర్భాల్లో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రత్యేక దృష్టి అవసరమని సూచించారు. పోలీస్ వ్యవస్థకు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.

ఇక్కడ పనిచేసి బదిలీపై వెళ్లిన సీఐ నరసింహారాజు బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించడంలో





తన వంతు పాత్ర పోషించారని కొనియాడారు.

సీఐ శ్రీహరి మాట్లాడుతూ, ఒంటిమిట్టలో శాంతి భద్రతలను కట్టుదిట్టంగా నిర్వహించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజల సహకారంతో నేరాల నివారణ, ట్రాఫిక్ నియంత్రణ, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపడతామని చెప్పారు. ముఖ్యంగా యువత సరైన మార్గంలో నడవాలని, సమాజాభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.

అలాగే మద్యం, గంజాయి వంటి మత్తు పదార్థాల వినియోగం మరియు అక్రమ రవాణాను నివారించేందుకు నాయకులు, ప్రజలు, ముఖ్యంగా యువత ముందుకు రావాలని, పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు.

యువతను చైతన్యవంతం చేయడం ద్వారా నేరాలను తగ్గించవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు.

పోలీస్ శాఖ ప్రజలకు మరింత చేరువగా ఉండేలా పనిచేస్తుందని, ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే పోలీసులను సంప్రదించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ముద్దుకృష్ణారెడ్డి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు బొబ్బిలి రాయుడు ఎంపీటీసీ సుంకేసుల భాష సాలా బాద్ బుజ్జి బొడ్డే వెంకటరమణ శ్రీహరి తదితరులు ఉన్నారు

# డీఎస్పీగా నేడు బాధ్యతలు స్వీకరించనున్న మేక సుధాకర్

నరసాపురం ఏప్రిల్ 14
జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్

పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం డీఎస్పీగా మేక సుధాకర్ ను నియమిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఏప్రిల్ 15 బుధవారం సాయంత్రం నాలుగు గంటలకు నరసాపురం డిఎస్పి కార్యాలయంలో మేక సుధాకర్ బాధ్యతలు స్వీకరించనున్నట్లు ఆఫీస్ వర్గాల సమాచారం. డీఎస్పీ కార్యాలయంలో పదవి బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మొగల్తూరు మండలం ముత్యాలపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ బండి ముత్యాలమ్మ అమ్మవారి ఆలయానికి వచ్చి అధికార హోదాలో దర్శనం చేసుకుని అనంతరం పశ్చిమగోదావరి జిల్లా ఎస్పీ కార్యాలయమునకు బయలుదేరి వెళ్ళనున్నట్లు సమాచారం. ఈ సమాచారంతో నరసాపురం



డివిజన్లో పెండింగ్లో ఉన్న కేసులకు ఉపసమనం దొరకనుంది.

# చిన్న వెంకన్న సేవలో ఏలూరు జిల్లా కలెక్టర్



జనసముద్రం న్యూస్
ఏలూరు జిల్లా ఏప్రిల్ 14 ద్వారకాతిరుమల.

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి ఏలూరు జిల్లా కలెక్టర్ కె. వెట్రి సెల్వి కుటుంబ సమేతంగా మంగళవారం ఆలయానికి విచ్చేశారు. వారికి ఆలయ అధికారులు, పండితులు తూర్పు వైపు గాలిగోపురం వద్ద ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలుకుగా అనంతరం స్వామివారి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ఆలయ ముఖ మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనాలు, స్వామివారి ప్రసాదాలను శేష వస్త్రాన్ని సమర్పించారు. ఈవో యర్రం శెట్టి. భద్రాజి స్వామివారి చిత్రపటాన్ని అందించారు. ఈ క్రమంలో ఏఈఓ మెట్టపల్లి దుర్గారావు, సూపర్నెంట్ ఐ. వి రామారావు, తహసిల్దార్,ఆలయ ప్రధాన అర్చకులు, వేద పండితులు తదితరులున్నారు.

# వివాహమునకుహాజరైన వై. సి. పి నేతలు

జిల్లా ఇంచార్జి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ తేది 14

అల్లూరి జిల్లా కుటుంబ సభ్యులు బాదం వారి పెళ్లి వేడుకల్లో వైఎస్ఆర్సిపి యువ నేతలు:

అనంతగిరి మండలం జాల్లాడ గ్రామంలో బాదం తిరుపతిరావు (మాస్టర్ ) వివాహ ఆహ్వానం నిమిత్తం వైఎస్ఆర్సిపి యువ నేతలు ,కుటుంబ సభ్యులు ,డాక్టర్ తడబారీకి సురేష్ బాబు,(వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ) రీమల గంగాధర్ (వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి) సుమర్ల సూరిబాబు (కొయ్యూరు మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ మండలఅధ్యక్షులు) పెళ్లి వేడుకలలో విచ్చేసినూతన దంపతులను ఆశీర్వదించారు,



ఈ వివాహ కార్యక్రమంలో వివిధ పార్టీ నాయకులు, నేతలు ,కార్యకర్తలు, కుటుంబ సభ్యులు బాదం తిరుపతిరావు మాస్టర్ సహసర ఉద్యోగులు విచ్చేసి వధూవరులను దీవించారు.

# కొండమాచపల్లిలో గ్రామసభ





ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 14:

కొండ మాచుపల్లి గ్రామపంచాయతీలో మంగళవారం గ్రామసభ స్పెషలాఫీసర్ రమ్య కార్యదర్శి జయలక్ష్మి ఆధ్వర్యంలోజరిగినది. ముందుగా గ్రామ ప్రజలు అధికారులు బడుగు బలహీనవర్గాల శ్రేయస్సు దేశాభివృద్ధి కోసం జీవితాన్ని అంకితం చేసిన మహోన్న వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. తర్వాత గ్రామ సభ నిర్వహించారు కొత్తగా వచ్చిన స్పెషల్ ఆఫీసర్ కు ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

తనంతరం గ్రామ ప్రజలు సమస్యలను ఆమెకు వివరించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఒంటిమిట్ట మండలం టిడిపి ప్రధాన కార్యదర్శి ఆలూరి వెంకటసుబ్బయ్య ఎంపీ కృష్ణమూర్తి ఎం శ్రీహరి టిడిపి పార్టీ గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు అవ్వారు సుబ్బయ్య బీవీ రమణ గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి సోమ వెంకటరమణ కేసువులు బిడ్డ చంద్రశేఖర్ ఆశ వర్కర్ భీమిశెట్టి కమలమ్మ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# రాజుపాలెం కస్తూరిబా పాఠశాలలో అసలేం జరుగుతుంది

- పాఠశాల ఎస్ఓ మీద ఫిర్యాదులు చేస్తున్న తల్లిదండ్రులు
- పట్టించుకోని ప్రజాప్రతినిధులు జిల్లా అధికారులు??
- కాగితాలకే పరిమితం అవుతున్న ఫిర్యాదులు అసహనం వ్యక్తం చేస్తున్న తల్లిదండ్రులు

(రాజుపాలెం)( జన సముద్రం )(నాయక్ )

పల్నాడు జిల్లా రాజుపాలెం మండల పరిధిలోని కస్తూర్బా పాఠశాలలో గత మూడు సంవత్సరాలుగా పాఠశాల ఎస్ ఓ మీద ఫిర్యాదులు వస్తున్న క్రమంలో ప్రజా ప్రతినిధులు కానీ జిల్లా అధికారులు కలగజేసుకో పోవడంపై తల్లిదండ్రులు అసహనం చేస్తున్నారు. పాఠశాల విద్యార్థుల విషయంలో భాగంగా ఏదైనా ఆరోగ్యం బాగోకపోయినా ఏదైనా పండక్కి ఇంటికి పంపించాలన్నా కూడా ఎస్ఓ స్థానిక ఎమ్మెల్యే మాట కూడా వినని స్థాయిలో ఉందంటూ తల్లిదండ్రులు ఆందోళన చేస్తున్నారు. పాఠశాలలో ఉండే వంట వాళ్ల విషయంలో కూడా కొన్ని గొడవలు జరిగాయని ఒక మతానికి ప్రాధాన్యత ఇస్తున్నారనీ ఇలా చెప్పుకుంటూ పోతే కోకొలలుగా సమస్యలు ఉన్నాయని నేడు జరిగిన జిల్లా అధికారి రేవతి సమక్షంలో తల్లిదండ్రులు పేపర్ రూపేనా ఫిర్యాదులు అందజేశారు. పలువురు విద్యార్థులు అయితే భయంతో ఏం చెప్పాలో పాలు పోక



తెల్ల కాగితంపై పేరు మాత్రమే రాసి ఇచ్చారని తెలుస్తుంది. మరి ఏది ఏమైనా ఇక్కడ సమస్యలు తెలియాలంటే ముఖ్యంగా విద్యార్థులు మాట్లాడాలి విద్యార్థుల సమస్యలను తల్లిదండ్రులకు గాని మీడియా కానీ ప్రజా ప్రతినిధులకు గాని తెలియజేయాలి. గత మూడు సంవత్సరాలుగా సమస్యలు ఉంటున్నాయని తెలిసిన జిల్లా అధికారులు ఎందుకు ఈ విషయంపై స్పందించలేదు ఎందుకు యాక్షన్ తీసుకోలేదంటూ స్థానిక ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు కానీ ప్రజా ప్రతినిధులు కానీ తప్పు ఎవరి వైపు ఉందో తేల్చి ఈ సమస్యకు ఒక పరిష్కారం చూపాలని స్థానిక ప్రజలు విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు.

# డా. బి.ఆర్. అంబేద్కర్ చేసిన కృషిని అందరూ ఆదర్శంగా తీసుకోవాలి:-డిఆర్వో విజయకుమార్



నెల్లూరు, ఏప్రిల్ 14: జనసముద్రం జిల్లా ప్రతినిధి

భారత రాజ్యాంగ నిర్మాత, మహానేత డా. బి.ఆర్. అంబేద్కర్ చేసిన కృషిని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని డిఆర్వో విజయకుమార్ పేర్కొన్నారు.

మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లోని జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రాంగణంలోని శంకరన్ హాల్‌లో భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

డిఆర్వో విజయకుమార్‌తో పాటు అధికారులు, సిబ్బంది పాల్గొని డా. అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా డిఆర్వో విజయకుమార్ మాట్లాడుతూ, సమానత్వం, సామాజిక న్యాయం, హక్కుల పరిరక్షణ కోసం డా. అంబేద్కర్ చేసిన కృషిని అందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ప్రపంచానికే ఆదర్శనీయమైన రాజ్యాంగాన్ని రచించిన అపార మేధావి, గొప్ప విద్యావేత్తగా ఆయన ఎన్నో సేవలు అందించారని, యావత్ ప్రపంచానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఆయన సమాజానికి చేసిన సేవలు, రాజ్యాంగ నిర్మాణంలో ఆయన పాత్రను వారు స్మరించుకున్నారు

ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో శ్రీనివాసులు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం

బుధవారం ,ఏప్రిల్,15,2026

# గుడివాడలో డా బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

## ఘనంగా నిర్వహించిన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి MRPS

- మందకృష్ణ మాదిగ నాయకత్వంలో అంబేద్కర్ స్ఫూర్తితో గుడివాడలో సేవా కార్యక్రమాలు
- శాంతి వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు మరియు భోజనం ఏర్పాటు
- గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న ఎమ్మార్పీఎస్ కార్యకర్తకు ఆర్థిక సహాయం



**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. ఏప్రిల్.14.**

నేడునవభారత రాజ్యాంగ నిర్మాత డా"""బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి గుడివాడ నియోజకవర్గం ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి అంబేద్కర్ స్ఫూర్తితో మందకృష్ణ నాయకత్వంలో పలు సేవా కార్యక్రమాలు చేయడం జరిగింది. ముందుగా బేతవోలులోని శాంతి వృద్ధాశ్రమంలో వృద్ధులకు భోజన సదుపాయం మరియు పండ్లు ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఆయనకి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఎమ్మార్పీస్ నాయకులు తాళ్ళూరి ప్రశాంత్ మాట్లాడుతూ, ఈ దేశంలో పీడిత వర్గాల, అభ్యున్నతి కోసం, పేద వర్గాల సంక్షేమం, తన జీవితాన్ని దేశ ప్రజలకు అంకితం చేసి, భారత రాజ్యాంగాన్ని రచించి పేద బడుగు వర్గాలకు అండగా ఉండే విధంగా చట్టాలను తయారు చేసి, విద్య లేనిదే ఈ దేశ ప్రజలు ప్రగతిని సాధించలేము అని ప్రతి ఒక్కరూ చదువుకోవాలని సూచించి, 32 డిగ్రీలు 5 పీహెచ్డీలు చదివిన దేశంలో మొట్టమొదటి వ్యక్తిగా అంబేద్కర్ నిలిచారని, స్వేచ్ఛ సమానత్వం ప్రతి ఒక్కరి హక్కుగా, మన హక్కులను కాలరాసే ఏ చట్టాలను కూడా ఉపేక్షించేది లేదని ఆనాటి ప్రభుత్వంపై పోరాటాలు చేసిన మహనీయుడు అంబేద్కర్ అని, దేశంలో దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా రద్దు చేస్తామని కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవోను రద్దు చేయాలని మందకృష్ణ మాదిగ కేంద్ర ప్రభుత్వంపై పోరాటం చేస్తున్నారని, కుల వ్యవస్థని రద్దు చేయాలని ఆ వ్యవస్థలకు రద్దు చేయడానికి అన్ని పురాణాల నుండి శాస్త్రాల నుండి ఆయన ఆధారాలతో సహా కేంద్రానికి వివతీస్తున్నారని అంబేద్కర్ స్ఫూర్తితో ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎమ్మార్పీఎస్ ఖచ్చితంగా అడ్డుకుంటుందని మందకృష్ణ మాదిగ నాయకత్వంలో పేద ప్రజలకు అన్యాయం జరగకుండా చూసుకుంటామని , అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి సమాజంలో మార్పులు తీసుకువచ్చే దిశగా ఎమ్మార్పీఎస్ పనిచేస్తుందని మాట్లాడారు. అనంతరం గుడివాడలోని గుడ్ మెన్ పేటలో ఎమ్మార్పీఎస్ కార్యకర్త సంద్రపాటి చంద్రశేఖర్ గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న చంద్రశేఖర్ ని గుడివాడ ఎమ్మార్పీఎస్ నాయకులు పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చాట్లదానియేలు, కోలాంటి రవి, కోలాంటి లాజరు వేసుపోగు ఇమ్మానియేల్, దొండపాటి మహేష్, వేశపోగు యేసేబు, నారి చిన్నబాబు, వేశపోగు సాగర్, వంగెవరపు రవితేజ, ఎమ్మార్పీఎస్ యువత పాల్గొన్నారు

# అంబేద్కర్ రచించిన రాజ్యాంగం మనకు గొప్ప వరం

- విద్యార్థులందరూ రాజ్యాంగాన్ని తప్పకుండా చదివి చైతన్య స్ఫూర్తి పొందాలి
- విద్యతోనే వెలుగు చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టండి
- జిల్లాలో ఎస్సీ ఎస్టీలకు అన్యాయం జరిగితే సహించను
- నేటి నుంచి జిల్లాలో ఒక యాక్షన్ ప్లాన్ తో పనిచేస్తా
- హాస్టళ్ళ రూపురేఖలు పూర్తిగా మార్చి చూపిస్తా
- వచ్చేఏడాది ఇదే రోజు మీ ముందు నా ప్రోగ్రెస్ కార్డును ఉంచుతా మీరందరూ కూడా మీ లక్ష్యాలను నిర్దేశించుకోండి
- విద్యార్థుల్లో స్ఫూర్తి నింపిన జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల



**నెల్లూరు, ఏప్రిల్ 14 : జనసముద్రం జిల్లా ప్రతినిధి**

నెల్లూరు నగరంలోని శ్రీ వెంకటేశ్వర కస్తూర్బ కళా క్షేత్రంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, నగర మేయర్ సుజాత, జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు తదితరులు ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల మాట్లాడుతూ, అంబేద్కర్ మనకు అందించిన భారత రాజ్యాంగంఒక అమూల్యమైన వరమని పేర్కొన్నారు. రాజ్యాంగంలోని ప్రతి అంశాన్ని వందల గంటల చర్చల ద్వారా రూపొందించారని, ప్రతి విద్యార్థి తప్పనిసరిగా రాజ్యాంగాన్ని చదవాలని సూచించారు. రాజ్యాంగాన్ని చదవడం ద్వారా సమాజంపై అవగాహన పెరిగి, చైతన్యం వస్తుందని తెలిపారు. దేశ ప్రజలకు స్వేచ్ఛను ప్రసాదించిన రాజ్యాంగం వల్లే నేటి సమాజంలో అభివృద్ధి సాధ్యమైందని, గతంతో పోలిస్తే వచ్చిన మార్పులు రాజ్యాంగ ఫలితమని వివరించారు.

ప్రతి ఒక్కరి జీవితంలో విద్య ఎంతో ముఖ్యమని, విద్య ద్వారానే వెలుగులు వస్తాయని అంబేద్కర్ నమ్మకాన్ని గుర్తుచేశారు. ఆగస్టు 15, జనవరి 26, అక్టోబర్ 2 తేదీల మాదిరిగానే ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి కూడా ఈ దేశంలో ఎంతో ప్రాముఖ్యత గల రోజని పేర్కొన్నారు.

ఈ రోజు నుంచి వచ్చే అంబేద్కర్ జయంతి వరకు ఒక ప్రణాళికాబద్ధంగా జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని, ముఖ్యంగా హాస్టళ్ల పరిస్థితులను పూర్తిగా మార్చి చూపిస్తానని హామీ ఇచ్చారు. వచ్చే ఏడాది ఇదే రోజున మీ ముందుకు తన ప్రోగ్రెస్ కార్డు తీసుకువస్తానని తెలిపారు.

జిల్లాకు కొత్త పరిశ్రమలు వస్తున్నాయని, ఇటీవల నాలుగు కంపెనీలు ముందుకు వచ్చాయని, వీటి ద్వారా సుమారు ఐదువేల మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని చెప్పారు. విద్యార్థులు బాగా చదివితే నెల్లూరులోనే ఉద్యోగాలు అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మీరందరూ బాగా చదవండి ప్రభుత్వం తరపున మీకు తోడుగా ఉంటాననికలెక్టర్ విద్యార్థులకు భరోసా కల్పించారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీలకు ఎలాంటి అన్యాయం జరిగినా సహించబోమని, చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రభుత్వం ముందు అందరూ సమానులేనని, ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు ఉన్నాయని పేర్కొన్నారు.

అంబేద్కర్ ఒక వ్యక్తి మాత్రమే కాకుండా ఒక ఆలోచన, ఒక ఉద్యమం, ఒక మార్గదర్శి అని, సమానత్వం, స్వేచ్ఛ, సోదరభావం వంటి విలువలను సమాజానికి అందించిన మహనీయుడు అని కొనియాడారు. ఆయన ఆశయాలను ప్రతిఒక్కరూ తమ జీవితాల్లో ఆచరిస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

పలువురు ఎస్సీ ఎస్టీ సంఘాల నేతలు అంబేద్కర్ జీవిత చరిత్ర విశేషాలు, త్యాగాలను, సమాజంలో ఆయన ఎదుర్కొన్న అవమానాలను విద్యార్థులకు తమ ప్రసంగాల ద్వారా వివరించారు. అంబేద్కర్ భవనాన్ని, జగ్జీవన్ రామ్ భవనాలను నిర్మించాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. ఎస్సీ ఎస్టీల సమస్యల పరిష్కారంపై ప్రత్యేకంగా గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించాలని, విద్యార్థుల సంక్షేమ హాస్టళ్ళను బాగు చేయాలని విన్నవించారు.

తొలుత జ్యోతి ప్రజ్వలనతో అంబేద్కర్ జయంతి వేడుకలు ప్రారంభించిన అతిథులు, కేక్ కట్ చేసి విద్యార్థులతో సంతోషాన్ని పంచుకున్నారు. అనంతరం జాషువా లైబ్రరీ చైర్మన్ ఖాసిం కలెక్టర్ చేతుల మీదుగా విద్యార్థులకు విద్యాసామగ్రిని అందజేశారు.

ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ శోభారాణి, వివిధ శాఖల అధికారులు, ఎస్సీ ఎస్టి సంఘాల నాయకులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

తొలుత నెల్లూరు నగరం వి ఆర్ సి కూడలి వద్ద డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్, పలువురు ప్రముఖులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# డా. బి ఆర్.అంబేద్కర్ గారు కేవలం రాజ్యాంగ రచయితగా మాత్రమే కాకుండా, విద్యాభ్యాసంలోను, దళితుల సంక్షేమంలోను మరియు అన్ని వర్గాల హక్కులను పరిరక్షించడంలో ఎంతగానో పాటుపడ్డారు: ఎమ్మెల్యే రోషన్ కుమార్.





**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి ఏప్రిల్ 14**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 135వ జయంతిని పురస్కరించుకుని చింతలపూడి పాత బస్టాండ్ నందు మరియు బోయగూడెంలో ఉన్న అంబేద్కర్ గారి విగ్రహాలకు పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ.... ముందుగా ఆయన స్వరములో నుంచి వచ్చిన మాట జై భీమ్... జై భీమ్.... జై భీమ్... అంటూ నినాదాలు పలికించారు....

డా. బి ఆర్.అంబేద్కర్ గారు కేవలం రాజ్యాంగ రచయితగా మాత్రమే కాకుండా, విద్యాభ్యాసంలోను, దళితుల సంక్షేమంలోను మరియు అన్ని పక్షాల హక్కులను పరిరక్షించడంలోనూ ఎంతో ప్రాధాన్యత సంతరించుకున్నారు..

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, గొప్ప రాజ్యాంగ నిర్మాత, అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారిని అలాగే ఆయన అందించిన రిజర్వేషన్ ఫలాలు వల్లే ఈరోజు మనమందరం ఇంత స్వేచ్ఛగా ఉండగలుగుతున్నాం. అలాంటి మహనీయులను ఎల్లప్పుడూ జ్ఞప్తికి తెచ్చుకొని ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం మనందరికీ ఉంది అలాగే ఆయన అందించిన స్వేచ్ఛ ఫలాల ద్వారా మనందరం కలిసి స్ఫూర్తిదాయకంగా ఉండాలని మీ అందరికీ కూడా తెలియజేస్తున్నాము అని శాసనసభ్యులు తెలియజేశారు

ఈ కార్యక్రమంలో కార్యకర్తలు అభిమానులు యువత పెద్ద ఎత్తున పాల్గొని జై భీమ్ అంటూ నినాదాలు చేస్తూ ఈఘనంగా నిర్వహిస్తున్న ఈ వేడుకలో పాల్గొన్నారు.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, గొప్ప రాజ్యాంగ నిర్మాత, అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారిని అలాగే ఆయన అందించిన రిజర్వేషన్ ఫలాలు వల్లే ఈరోజు మనమందరం ఇంత స్వేచ్ఛగా ఉండగలుగుతున్నాం. అలాంటి మహనీయులను ఎల్లప్పుడూ జ్ఞప్తికి తెచ్చుకొని ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం మనందరికీ ఉంది అలాగే ఆయన అందించిన స్వేచ్ఛ ఫలాల ద్వారా మనందరం కలిసి స్ఫూర్తిదాయకంగా ఉండాలని మీ అందరికీ కూడా తెలియజేస్తున్నాము అని శాసనసభ్యులు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో కార్యకర్తలు అభిమానులు యువత పెద్ద ఎత్తున పాల్గొని జై భీమ్ అంటూ నినాదాలు చేస్తూ ఈ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

# భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గారి 135జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పిస్తున్నాను.,



**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి ఏప్రిల్14**

పేద, బడుగు బలహీనవర్గాల శ్రేయస్సు, దేశ అభివృద్ధి కోసం జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్. సమాజంలో అంటరానితనం నిర్మూలన, వివక్షపై అలుపెరుగని పోరాటం చేశారు.

భారత రాజ్యాంగం ద్వారా అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు కల్పించిన ఘనత ఆయనకే దక్కుతుంది.

ఏలూరు జిల్లా, టీ.నరసాపురం మండలం బంధం చర్ల గ్రామంలో దళితుల తలరాతలు మార్చిన ప్రపంచ మేధావి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి, 135వ జయంతి వేడుకలు సందర్భంగా, బంధంచర్ల గ్రామంలో, భీమ్ యూత్ ఆధ్వర్యంలో, బ్లడ్ డొనేషన్ కార్యక్రమం చేపట్టిన గ్రామస్తులు భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా దేశానికి వారు అందించిన సేవలను స్మరించుకుందాం.

# సాంప్రదాయ మత్స్యకారుల జీవనోపాధికి భంగం కలిగిస్తున్న మర బోట్లు.



**నెల్లూరు, ఏప్రిల్ 14, జనసముద్రం జిల్లాప్రతినిధి.**

తమిళనాడుకు చెందిన మర బోట్లు ఆంధ్ర సముద్ర జలాలలో అక్రమంగా ప్రవేశించి సాంప్రదాయ మత్స్యకారుల జీవనోపాధికి భంగం కలిగిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ సాంప్రదాయ మత్స్యకార కులాల సంక్షేమ సమాఖ్య పేర్కొంది. నగరంలోని స్థానిక ప్రెస్క్లబ్లో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా పాండిచ్చేరి కరైకల్ కు చెందిన 500 హార్స్ పవర్ కలిగి, స్టీల్ బాడీ ఉన్న పెద్ద బోట్లు చిన్న ఫైబర్ పడవలు వేటాడే జలాలలో వేట సాగిస్తూ వలలో తెంపి అక్రమ మత్స్య సంపదను దోసుకుంటున్నారని ఆరాపించారు. ఈ విషయమై ప్రశ్నించిన సాంప్రదాయ మత్స్యకారులపై మారనాయుధాలతో దాడి చేయడం వారికి పరిపాటిగా మారిందన్నారు. ఈ విషయమై మత్స్యకారులు ఎన్నో ఆందోళనలు చేసిన ఉపయోగం లేకుండా పోయిందన్నారు. ఈ క్రమంలో మత్స్యకారులు ప్రాణాలకు తెగించి 8 నెలల క్రితం కరైకల్ కు చెందిన 4 బోట్లు పట్టి జువ్వలదిన్నె హార్బర్లో గ్రామ కాపుల ఆధీనంలో ఉంచడం జరిగిందన్నారు. అయితే బోట్ల యజమానులు కాపులను ప్రలోభపెట్టి 3 బోట్లను తిరిగి తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు. ఈ విషయమై 164 గ్రామాల మత్స్యకారులు ఐక్యమత్యంతో ఆందోళన కొనసాగించడం జరిగిందని చెప్పారు. స్పందించిన ప్రభుత్వం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో 650 హెచ్పి కలిగిన స్టీల్ బాడీ బోట్లు కొనుగోలు చేసి మత్స్యకారులతో కూడిన కమిటీ నిరంతరం పెట్రోలింగ్ చేసే విధంగా నిర్ణయం తీసుకోవడం జరిగిందని తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. జువ్వలదిన్నె హార్బర్ మరియు పవర్ ప్లాంట్ నిర్మాణంలో భాగంగా మత్స్యకారులకు 40 శాతం ఉద్యోగాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 14 ఉప కులాలలో పట్టుపు కులానికి సంబంధించి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు నడికుడి అర్జున, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల ముత్యాలు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆవుల వాసు, నెల్లూరు జిల్లా అధ్యక్షులు వావిళ్ళ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గారి 135వ వ జయంతి సందర్భంగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘన నివాళులు



**జనసముద్రం ,ఏప్రిల్ 14**

శ్రీ సత్యసాయి జిల్లా, అమడగూరు మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకల సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్విగ్రహానికిఎమ్మార్పీఎస్, ఎంఈఎఫ్, మాలమహానాడు సంఘాల అధ్వర్యంలో పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఎంపీడీవో మల్లికార్జున రెడ్డి,యస్ఐ గోపాలకృష్ణ హాజరై డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో,ఎస్ఐ డాక్టర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా దేశానికి అపూర్వమైన సేవలు అందించారు.ఆయన రచించిన రాజ్యాంగం ప్రతి పౌరునికి సమాన హక్కులను కల్పించిందన్నారు.సమాజంలో ఉన్న అణచివేత,వివక్షలకు వ్యతిరేకంగా అంబేద్కర్ జీవితాంతం పోరాటం సాగించారన్నారు.ఆయన పోరాటం సామాజిక న్యాయం కోసం మార్గదర్శకంగా నిలిచిందని తెలిపారు.

విద్య, సమానత్వం, స్వాభిమానమే అంబేద్కర్ చూపిన మార్గమని,యువత ఆయన ఆలోచనలను ఆచరణలో పెట్టాలని ఎంపీడీఓ మల్లికార్జున రెడ్డి సూచించారు.

బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అంబేద్కర్ ఆశయాల ప్రతిబింబమని తెలిపారు.మహిళల సాధికారత, విద్యా అభివృద్ధి, సామాజిక సమానత్వం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం మనందరి బాధ్యత అని వీరు అన్నారు.మరియు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు యనమల. గంగులప్ప మాట్లాడుతూ సమాజంలో సమానత్వం, న్యాయం నెలకొల్పడానికి ప్రతి ఒక్కరూ ఆయన చూపిన మార్గాన్ని అనుసరించాలని పేర్కొన్నారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను మనమంతా ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. సమాజంలో అంటరానితనం కుల వివక్ష నిర్మూలనకు కృషిచేసిన ఆ మహనీయుని పోరాటాన్ని ప్రతి ఒక్కరు గుర్తుపెట్టుకోవాలని సూచించారు.అందరికీ సమాన హక్కులు సమానత్వం కోసం పోరాటం కొనసాగించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలు ఎనలేనివని పేర్కొన్నారు.ఈ సందర్భంగా తదితరులు అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, ఆయన సేవలను స్మరించుకున్నారు.

# సచివాలయం లో గ్రామసభ

## భారీగా హాజరైన గ్రామస్తులు



**మొగల్తూరు ఏప్రిల్ 14 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి**

పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం రామన్నపాలెం సచివాలయంలో మంగళవారం గ్రామసభను నిర్వహించారు, ఈ కార్యక్రమానికి రామన్నపాలెం పంచాయతీ ప్రత్యేక అధికారి మండల తాసిల్దార్ కి రాజ్ కిషోర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు, ఈ కార్యక్రమం ప్రారంభంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు, అనంతరం గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు, గ్రామ సభల ద్వారా ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకు కీలక వేదికలని పేర్కొన్నారు, గ్రామంలో త్రాగునీరు పారిశుద్ధ్యం రహదారులు విద్య ఆరోగ్య సదుపాయాలు మెరుగుదలకు ప్రజలు సహకరించాలని కోరారు, గ్రామస్తులు తమ సమస్యలను అధికారులు దృష్టికి తీసుకుని వచ్చారు, వాటిపై స్పందించిన అధికారులు సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో మాజీ గ్రామ సర్పంచ్ బందెల ఎలిసా, మాజీ ఉపసర్పంచ్ మేకలఆజా, జనసేన నాయకులు అయితం చిన్ని, గ్రామపంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్ బొడ్డు కృష్ణ ప్రసాద్ తదితరులు గ్రామస్తులు స్థానికులు ప్రజా ప్రతినిధులు పంచాయతీ సిబ్బంది మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

# శ్రీవారి శాశ్వత నిత్యాన్నదానానికి విరాళం.



**జన సముద్రం న్యూస్ ,ఏప్రిల్ 14**
**ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శాశ్వత నిత్యాన్నదాన పథకానికి మంగళవారం విజయవాడ వాస్తవ్యులు బుర్కే వెంకటేశ్వరులు రూ.1,01,116/- విరాళాన్ని ఆలయ కార్యాలయంలో జమ చేశారు. దేవస్థానం సూపర్నెంట్ ఐవి రామారావు దాతలను అభినందించి, స్వామివారి ప్రసాదాలను, నిత్యాన్నదాన బ్రాండ్ పత్రాన్ని అందజేశారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్



**జన సముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ సాతులూరు కుమార్ కారంపూడి నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల&కళాశాల సందర్శించి కళాశాల లో జరుగుతున్న అంబేద్కర్ జయంతి కార్యక్రమాలలో పాల్గొని పిల్లలతో కొద్దిసేపు అంబేద్కర్ యొక్క గొప్పతనాన్ని తెలియజేసి సమాజంలో సమానత్వం కోసం అంబేద్కర్ గారు చేసినటువంటి కృషిని పిల్లలకి తెలియజేయడం జరిగింది

ఈ సందర్భంగా మధ్యాహ్నం భోజనం పిల్లలతో కలిసి చేయడం చాలా సంతోషంగా ఉంది ఎందుకంటే నేను కూడా వీళ్ళలాగే ఒకప్పుడు ఇలా చదువుకున్నవాడని పేద కుటుంబం నుంచి వచ్చిన వాడిని అని చెప్పి క్యాంపస్ అంత కలియతిరిగి ఉన్న వసతుల గురించి అలాగే కూటమి ప్రభుత్వం పేదలకు కల్పిస్తున్నటువంటి అవకాశాలని తెలియజేయడం జరిగింది ఈ సందర్భంలో కళాశాల ప్రిన్సిపాల్ దావులూరి జాన్ పాల్ చాలా బాగా స్కూల్ ని నడిపిస్తున్నారు భోజనం చాలా బాగా ఉంది మెనూ పాటిస్తున్నారు మరి ముఖ్యంగా క్యాంపస్ చాలా శుభ్రంగా ఉంచారు, పేద పిల్లలకి మనం మంచి చేయడం ఆ దేవుడు ఇచ్చిన వరం దీనిలో భాగంగా నేను ఈ పిల్లకి మంచి చేయడం ముందు ఉంటాను అని ప్రిన్సిపాల్ కి డైరెక్టర్ మాట ఇవ్వడం జరిగింది

ఈ యొక్క కార్యక్రమంలో, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు పాలెపోగు ముత్తయ్య , కోటా రాంబాబు సీనియర్ టిడిపి నాయకులు, కాలువ పేరయ్య మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షులు, దారి వేముల దాసు సీనియర్ టిడిపి నాయకులు, జనసేన బాబు పలుచూరి కృపారావు మరియు కూటమి నాయకులు కళాశాల సిబ్బంది ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# డాక్టర్ నారపల్లి శివప్రసాద్ మాజీ ఎం.పీ, గారి జ్ఞాపకార్థం అనే అవార్డులు ప్రధానం కళా రత్న, కళాశ్రీ, పంతగాని నరసింహ ప్రసాద్ చేతుల మీదుగా



**రైల్వే కోడూరు జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 14**

ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం పెద్ద ఓరంపాడు గ్రామపంచాయతీ పాపిరెడ్డి పల్లె సమీపంలోని అప్పారావు సర్కిల్ కాశీనగరం జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు చిత్తూరు జిల్లా కేంద్రం చిత్తూరు మాజీ ఎం.పీ, కీర్తిశేషులు నారపల్లి శివప్రసాద్ జ్ఞాపకార్థం వారి అల్లుడు ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ సాంస్కృతిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్ ఏప్రిల్ 14న అనగా డాక్టర్ భీమ్ రావ్ రాంజీ అంబేద్కర్ జయంతి సందర్భంగా

మామ జ్ఞాపకార్థం మామ గారి జ్ఞాపకాలు రాష్ట్రవ్యాప్తంగా గుర్తు ఉండేలా రాష్ట్రవ్యాప్తంగా పాలు రకాల సేవా కార్యక్రమాలు చేస్తున్న వారికి జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ సేవా పురస్కార అవార్డులు, స్వామి వివేకానంద నేషనల్ సేవా పురస్కార అవార్డులు, మదర్ తెరిసా సేవా పురస్కార అవార్డులు, మహాత్మా గాంధీ నేషనల్ సేవా పురస్కార్ అవార్డులు రాష్ట్రవ్యాప్తంగా అవార్డుల కు ఎంపిక కాబడిన వారందరికీ టిడిపి సాంస్కృతిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్ చేతుల మీదుగా ప్రధానం చేసి దృశ్యాలువాతో సన్మానించి వారి మామ జ్ఞాపకాలను రాష్ట్రవ్యాప్తంగా అవార్డుల రూపంలో విస్తరింపజేసి దాదాపు 45 మందికి పైబడి అవార్డులు ప్రధానం చేసినట్లు జీవనజ్యోతి ఆనంద నిలయం బృందం ప్రత్యేకంగా తెలిపారు ప్రథమంగా చీఫ్ గెస్ట్ , డోనర్ , టిడిపి సాంస్కృతిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు కళ శ్రీ, కళ రత్న, పంతగాని నరసింహా ప్రసాద్ గారికి జీవనజ్యోతి ఆనంద నిలయం గొప్ప స్వాగతం పలుకారు, మొదటగా మహిళా శక్తి ఆర్గనైజేషన్ చైర్మన్ ఎదల అరుణారెడ్డి వారు మొదటి అవార్డు వారిని గురించి తర్వాత 41 మందికి అవార్డును ప్రధానం చేసినట్లు జీవనజ్యోతి ఆనంద నిలయం బృందం తెలిపారు.

# డా.బి.ఆర్.అంబేద్కర్ జీవితం స్ఫూర్తిదాయకం.. ఎమ్మెల్యే మద్దిపాటి.





**జనసముద్రం న్యూస్**
**ఏలూరు జిల్లా ఏప్రిల్ 14 ద్వారకాతిరుమల.**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు అన్నారు.

ప్రపంచ గొప్ప మేధావులలో ఒకరిగా, ప్రపంచానికే స్ఫూర్తిప్రదాతగా నిలిచిన అంబేద్కర్ భారతీయునిగా జన్మించడం భారతీయులు చేసుకున్న అదృష్టమన్నారు .డా.బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని ద్వారకాతిరుమల అంబేద్కర్ సెంటర్లో మంగళవారం అంబేద్కర్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముందుగా పంగిడిగూడెం నుంచి ద్వారకాతిరుమలకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పంచాయితీ పార్కులో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

ఎమ్మెల్యే మాట్లాడుతూ...భారతదేశానికి ప్రజాస్వామ్య వ్యవస్థను అందించి, ప్రతి పౌరునికి సమాన హక్కులు కల్పించే రాజ్యాంగాన్ని రచించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని స్మరించుకోవడం ప్రతి భారతీయుడి కర్తవ్యమని సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం పోరాడిన అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ నిర్మించిన రాజ్యాంగం దేశానికి మార్గదర్శిగా నిలిచి, సమానత్వం, స్వేచ్ఛ, సోదరభావం వంటి విలువలను ప్రజలలో నాటిందని ఆయన పేర్కొన్నారు. నేటి తరం యువత అంబేద్కర్ గారి జీవితం నుండి ప్రేరణ పొందుతూ, విద్య, శ్రమ, నియమ నిష్ఠలతో ముందుకు సాగాలని సూచించారు. అలాగే, సమాజంలో ఉన్న అసమానతలను తొలగించడంలో అంబేద్కర్ సిద్ధాంతాలు ఎంతో ప్రాముఖ్యత కలిగినవని, ప్రతి ఒక్కరూ వాటిని పాటించడం ద్వారా సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని వివరించారు.ప్రజలకు రాజ్యాంగం పట్ల అవగాహనపై మన రాజ్యాంగాన్ని మనం కాపాడుకునే శక్తివంతమైన చైతన్యం అందించే దిశగా రాబోయే తరానికి ఈ నవ సమాజ నిర్మాణంలో భాగంగా అందరం కూడా భాగస్వాములు కావాలని, అన్ని వర్గాలకు అభివృద్ధి ఫలాలు అందేవిధంగా కూటమి ప్రభుత్వం ఎప్పుడూ కృషి చేస్తుంది" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలో కూటమి నాయకులు ,కార్యకర్తలు, జై భీమ్ సేవ సంఘ నాయకులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నోరు అదుపులో పెట్టుకోకపోతే ఖబడ్దార్ వైసీపీ నేతలకు కపిరా రేవతి ఘాటు హెచ్చరిక



- మంత్రి నారాయణ పై అసత్య విమర్శలు సిగ్గుచేటు: వైసీపీ నేతలపై కపిరా రేవతి నిప్పులు
- మొక్కల పెంపకంలో రాజకీయం ఏంటి? చెట్టు ప్రతి వీధికి తల్లి వంటిది.
- ప్రజాధనాన్ని చెట్లు, సమాధులపై పేర్లకు వాడింది మీరు కాదా? టీడీపీ సూటి ప్రశ్న.
- అభివృద్ధిపై అవగాహన లేని వారే విమర్శలు చేస్తున్నారు: నెల్లూరు సిటీ మహిళా అధ్యక్షురాలు.
- నెల్లూరును స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దుతుంటే ఓర్వలేకనే అబండాలు

**నెల్లూరు, ఏప్రిల్ 14, జన సముద్రం జిల్లా ప్రతినిధి.**

నెల్లూరు నగర అభివృద్ధిపై కనీస అవగాహన లేని వైసీపీ నేతలు కాకాణి గోవర్ధన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి వంటి మంత్రి పొంగూరు నారాయణ పై అసత్య విమర్శలు చేయడం సిగ్గుచేటని నెల్లూరు సిటీ మహిళా అధ్యక్షురాలు కప్పిర రేవతి తీవ్రంగా ధ్వజమెత్తారు. గత మూడు నెలలుగా మౌనంగా ఉండి, ఇప్పుడు బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు.

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రజాధనాన్ని కేవలం చెట్ల మీద, చివరకు సమాధుల మీద జగన్ మోహన్ రెడ్డి పేరు రాసుకోవడానికి, టిడ్కో ఇళ్లకు పార్టీ రంగులు వేయడానికి దుర్వినియోగం చేసిన చరిత్ర మీది కాదా అని ఆమె నిలదీశారు. నారాయణ మంత్రిగా ఉన్నప్పుడే నెల్లూరును స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దేందుకు పార్కులు, రోడ్లు, మోడ్రన్ స్కూల్స్ కోసం పక్కాగా నిధులు కేటాయించారని గుర్తు చేశారు.

ఒక్కో చెట్టుకు రూ. 12,000 ఖర్చు అవుతోందని విమర్శించే వారు, ఒక మొక్క నాటి, దానిని సంరక్షించడానికి దాదాపు 3,918 ఖర్చవుతుందని, జి.ఎస్.టి మినహాయిస్తే కాంట్రాక్టరుకు సుమారు 3,700 వరకు అందుతుందని పేర్కొన్నారు. ఈ నిధులను కేవలం మొక్క కొనడానికే కాకుండా, జె.సి.బి తో గుంతలు తీయడం, నాణ్యమైన మట్టి మరియు ఎరువులు వేయడం, ట్రీ గార్డులు ఏర్పాటు చేయడం మరియు కూలీల ఖర్చుల కోసం వినియోగిస్తున్నట్లు స్పష్టం చేశారు. నెల్లూరును పచ్చని నగరంగా మార్చే లక్ష్యంతో, శాస్త్రీయ పద్ధతిలో ఈ పనులు జరుగుతున్నాయన్నారు. తల్లి ఇంటికి ఎంత ముఖ్యమో, చెట్టు ప్రతి వీధికి అంత ముఖ్యం అని, ఆక్సిజన్ ఇచ్చే చెట్లను పెంచుతుంటే ఓర్వలేక రాజకీయం చేస్తున్నారని ధ్వజమెత్తారు.

పినాకిని పార్కుకు రాజవైభవం తెచ్చిన ఘనత నారాయణ దేనని టీడీపీ శ్రేణులు పేర్కొన్నాయి. ఆయన తన సొంత నిధులతో పేద విద్యార్థులను చదివిస్తూ, ఉచిత వైద్యం, ఇంటింటికీ కంటి మరియు దంత వైద్యం, గర్భిణీలకు మాతా శిశు సంరక్షణ పథకం వంటి ఎన్నో సేవలు చేస్తున్నారని తెలిపారు. గతంలో అనిల్ కుమార్ యాదవ్ హయాంలో మార్కెట్ అంగళ్లను అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మార్చారని, కానీ నారాయణ బాధితులకు అండగా నిలిచి అంగళ్లు కేటాయించారని వెల్లడించారు.

చంద్రబాబు ఆశీస్సులతో రాజధానిని, నెల్లూరును అభివృద్ధి పథంలో నడిపిస్తున్న నారాయణ ని విమర్శించే స్థాయి కాకాణికి, చంద్రశేఖర్ రెడ్డికి లేదన్నారు. నోటికొచ్చినట్లు మాట్లాడుతున్న రోజా తన పద్ధతి మార్చుకోవాలని, మహిళలను విమర్శిస్తే సహించేది లేదని హెచ్చరించారు. మగాడివి అయితే చర్చకు రావాలంటూ సవాల్ విసిరిన కాకాణి తీరును తప్పుపడుతూ, ఇకనైనా ఒళ్ళు దగ్గర పెట్టుకుని ప్రవర్తించాలని ఘాటుగా హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో కావేరి, ఉష, అరవ భాగ్య, ప్రసన్న భవాని, అరవ శాంతి, శ్రావణి, పి. మేరీ, అరవ లాజర్, ఇట్టా సిద్దయ్య, నవీన్ మరియు రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పాతికేళ్ల కల నెరవేరిన వేళ

- ముదివర్తిలో 63 మంది ఎస్సీలకు ఇళ్ల పట్టాల పంపిణీ
- ఎమ్మెల్యే ప్రశాంతమ్మ చొరవతో ఎట్టకేలకు పట్టాలు
- హాజరైన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతమ్మ, పార్టీ జిల్లా అధ్యక్షులు బీద రవిచంద్ర
- అంబేద్కర్ జయంతి నాడు జై భీమ్ నగర్ గా నామకరణం
- సీఎం చంద్రబాబుకు, ప్రశాంతమ్మకు ధన్యవాదాలు తెలిపిన ప్రజలు





**నెల్లూరు, ఏప్రిల్ 14, జనసముద్రం జిల్లా ప్రతినిధి**

విడవలూరు మండలం ముదివర్తి గ్రామ వాసుల పాతికేళ్ల నిరీక్షణకు తెరపడింది. కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి చొరవ, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహాయ సహకారాలతో 63 నిరుపేద ఎస్సీ కుటుంబాలు ఇళ్ల పట్టాలు పొందారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న ప్రాంతానికి జై భీమ్ నగర్ గా నామకరణం చేయగా స్థానికంగా హర్షాతిరేకాలు వ్యక్తం అయ్యాయి. మంగళవారం పేదల ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనేందుకు ముదివర్తి గ్రామానికి విచ్చేసిన నెల్లూరు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ, టిడిపి పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షులు బీదా రవిచంద్ర, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కు స్థానిక టిడిపి మరియు కూటమి పార్టీల నాయకులు ఘనస్వాగతం పలికారు. సభాస్థలికి చేరుకొని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని సభా వేదికపై ఏర్పాటు చేసిన అంబేద్కర్ గారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం ముదివర్తి గ్రామానికి చెందిన 63 మంది లబ్ధిదారులకు ఇంటి పట్టాలు పంపిణి చేశారు.

ఈ సందర్భంగా కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ 2004 నుండి పాలకులు మారినా పరిష్కారం కాని నివాస స్థలాల సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక చొరవ తీసుకుని పరిష్కరించారని తెలిపారు. ప్రతి పేదవాడికి సొంతిల్లు ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, ఇప్పుడు పట్టాలు రాని వారు ఆందోళన చెందవద్దని, అర్హులైన ప్రతి ఒక్కరికి త్వరలోనే పట్టాలు మంజూరయ్యేలా కృషి చేస్తానన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా పట్టాలను పంపిణీ చేయడం సంతోషంగా ఉందని, ఈ కాలనీకి 'జై భీమ్ నగర్ అని పేరు పెట్టి పేదలకు అంకితం చేస్తున్నామని ప్రకటించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చాక ముదివర్తి గ్రామంలో చేసిన సాగు కాలువల పూడికతీత, పెన్నా నది పొర్లు కట్టల మరమ్మత్తులు, సింగిల్ ఫేస్ విద్యుత్ లైన్లను త్రీ-ఫేస్‌గా అప్‌గ్రేడేషన్ తదితర అభివృద్ధి పనుల పురోగతిని వివరించారు. 22 నెలల కూటమి పాలనలో 2 కోట్ల 29 లక్షల 75 వేల రూపాయలతో ముదివర్తి గ్రామంలో చేసిన అభివృద్ధి పనుల వివరాలను ఆమె శాఖల వారీగా వివరించారు. సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లలో అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి తెలిపారు.

అనంతరం ఎమ్మెల్సీ బీద రవిచంద్ర మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు కలెక్టర్ తో, స్థానిక తహసీల్దారు మరియు అధికారులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ, క్షేత్రస్థాయిలోని అడ్డంకులను తొలగించి 63 మందికి పట్టాలు అందజేయడంలో కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. అభివృద్ధికి చిరునామాగా మారిన వేమిరెడ్డి దంపతులు ప్రభుత్వ నిధులతోనే కాకుండా తమ విపిఆర్ ఫౌండేషన్ ద్వారా నిరంతర సేవా కార్యక్రమాలు చేస్తున్నారని, ఇది వారి సేవాతత్పరతకు నిదర్శనమని కొనియాడారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గార్ల ప్రత్యేక చొరవ ఫలితంగానే ఏళ్ళ తరబడి అపరిష్కృతంగా ఉన్న పట్టాల పంపిణి సమస్యకు పరిష్కారం దొరికిందనన్నారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతి రోజే జై భీమ్ నగర్ ఏర్పాటు చేసుకుని పట్టాలు అందుకోవడం లబ్ధిదారులకు గొప్ప కానుకగా అభివర్ణించారు.

# సమ సమాజాన్ని నిర్మించాలని కలలు కన్న అంబేద్కర్





**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా,**
**నర్సరావుపేట, ఏప్రిల్ 14;**

తీవ్ర వివక్ష, అసమానతలను ఎదొర్కొని ఉన్నత చదువులు చదివి ప్రపంచమేధావిగా ఎదిగిన మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ అన్నారు. మంగళవారం నాడు ఆమె డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి పురస్కరించుకొని నరసరావుపేట లోని అంబేద్కర్ విగ్రహానికి సిపిఐ పల్నాడు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

అనంతరం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ.. సాంఘిక, ఆర్థిక, రాజకీయ అసమానతలు లేని సమ సమాజాన్ని నిర్మించాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కలలు కన్నారని ప్రజలందరూ ఉన్నత చదువులు చదివి జ్ఞానం సంపాదించడం ద్వారా ఈ దేశం అభివృద్ధి చెందుతుందని, బడుగు బలహీన వర్గాలకు, మహిళలకు న్యాయం జరగాలంటే అన్ని రంగాలలో దళితులకు, బలహీన వర్గాలకు, మహిళలకు రిజర్వేషన్లు అవసరమని భావించారని, అందరికీ ఓటు కల్పించడం, ప్రజాస్వామ్య పరిపాలనలో అందరూ భాగస్వామ్యం అవ్వాలని భారత రాజ్యాంగంలో అనేక హక్కులు పొందుపరిచారని అన్నారు. నేటి పాలకులు రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసి మనువాదాన్ని ప్రవేశ పెట్టడానికి కుట్రలు చేస్తున్నారని, ప్రజాస్వామ్య వాదులు లౌకిక శక్తులు యావత్ దేశ ప్రజలందరూ భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవడానికి ఐక్యంగా కృషి చేయాలని అన్నారు. గతంలో రాజ్యాంగ సవరణ ద్వారా సిక్కులను బౌద్ధులను రిజర్వేషన్లకు అర్హులుగా చేర్చడం జరిగిందని, కానీ ఇటీవల సుప్రీంకోర్టు దళిత క్రైస్తవులను రిజర్వేషన్ పొందటానికి అర్హత లేదని తీర్పు చెప్పడం అన్యాయమని, రాజ్యాంగాన్ని సవరణలు చేసి దళిత క్రైస్తవులకు ఎస్సీ రిజర్వేషన్ వర్తించే విధంగా చేయాలని అన్నారు. ఇటీవల కాలంలో దేశంలో దళితులు, క్రైస్తవులు, ముస్లింలపై దాడులు, అత్యాచారాలు పెరిగిపోయాయని తక్షణమే వాటిని నివారించడానికి చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. మన రాష్ట్రంలో కూడా డిప్యూటీ స్పీకర్ గా ఉన్న రఘురామకృష్ణమరాజు

రాజకీయాలకు అతీతంగా రాజ్యాంగాన్ని అమలు చేస్తామని, దేశ సార్వభౌమాత్వాన్ని కాపాడతామని ప్రమాణం చేసి ఇప్పుడు వివిధ కులాలు మతాల మధ్య చిచ్చు పెట్టి, వివక్షతను చూపిస్తున్నారని ఓట్ల రాజకీయమే దీనికి ప్రధాన కారణమని అన్నారు. రాజకీయాలు చేయదలచుకుంటే డిప్యూటీ స్పీకర్ పదవికి రాజీనామా చేయాలని ఆమె డిమాండ్ చేశారు. క్రైస్తవ చర్చీలకు అనుమతులు ఉన్నాయో లేదో నోటీసులు జారీ చేయటం రాజ్యాంగాన్ని ఉల్లంఘించడమేనని, ఏ మతం వారైనా మత ప్రచారం చేసుకోవచ్చని, మతం అనేది వ్యక్తిగతం అని ఎవరిష్టం వచ్చినవారు ఆ మతాన్ని ఆచరించవచ్చని రాజ్యాంగంలో స్పష్టంగా చెప్పడం జరిగిందని అన్నారు.

ఎప్పటికైనా కులమత ఘర్షణలు పెరగకుండా మతసామరస్యాన్ని పెంపొందించాలని అన్నారు.

ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఉదాసీన వైఖరి అవలంబిస్తే భవిష్యత్తులో మానవుల మధ్య మారణ హోమం జరిగే అవకాశం ఉందని తక్షణమే మత ఘర్షణలు రెచ్చగొట్టే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్, సహాయ కార్యదర్శులు షేక్ హుస్సేన్, కాసా రాంబాబు, వినుకొండ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఉలవలపూడి రాము, గురజాల నియోజకవర్గ కార్యదర్శి మందపాటి రమణా రెడ్డి, ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షులు కొమెర వెంకటరావు, నరసరావుపేట నియోజకవర్గ కార్యదర్శి చక్రవరం సత్యనారాయణ రాజు, చిలకలూరిపేట నియోజకవర్గ కార్యదర్శి తాళ్లూరు బాబురావు, మహిళా సంఘం జిల్లా నాయకురాలు చెరుకుపల్లి నిర్మల, ఏ ఐ వై ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు యం.సుబ్బారావు షేక్ సుభాని, ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి బైరా పట్నం రామకృష్ణ, సత్తెనపల్లి నియోజకవర్గ కార్యదర్శి ముసునూరి రమేష్ బాబు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మేకపోతుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కుందుర్పి లో నీటి సమస్య కటకట.

- జటిలంగా మారిన నీటి ఎద్దడి...
- నీటి దాహార్తి తీర్చుకోవడానికి నానా ఇబ్బందులు.
- వేసవి దృష్టిలో ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలి.
- నీరు విడువకపోతే ఎంపీడీవో కార్యాలయం ముట్టడి చేస్తామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.

**కుందుర్పి, ఏప్రిల్ 14,జన సముద్రం న్యూస్ :**

మండల పరిధిలోని జంబుగుంపల గ్రామంలో తాగునీటి ఎద్దడిని నానాటికి జటిలంగా మారిందని ఆ గ్రామస్తులు ,మహిళలు పేర్కొన్నారు. సోమవారం ఆ గ్రామంలో నెలకొన్న నీటి సమస్య పైన ఆ గ్రామస్తులు పలువురు విలేకరులుకు సమాచారం చేరవేశారు. తమ గ్రామంలో వేసవికాలం దృష్ట్యా భూగర్భ జలాలు పంచాయతీ వేయించిన బోరు బావులలో జలమట్టం నానాటికి అడుగంటి పోవడం జరుగుతుంది. జనాలకు తాగునీటి సమస్య

వర్ణనతీతంగా నెలకొందని పలువురు మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. ఆ గ్రామంలో నీటి దాహార్తిని తీర్చుకోవడానికి తీవ్ర ఇక్కట్లు పడుతున్నామని గ్రామస్తులు తెలిపారు. అసలే వేసవికాలం భానుడు విశ్వరూపం ప్రతాపానికి ప్రజలకు గొంతు ఎండుకు వస్తున్న కాస్త గుక్కెడు నీరు ఇవ్వరా అని అధికారులను, ప్రజా ప్రతినిధులను కొంతమంది ఆ గ్రామ వాసులు సూటిగా ప్రశ్నించారు. పంచాయితీ కుళాయిల వద్ద అరకొరగా వస్తున్న నీటితో దాహంను తీర్చుకోవడానికి మహిళలు వరస సంఖ్యలో వందల సంఖ్యలో బిందెలు ఒకటి వెనుక మరికొటి ఖాళీ బిందెలు పెట్టి గంటల తరబడి పని పాటు విడిచి వేచి ఉండాల్సిన దుస్థితి నెలకొందని మహిళల్లో ఆందోళన వ్యక్తం చేశారు. తద్వారా కొళాయి వద్ద మహిళలు వరుసల సంఖ్యలో వందల సంఖ్యలో నీటిని పట్టుకోవడానికి బిందెలను పెట్టి వేచి ఉన్నారు. అధికారులు తాత్కాలికంగా వాటర్ ట్యాంకుల ద్వారా నీటి సరఫరా చేసేలా, లేదా గ్రామంలో నూతన బోరు బావులను ప్రవహించేలా, ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టి తాగునీటి సమస్య పరిష్కరించాలని ఆ గ్రామస్తులు కోరారు. తాము టీకారులను ప్రజాప్రతినిధులను తాగునీరు సరఫరా,



గ్రామాల్లో పరిశుభ్రత, అత్రివేలలో వీధి దీపాలు వెలిగిన సమస్యలను తప్ప, వేరే సమస్యలు అడగడం లేదన్నారు. జనుల సేదు తీరడానికి నీటి సరఫరా చేయని పక్షంలో ఆగ్రామస్తుల ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయంను వారం రోజుల్లోగా ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తాగునీటి సమస్య పరిష్కారాన్ని చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆ గ్రామ మహిళలు గ్రామస్తులు కోరారు.

# అపిలేపల్లి గ్రామాభివృద్ధికి అంకిత భావంతో కృషి

- ఒకే కుటుంబంలో ఐదు మంది ప్రజాప్రతినిధులుగా పాలనను కొన సాగింపు.
- ఐదు తరాలుగా ప్రజాసేవే పరమావధిగా భావించి.
- అఫిలేపల్లి అభివృద్ధికి అంకితమైన ఆ కుటుంబం.
- ఆగ్రామ ప్రధమ పౌరురాలుకు ఘన సన్మానం.
- నిబద్ధత, మచ్చలేని నాయకత్వానికి వీరు ప్రతిరూపం.
- మాజీ కోఆప్షన్ సభ్యుడు, అతావుల్లా .
- మండల అభివృద్ధికి కృషి.
- ఆ గ్రామ పంచాయతీ ప్రజలుకు నా, మా ప్రత్యేక కృతజ్ఞతలు...





**కుందుర్పి, ఏప్రిల్ జనసముద్రం న్యూస్;**

మండల పరిధిలోని అపిలేపల్లె గ్రామావృద్ధికి వైసీపీ మద్దతు దారులుగా గ్రామ సర్పంచ్ హసీనాబీ గత ఎన్నికల్లో ప్రజల చేత గెలు పొంది, ఆ గ్రామ అభివృద్ధికీ శక్తి వంచన లేకుండా ఐదేళ్లపాటు ప్రజాసేవే పరమావధిగా నిబద్ధతతో అంకితభావంతో పనిచేసారు. ఇటవలే వైసిపి మద్దతుతో గెలిచిన సర్పంచ్ కుందుర్పి మండల అధ్యక్షురాలు కమలమ్మ ధుశాలువ కప్పి ,పూల మాలలు వేసి ఘనంగా సత్కరించారు. 2026 ఏప్రిల్ 2న గ్రామ పంచాయతీల సర్పంచుల పదవీకాలం చివరి రోజుగా ముగిసింది. ప్రస్తుతం ప్రత్యేక అధికారుల పాలన వచ్చింది .ఒకే కుటుంబంలో తొలి సర్పంచ్గా స్వతంత్రం అనంతరం అంగడి, ఫీరు సాబ్ పనిచేశారు. ఇతని కుమారుడు అంగడి, ఊస్సేన్ పీరా, ఇతని కుమారుడు, ఎం వినాయతుల్లా, పంచాయతీ సభ్యులుగా పనిచేసారు. అనంతరం ఇతని తమ్ముడు, సర్పంచ్ అసీనబి భర్త అతావుల్లా మండల కో ఆప్షన్ సభ్యుడుగా చివరిగా పనిచేశారు. ఇతని సతీమణి ప్రస్తుతం తాజా మాజీ గ్రామ సర్పంచ్ గా హసీనాబీ ఆ గ్రామ సర్పంచ్ గా పనిచేశారు. వీరందురు ఒకే కుటుంబం నేపథ్యంలోకి వెళితే ఇలా. స్వాతంత్రం తరువాత 1954 ఎన్నికలు జరిగాయి అప్పట్లో. ఎన్నికల పోటీ బరిలో నిలిచిన అభ్యర్థులకు ఓటర్ పౌరులు చేతులెత్తే విధానంలో గ్రామ సర్పంచ్గా తొలి సర్పంచ్గా పీరుసాబ్ గెలపొందారు. 1982 వరకు వీరి కుమారుడు ప్రత్యక్ష బ్యాలెట్ ఎన్నికలను ప్రజల చేత ఓటులుతో వుస్సేన్ పీరా గెలిచి గ్రామ అభివృద్ధికి అనేక సేవలు చేరవేశారు. ఇతను పెద్ద కుమారుడు వినయతుల్లా ఆ గ్రామపంచాయతీ వార్డు సభ్యులు ,మాజీ డిలరుగాను ప్రజలుకు సేవలును అందించారు.

1985-86లో బండమీద పల్లి సహకార సంఘం కార్యాలయంలో ఉసేన్ పీరా డైరెక్టర్ గా ఎన్నికై సేవలు చేరవేశారు రైతులుకు. 2001- 06 మండల పరిషత్ కార్యాలయంలో మండల కోసం సభ్యుడిగా ఎన్నికలో యం, అతావుల్లా మండల కోరప్షన్ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎంపికై మండలా అభివృద్ధికి కృషిచేశారు. 2021-06 ఏప్రిల్ 2 వరకు సర్పంచ్ గా అసినబి గెలుపొంది గ్రామాభివృద్ధికి విశేష కృషి చేశారు. కానీ వీరు కుటుంబం నైతిక విలువలకు కానీ ,అవినీతి రహిత పాలనకు ప్రతిరూపంగా నిలిచారు అనడం సందేహం లేదు. సర్పంచ్ భర్త అతావుల్లా యన్,జీవోలతో కలిసి ఐదు స్వచ్ఛంద సంస్థలచే రూ, ఐదు కోట్లతో అభివృద్ధిని కోసం విశేష కృషి చేశారు. ఇతను సిసిడి, నాబార్డ్ ,ఎకాలజీ ,బర్డ్స్, కార్ ఆఫ్ ప్రాజెక్ట్ ,కరువు నివారణ, సిస్థిర వ్యవసాయం, కుసుమగిరి ,ఎన్ పి ఎం, ఫారం పండ్లు, చెక్ డ్యాములు, చెక్పోస్ట్ తదితర సంస్థలులో పనులలో భాగస్వాములు అయి పనిచేశారు. మాజీ కోఆప్షన్ సభ్యుడు అతావుల్లా ఆనాటి కంబదూరు వాసి స్వతంత్ర సమరయోధులు ఇ, ఇండియ ఓబయ్య అడుగుజాడల్లో పయనించాలని లక్ష్యంతో సంకల్పించారు. తద్వారా ఆయన ఆదర్శంగా స్ఫూర్తిగా తీసుకుని రాజకీయ రంగంలో రాజకీయ అరంగేట్రం చేశానని తెలిపారు. కళ్యాణదుర్గం డిగ్రీ కళాశాలలో విద్యాభ్యాసం చేసే రోజులలోనే తాను కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థ అయిన ఎన్, ఎస్ ,ఎస్, జాతీయ సేవా సంఘంలో విద్యార్థి దశలోనే పని చేశాననీ పేర్కొన్నారు. ఏది ఏమైనా మా గ్రామాభివృద్ధి పాటు మండల అభివృద్ధికి పరచడానికి లక్ష్యంగా పెట్టుకొని ప్రజాసేవకే పరిమితం అయేలా ముందుకు పయ నిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. తమ కుటుంబాన్ని ఆ గ్రామ అభివృద్ధికి సహకరించిన ప్రజలందరికీ మా ప్రత్యేక ధన్యవాదాలును వారు తెలిపారు .

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు





**జనసముద్రం న్యూస్ ఏప్రిల్14 .**

పుల్లలచెరువు మండల కేంద్రమైన పుల్లలచెరువు లోని ఆర్టీసీ బస్టాండ్ సెంటర్లో లోని బి ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు. అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి ఎస్సై సాంబశివరావు టిడిపి మండల కన్వీనర్ పోట్ల గోవిందు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు రాములు, వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ దోమకాల వెంకటేశ్వర్లు, పలువురు నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఎస్సై సాంబశివరావు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశానికి సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ అనే విలువలను అందించిన మహానుభావుడని, పేద, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం జీవితాంతం పోరాడిన గొప్ప నాయకుడని, సమాజంలో ఉన్న అంటరానితనం, వివక్ష, అసమానతలను నిర్మూలించేందుకు ఆయన చేసిన కృషి అపారమైనది అన్నారు. మండల పరిషత్ ఉపాధ్యక్షులు లింగంగుంట్ల రాములు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరుడికి సమాన హక్కులు, అవకాశాలు కల్పించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. విద్య, సామాజిక న్యాయం, హక్కులు సాధనలో యువత అంబేద్కర్ మార్గాన్ని అనుసరించాలన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో సహజ సేవలో ముందుకు సాగాలన్నారు. టిడిపి మండల కన్వీనర్ పోట్ల గోవిందు, సర్పంచ్ బడిపాటి ఓబులు, వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ దోమకాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భారతదేశానికి సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ అనే విలువలను అందించిన మహానుభావుడని, పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి కోసం జీవితాంతం పోరాడిన గొప్ప నాయకుడని, భారత రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరుడికి సమాన హక్కులు, అవకాశాలను కల్పించిన ఘనత అంబేద్కర్ దేనని, విద్య, సామాజిక న్యాయం, హక్కులు సాధనలోయువత అంబేద్కర్ మార్గాన్ని అనుసరించాలన్నారు అంబేద్కర్ స్ఫూర్తితో సహజ సేవలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎస్సై సాంబశివరావు, టిడిపి మండల కన్వీనర్ పోట్ల గోవిందు, వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ ధోమకాల వెంకటేశ్వర్లు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు లింగంగుంట్ల రాములు, టిడిపి మాజీ కన్వీనర్ పయ్యావుల ప్రసాద్, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు కే జానకి రఘు, జనసేన నాయకులు ఆర్మీ బుజ్జి, నాయుడుపాలెం ఎంపీటీసీ వెంగయ్య, సర్పంచ్ ఓబులేష్, దూదేకుల కాసిం, టిడిపి నాయకులు బాసరయ్య, ఉప్పల హనుమంతు, కే ఇదే మ్మ, ఉప సర్పంచ్ వెలిశల వెంకటయ్య, వెలిశల ఏడుకొండలు, అంబేద్కర్ యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ద్వారకాతిరుమల భీమ్ సేవా సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు.





**జనసముద్రం న్యూస్**
**ఏలూరు జిల్లా ఏప్రిల్ 14 ద్వారకాతిరుమల.**

ద్వారకాతిరుమలలో జై భీమ్ సేవా సంఘం సభ్యుల ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ గ్రామ పంచాయతీ సర్పంచ్ కుంటం స్వర్ణలత ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

అంబేద్కర్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కేక్ కటింగ్ చేసి అందరికీ పంచిపెట్టారు. అనంతరం రాజ్యాంగ విలువలు, సామాజిక న్యాయం, సమానత్వం, విద్య ప్రాధాన్యతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. సర్పంచ్ కుంటం స్వర్ణలత మాట్లాడుతూ... అంబేద్కర్ ఆశయాలు ప్రతి ఒక్కరికీ ప్రేరణగా నిలుస్తాయని, సమాజంలో సమానత్వం నెలకొల్పడంలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. యువత ఆయన చూపిన మార్గంలో నడుచుకుంటూ విద్యతో ముందుకు రావాలని సూచించారు.

**అనంతరం జై భీమ్ సేవా సంఘం సభ్యులు మాట్లాడుతూ,**
అంబేద్కర్ జయంతి సందర్భంగా సేవా కార్యక్రమాలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా సమాజంలో చైతన్యం పెంపొందించడం తమ లక్ష్యమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో అధ్యక్షులు తాడేపల్లి రమేష్, వైస్ ప్రెసిడెంట్ పొంగులేటి నాగేశ్వరరావు, సెక్రెటరీ లక్ష్మణరావు ,జాయింట్ సెక్రెటరీ రాములు , కోశాధికారి శీను సభ్యులు బొబ్బడి సుబ్బారావు, పెనుమాల శ్రీను, మానుకొండ రామకృష్ణ , హరిబాబు ,రాధాకృష్ణ అంబేద్కర్ అభిమానులు జై భీమ్ సేవా సంఘం సభ్యులు , గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆత్మూరులో అంబేద్కర్ విగ్రహావిష్కరణ మహోత్సవం: రంగ వైభవంగా జరిగిన వేడుక





**ఆత్మూరు జనసముద్రం ప్రతినిధి సురేష్**

ఆత్మూరు గ్రామ నడిబొడ్డున భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. స్థానిక జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ విగ్రహాన్ని గ్రామ ప్రజలు, దళిత సంఘాల నేతల సమక్షంలో ఘనంగా ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా జరిగిన సభలో నిర్వాహకులు మాట్లాడుతూ, అణగారిన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ పుణికిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్టించడం ద్వారా యువతలో సామాజిక చైతన్యం పెరుగుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. విగ్రహావిష్కరణ అనంతరం బాణాసంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న వారు:
ఈ వేడుకను జై భీమ్ యూత్ ప్రతినిధులు మొట్రూ మురళి, జంగం మోహనరావు, కొమ్ము కోటేశ్వరరావు, ఓగిరాల కనక సుందరం, కొమ్ము మధు కుమార్, ముగ్గిరాల అశోక్, బొనుగు నాగ ఫణి, భీరా బాబీ, కొమ్ము నాని, కలపర్తి చింటు, కలపర్తి బన్ను పర్యవేక్షించి జయప్రదం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు మరియు అధిక సంఖ్యలో యువతీ యువకులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



# అంబేద్కర్ ఆశయ సాధనే టీడీపీ లక్ష్యం..! శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, ఏప్రిల్ 14 ;**

రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి, భారత రత్న డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనే టీడీపీ లక్ష్యమని పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. మంగళవారం స్వర్గీయ అంబేద్కర్ 136వ జయంతి సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళులర్పించి.., మీడియాతో మాట్లాడారు. టీడీపీ నిర్మాణంలోనే అంబేద్కర్ ఆశయాలు ఉన్నాయని గుర్తు చేసుకున్నారు. సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్లు అని ప్రభోదించిన ఎన్టీర్ నినాదం ఆ మహనీయుని స్ఫూర్తితోనే వచ్చిందని చెప్పారు. అంబేద్కర్ భారతరత్న ఇచ్చే సమయంలో నేషనల్ ఫ్రంట్ చైర్మన్ గా ఎన్టీఆర్ కీలక పాత్ర పోషించారని వివరించారు. టీడీపీ ఆవిర్భావం నుంచే ఎస్సీ, ఎస్టీ,బీసీ, ముస్లీం మైనారిటీల రాజ్యాధికారం కోసం అంకిత భావంతో కృషి చేస్తోందని వెల్లడించారు. అట్రాసిటీ కేసులు త్వరితగతిన పూర్తి చేయడానికి చంద్రబాబు ప్రభుత్వం ఆనాడు 22 మొబైల్ కోర్టులు, 23 స్పెషల్ కోర్టులను మంజూరు చేసిందన్నారు. ఇదిలా ఉంటే అంబేద్కర్ ఆశయాలను వైఎస్ రాజశేఖర్ రెడ్డి, జగన్ మంటగలిపారని ధ్వజమెత్తారు. ఎస్టీ,ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను జలయజ్ఞం కాంట్రాక్టర్లకు దోచిపెట్టారని మండిపడ్డారు. రూ. 35 వేల కోట్ల సబ్ ప్లాన్ నిధులను జగన్ దారి మళ్లించారని ఆరోపించారు. భూమి కొనుగోలు పథకం, అంబేద్కర్ విదేశీ విద్య వంటి 27 ఎస్సీ సంక్షేమ పథకాలను రద్దు చేసిన దళిత ద్రోహి జగన్ రెడ్డి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు రద్దు అయిన ఆ పథకాలన్నింటిని తిరిగి అమలు చేస్తున్నారని ధీమా వ్యక్తం చేశారు.

# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఏప్రిల్ 14 ద్వారకాతిరుమల.**



ద్వారకాతిరుమలలో అంబేద్కర్ సెంటర్లో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. గోపాలపురం నియోజవర్గ ఇన్చార్జ్ రాష్ట్ర , మాజీ హోంమంత్రి తానేటి వనిత ముఖ్యఅతిథిగా హాజరై డాక్టర్ .బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతిని పురస్కరించుకుని అంబేద్కర్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... అంబేద్కర్ ఆశయాలను స్మరించుకున్నారు. సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని పేర్కొన్నారు.దేశంలో అంబేద్కర్ చేసిన సేవలు మరువలేనిదని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సముచిత న్యాయం జరిగేలా రాజ్యాంగాన్ని రూపొందించాడని అన్నారు.సమాజ స్థాపనకు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి ఎనలేనిదని కొనియాడారు .ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు, గ్రామస్తులు, జై భీమ్ సేవ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

## సెయింట్ జోసెఫ్ కళాశాలలో ఘనంగా డా. బి. ఆర్. అంబేద్కర్ జయంతి



**జనసముద్రం న్యూస్, జ్ఞానపురం, విశాఖపట్నం,ఏప్రిల్15**

భారత రాజ్యాంగ శిల్పి, బడుగు, బలహీన ప్రజల ఆశాదీపం డా. బి. ఆర్. అంబేద్కర్. విశాఖపట్నంలోని సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాల (ఎ) యొక్క ఎన్.ఎస్.ఎస్. విభాగం, ఈ రోజు 14 ఏప్రిల్ 2026న డా. బి. ఆర్. అంబేద్కర్ 135వ జయంతిని అత్యంత గౌరవంగా మరియు దేశభక్తి స్ఫూర్తితో నిర్వహించింది. ఈ కార్యక్రమంలో భాగంగా, ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. కె. మాణిక్య కుమారితో పాటు ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు కాన్వెంట్ జంక్షన్ సమీపంలోని డా. బి. ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా పుష్పాంజలి ఘటించారు. విద్యార్థులు సమిష్టిగా భారత రాజ్యాంగ పితామహుడిని ప్రశంసిస్తూ, న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం మరియు సౌభ్రాతృత్వం అనే ఆదర్శాల పట్ల తమ నిబద్ధతను పునరుద్ఘాటించారు. వారు డా. అంబేద్కర్ ను భారత రాజ్యాంగ ప్రధాన రూపశిల్పిగా కొనియాడారు మరియు "రాజ్యాంగకర్త డా. బి. ఆర్. అంబేద్కర్" అని ఆయనను గౌరవిస్తూ నినాదాలు చేశారు. ఆ తర్వాత, మహిళలు, మతపరమైన మైనారిటీలు, ఎస్సీ, ఎస్టీ మరియు బలహీన వర్గాల ప్రజలపై కొనసాగుతున్న అఘాయిత్యాల దృష్ట్యా, విద్యార్థులు మత సామరస్యాన్ని పరిరక్షించాలని, ప్రాథమిక హక్కులను కాపాడాలని, కుల, మత, లింగ ఆధారిత వివక్ష మరియు అణచివేతను నిర్మూలించాలని, ఎందుకంటే ఇవి భారతదేశ ప్రజల ప్రాథమిక హక్కులకు విరుద్ధమని నినాదాలు రాసిన ప్లకార్డులను పట్టుకుని శాంతి యాత్ర నిర్వహించారు.

సమాజంలో ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించడంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ చేస్తున్న కృషిని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ షైజీ అభినందించారు.విశాఖపట్నం పోర్ట్ అథారిటీ డిప్యూటీ చైర్మన్ అపరంజి రోష్ని ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు,,

## జీవీఎంసీ కార్మికుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన బాబా సాహెబ్ అంబేద్కర్ జన్మదిన వేడుకలు





**జనసముద్రం న్యూస్,విశాఖపట్నం,ఏప్రిల్15,**

135వ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జ్ఞాపకార్థంగా జన్మదినం వేడుకలు ఘనంగా నిర్వహించారు.

జివిఎంసి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో గాజువాక జోన్లో జరిగింది. పారిశుద్ధ్యం కార్మికుల, ముఖ్య అతిథిగా ఎం. రాంబాబు, గొలగాని అప్పారావు, నక్క నాగరాజు పాల్గొన్నారు. గాజువాక సెంటర్లో నైట్ ప్యాకేజీ శానిటరీ వర్కర్లు, కార్యక్రమం. పెద్ద గంట్యాడ, 64,65,74,75, వ వార్డు పారిశుద్ధ్యం కార్మికులు కార్యక్రమం నిర్వహించి, ఫైర్ సెంటర్లో అంబేద్కర్ విగ్రహంకు పూలమాల వేసి నివాళులర్పించిరి. తెల్ల తెల్లారక ముందే సంబరాలు చేసుకున్నారు. స్వీట్లు పంచుకున్నారు. ఎం. రాంబాబు, (సిపిఎం) జోన్ కార్యదర్శి మాట్లాడుతూ, భారతీయ రాజకీయ వేత్త, సంఘ సంస్కర్త, అంటరానితనం పై అలుపెరుగని సమరం చేసి, దళితుల పట్ల నాడు వివక్షను రూపుమాపేందుకు తన జీవిత కాలం చేసిన పోరాటం మరవలేనిది అని అన్నారు. రాజ్యాంగ నిర్మాతగా డాక్టర్ భీమ్ రావ్ అంబెద్కర్ చరిత్ర ఉన్నంతకాలం పదిలంగా ఉంటుంది అని అన్నారు. గొల్ల రాము, మీనాక్షి, కుమారి, చిన్నమ్మలు, రాజు, సత్యవతి, మంగ, పద్మ, సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వేడుకలు ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం




**రాయచోటి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ ,14**

,అన్నమయ్య జిల్లా శాఖ ఆధ్వర్యంలో రాయచోటి మాసాపేట వద్ద గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఘనంగా నివాళు లర్పించడం జరిగినది. జిల్లా అధ్యక్షులు నరసింహులు జిల్లా సహాధ్యక్షుడు జి నాగేంద్రబాబు మాట్లాడుతూ అంబేద్కర్ నిమ్మ జాతి వర్గాలకు ఆదర్శప్రాయుడని రాజ్యాంగాన్ని రచించిన ప్రపంచ మేధావిని పేర్కొన్నారు భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత న్యాయశాఖ మంత్రిగా విధులు నిర్వహిచి ప్రజల యొక్క మన్ననలను పొందారని అన్నారు. సామాజిక సమరసత కోసం తన జీవితాంతం పోరాటం చేసి నిమ్మ జాతి వర్గాలకు హక్కులను సాధించడంలో సఫలీకృతుడు అయ్యాడని ఈ సందర్భంగా పేర్కొన్నారు. గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ వెంకటరమణ ,జిల్లా మీడియా ఇంచార్జ్ కే వెంకటేశ్వర్లు జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు జిల్లా సిపిఎస్ కన్వీనర్ రమేష్, వివిధ మండలాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు కెవి సుబ్బరాయుడు సంబేపల్లి రెడ్డి శేఖర్, వెంకటయ్య,నాగేంద్ర ప్రసాద్ నాగరాజు, జనార్ధన్,ఓబులేసు, అన్నయ్య నాయక్ నాగమణి నాయక్ కలకడ ఆంజనేయులు, రామాపురం మల్లికార్జున,పెద్దవండం చలపతి, చిన్న మండ్యం మనోహర్, ఏడుకొండలు, లక్కి రెడ్డి పల్లి రామ్మోహన్, గాలివీడు రెడ్డయ్య రాజు తదితర ఆపస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బైక్ పై నుండి పడి మహిళ మృతి



**తూర్పుగోదావరి/సీతానగరం/ ఏప్రియల్ 14/జనసముద్రం న్యూస్ :**

మండలంలోని వంగలపూడి సమీపంలో మంగళవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ మృతి చెందింది. కోరుకొండ మండలం నరసాపురం గ్రామానికి చెందిన నొక్కి వెంకటలక్ష్మి తన బంధువుల ఇంటికి అన్నదేవరపేట వెళ్లేందుకు వంగలపూడి సోదరి ఇంటికి రాగా, మంగళవారం ఉదయం 7:30 గంటల సమయంలో, అదే గ్రామానికి చెందిన యేసు అనే వ్యక్తి ద్విచక్ర వాహనం పై ఆమె ప్రయాణిస్తున్న సందర్భంలో వంగలపూడి మలుపు వద్ద గల ఆంజనేయ స్వామి వారి గుడి వద్దకు రాగానే, ఎదురుగా వస్తున్న ఒక ట్రక్కును గమనించిన బైక్ చోదకుడు ఒక్కసారిగా బ్రేక్ వేశారు. దీంతో బైక్ పైనుండి కింద పడిపోవడంతో వెంకటలక్ష్మి ముఖముపై బలమైన గాయమై అక్కడికక్కడే మృతి చెందింది. మృతుడి బంధువు శ్రీకాంత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు హెడ్ కానిస్టేబుల్ ఎం. గోవిందరాజులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## నూతన డిఎస్పి ని కలిసిన కైపు వెంకటకృష్ణారెడ్డి.




**దర్శి ఏప్రిల్ 14 జనసముద్రం :**

దర్శి నూతన డిఎస్పి గా బాధ్యతలు చేపట్టిన ఈ బాల మురళీకృష్ణ ను కార్యాలయంలో సత్కరించిన రాష్ట్ర అసంఘటిత కార్మికుల మరియు ఉద్యోగుల చైర్మన్ కేకేసి దర్శి నియోజకవర్గ ఇన్చార్జి కైపు వెంకటకృష్ణారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశానికి దర్శి పట్టణంలో ట్రాఫిక్ సమస్యల గురించి నియోజకవర్గ శాంతిభద్రతల గురించి అలాగే తాళ్లూరు మండలంలో ఇటీవల జరిగిన మానభంగం కేసు గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షులు కొడవటికంటి ప్రశాంత్ దర్శి మండలం పరిశీలకులు ఈరిగినేని వెంకట నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 136వ జయంతి వేడుకలు





**జనసముద్రంన్యూస్, మాచర్ల, ఏప్రిల్ 14;**

శ్రీ రామకృష్ణ సేవా సమితి మాచర్ల వారి ఆధ్వర్యంలో డాక్టర్ భీమ్రావు రాంజీ అంబేద్కర్ 136వ జయంతి వేడుకలు స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ మాచర్ల వారి ఆధ్వర్యంలో నిర్వహించుచున్న మాచర్ల శ్రీశైలం రోడ్ లో గల స్వామి వివేకానంద సేవాశ్రమంలో ఘనంగా నిర్వహించినట్లు శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పూజ్యులు, పెద్దలు పాలిటెక్నిక్ ఏపీఆర్జేసీ కోచింగ్ ఉచితంగా బోధిస్తున్న ఫిజిక్స్ లెక్చరర్ శ్యాం ప్రసాద్ అలాగే లెక్కలు బోధించుచున్న లెక్చరర్ ఎం. కోటేశ్వరావు మరియు ఆయుర్వేదిక్ డాక్టర్ కోటేశ్వరరావు హాజరై ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ.. బడుగు, బలహీన వర్గాల కోసం పోరాటం చేసిన భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ శిరస్మరణీయుడిని పేర్కొన్నారు. దేశంలోని ప్రజల మధ్య ఉన్న అసమానతలు, కుల దురంకారాలపై అలుపెరగని పోరాటం చేసిన మహాయోధుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఫిజిక్స్ లెక్చరర్ శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ నిర్మాత, సంఘ సంస్కర్త ,న్యాయ కోవిదుడు కుల నిర్మూలన కోసం విశేషంగా కృషి చేసిన మహానీయుడైన అంబేద్కర్ నేటి యువతకు స్ఫూర్తి అని అన్నారు. యువత ఆయన ఆశయాలను పునికి పుచ్చుకోవాలని ఆకాంక్షించారు. మ్యాక్స్ లెక్చరర్ ఎం .కోటేశ్వరావు మాట్లాడుతూ.. ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత అయిన అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించి మనందరికీ ఆదర్శప్రాయుడైన విషయాన్ని అందరూ గుర్తుంచుకోవాలని పిలుపునిచ్చారు. విద్య ఒక్కటే అన్ని సమస్యలకు పరిష్కారమని విద్య మనిషిని పాతాళం నుంచి ఆకాశానికి తీసుకెళ్తుందని, సమాజంలో మీరు గుర్తింపు పొంది ఈ దేశ భవిష్యత్తు కు అన్ని రకాలుగా విద్య తోడ్పడుతుందని ఆయన పిలుపునిచ్చారు. కాబట్టి ముఖ్యంగా ఆయన చిన్నతనం నుంచి ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నా సరే మొక్కవోని సంకల్పంతో పేదరికం లెక్కచేయకుండా, కుల వివక్షతను కూడా లెక్కచేయకుండా తన అనుకున్న లక్ష్యాన్ని చేరేవరకు విశ్రమించకుండా పోరాడిన ఆ మహానుభావుడిని మనందరం స్ఫూర్తిగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్వామి వివేకానంద సేవాశ్రమంలో ఉచిత పాలిటెక్నిక్ , ఏపీఆర్జేసీ, స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణ పొందుతున్న విద్యార్థులు, ఆశ్రమంలోని చిన్నారులు, వృద్ధులు మరియు శ్రీరామకృష్ణ సేవా సమితి సభ్యులు నాగ శంకర్ రెడ్డి, అనూష, అఖిల ,రాయప్ప, ఎం .పాపి రెడ్డి, పి. హరిబాబు , ఏ చంద్రయ్య, సిహెచ్ రుక్మిణి తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించిన యనమల మదన్మోహన్





**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 14**

జై భీమ్ సేవా సమితి ఆధ్వర్యంలో...చెంచర్ల ఆంజనేయులు అధ్యక్షతన లక్కిరెడ్డిపల్లి మండల పరిషత్ సభా భవనంలో ఏర్పాటు చేసిన సామాజిక సమర సత మూర్తుల జయంతి ఉత్సవ సభకు ముఖ్య అదితి గా విచ్చేసి, రాజ్యాంగ రూపశిల్పి, భారతరత్న, డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేసి, నివాళులు అర్పించిన మండల అధ్యక్షుడు యనమల మదన్మోహన్ ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ బలహీన వర్గాల ఆశాజ్యోతి పేద ప్రజల అభ్యున్నతికి ఆయన జీవిత కాలం పాటు పడ్డాడని ఆయన తెలియజేశారు సభలో వక్తలు అంబేద్కర్ బాల్యంలో ఎదుర్కొన్న సమస్యల గురించి ఆయన పడ్డ అస్పృశ్యత ల గురించి తెలియజేస్తూ ఆయన జీవితంలో ఏ విధంగా పై చదువులు చదువుకొని రాజకీయ అసమానతలపై పోరాటాల గురించి అట్టడుగును ఉన్న పేద ప్రజలకు ఏ విధంగా అండగా ఉన్నాడో తెలియజేశారు

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రెడ్డయ్య , ఎమ్మార్వో క్రాంతి కుమార్ మార్కెట్ యార్డ్ చైర్మన్ షఫీ నాయక్ , దళిత వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు లక్కిరెడ్డిపల్లి ఓబులేసు , మద్దిరేవుల సింగిల్ విండో అధ్యక్షుడు బత్తిన దేవేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు యాగంటి పాపయ్య, మండ్ల రామాంజనేయులు, సర్పంచి కేశవయ్య, బాలే పెద్ద రెడ్డయ్య యాదవ్, కావలి ఆంజనేయులు, బాబు,బిజెపి కృష్ణయ్య , గంట వెంకటకృష్ణ జయచంద్ర నాయుడు, తెలుగు యువత అధ్యక్షుడు పకీరయ్య టీచర్ రామచంద్ర, రామాంజనేయులు, ఎమ్మార్పీఎస్ నాయకులు,అన్వర్ భాష తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు





**మార్కాపురం ఏప్రిల్ 14 (జన సముద్రం న్యూస్)**

పట్టణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 135వ జయంతిని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. వైయస్ షర్మిల రెడ్డి ఆదేశాల మేరకు, ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా పిలుపు మేరకు ఈ కార్యక్రమం జరిగింది.

పట్టణంలోని కోర్టు సెంటర్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి మాట్లాడుతూ అంబేద్కర్ గారు న్యాయవాది, ఆర్థికవేత్త, సామాజిక సంస్కర్తగా భారత రాజ్యాంగ రూపకల్పనలో కీలక పాత్ర పోషించిన మహనీయుడని అన్నారు.

దళిత కుటుంబంలో జన్మించిన ఆయన అనేక కష్టాలను ఎదుర్కొంటూ ఉన్నత విద్యను అభ్యసించి గొప్ప స్థాయికి ఎదిగారని తెలిపారు. కొలంబియా యూనివర్సిటీ లో విద్యనభ్యసించి, యూనివర్సిటీ ఆఫ్ లండన్ నుండి పీహెచ్డీ పొందిన ఆయన అణగారిన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం కృషి చేశారని చెప్పారు.

భారతదేశ తొలి న్యాయశాఖ మంత్రిగా సేవలందించిన అంబేద్కర్ గారు సమానత్వం కోసం నిరంతరంపోరాడినమహానుభావుడని కొనియాడారు. ఆయన సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం భారతరత్నపురస్కారాన్నిప్రకటించిందని గుర్తుచేశారు.

ఈ కార్యక్రమంలో సయ్యద్ ఇమ్రాన్, షేక్ సుభాని, షేక్ హుస్సేన్, షేక్ ఖాసిం వలి, షేక్ ఇమ్రాన్, శేఖర్ అబ్బనీ, షేక్ అబ్దుల్, జీవయ్య తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## బండగానిపల్లిలో రూ.46.80 లక్షలతో సీసీ రోడ్లును ప్రారంభం

## 32 మంది ఎస్టీ సోదరి సోదరులకు ఇళ్ళ పట్టాల అందజేత- 40 ఏళ్ల కల నెరవేర్చిన కాకర్ల సురేష్



**నెల్లూరు, (ఉదయగిరి) ఏప్రిల్ 14, జనసముద్రం జిల్లా ప్రతినిధి**

ఉదయగిరి మండలం బండగానిపల్లి గ్రామంలో డా॥శ్రీ॥బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని అభివృద్ధి, సంక్షేమం, సామాజిక న్యాయం కలగలిపిన విశిష్ట కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడినాయి. ఈ సందర్భంగా గ్రామంలో పలు కీలక అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం జరిగింది.

గ్రామ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ, రూ.46.80 లక్షల ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్ నిధులతో నిర్మించిన అంతర్గత సీసీ రోడ్లను మరియు గ్రామ పరిశుభ్రతను మెరుగుపరిచే స్వచ్ఛ రథాన్ని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ , సతీమణి కాకర్ల ప్రవీణ , మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. సీసీ రోడ్ల నిర్మాణం వల్ల గ్రామంలో రవాణా సౌకర్యాలు మెరుగుపడటమే కాకుండా, వర్షాకాలంలో ఎదురయ్యే సమస్యలు కూడా తగ్గనున్నాయి.

అనంతరం, గత వర్షాకాలంలో వరదల వల్ల ఇబ్బందులు ఎదుర్కొన్న ఎస్టీ కాలనీ వాసులను గుర్తు చేసుకుంటూ, వారికి అండగా నిలిచిన సందర్భాన్ని ఎమ్మెల్యే స్మరించుకున్నారు. ఆ సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ, డా॥శ్రీ॥బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా బండగానిపల్లి పంచాయతీ పరిధిలోని కొత్తపల్లి ఎస్టీ కాలనీ వాసులకు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.దాదాపు 40 సంవత్సరాలుగా జరగని ఈ చారిత్రాత్మక కార్యక్రమంలో 32 మంది ఎస్టీ సోదర సోదరీమణులకు చీర సారెలతో కలిపి ఇళ్ల పట్టాలను అందజేసారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వ సహకారంతో, శ్రీ నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో ఈ 32 మంది ఎస్టీ కుటుంబాలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించి, పక్కా ఇళ్ల నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి అర్హుడికి చేరేలా తన వంతు కృషి కొనసాగిస్తానని ఆయన స్పష్టం చేశారు.

అనంతరం ఎస్టి సోదర సోదరీమణులతో కలసి ఎమ్మెల్యే దంపతులు,కంభం విజయరామిరెడ్డి బంతి భోజనం చేశారు.

ఈ కార్యక్రమంలో మండల నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, అధికారులు, ప్రజలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జన్మదిన వేడుకలు

**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14**

ఎల్లారెడ్డిపేట మండలం రాజన్నపేట గ్రామంలో అంబేద్కర్ గారి 135వ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది . ఈ కార్యక్రమంలో రాజన్నపేట సర్పంచ్ ఉప సర్పంచ్ ఉడుగుల యాదగిరి కార్యదర్శి మహిళా సంఘాలు అంగన్వాడి టీచర్లు ఆశ వర్కర్లు కుల సంఘాల నాయకులు రాజన్నపేట గ్రామస్తులు పాల్గొనడం జరిగింది ఉప సర్పంచ్ మాట్లాడుతూ అంబేద్కర్ చేసిన త్యాగాలను ఎన్ని జన్మలైనా అంబేద్కర్ రుణం తీర్చుకోలేమని అంబేద్కర్ ఒక భారతదేశానికి కాకుండా ప్రపంచ దేశాలకు కూడా ఒక మేధావిగా చరిత్రలో ఆయన నిలిచిపోయారు ఆయన గురించి ఎన్ని చెప్పినా తక్కువనే ఆయన రుణం తీర్చుకోలేం అన్నారు





# అగ్ని మాపక వారోత్సవాలను ప్రారంభించిన తాసిల్దార్ క్రాంతి కుమార్

## పాల్గొన్న లక్కిరెడ్డి పల్లె టిడిపి నాయకులు

లక్కిరెడ్డి పల్లె జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 14

లక్కిరెడ్డి పల్లె మండల అగ్నిమాపక కేంద్రంలో మంగళవారం నుంచి20 వ తేదీ వరకు జరిగే అగ్నిమాపక వారోత్సవాలను ప్రారంభించిన తాసిల్దార్ క్రాంతి కుమార్ ఈ సందర్భంగా

తాసిల్దార్ మాట్లాడుతు 1967 లో ముంబై లో జరిగిన అగ్నిప్రమాదం లో అగ్నిమాపక సిబ్బంది చనిపోయిన సందర్భంగా ఈ సంతాప సభలను మన రాష్ట్రంలో నిర్వహించడం జరుగుతుంది ని అన్నారు

ఈ కార్యక్రమంలో అగ్నిమాపక ఎస్సై గుణశేఖర్ రెడ్డి శ్రీనివాసులు ఆనంద్ కుమార్ స్వామి, నియోజకవర్గ జనరల్ సెక్రటరీ ఆరిఫ్,హాస్పిటల్ కమిటీ సభ్యులు వెంకట్రామరాజు, భాస్కర్ రెడ్డి,బీసీ నాయకులు బాబు స్టూడియో విజయ భాస్కర్, పఠాన్ సాదుల్ల, అమీర్,గోర,వేడుక శ్రీను,రవి ఆచారి,పక్కిరయ్య,డీలర్ భాష,మసూద్, రాజసాబ్, కుళ్లాయప్ప,శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు



# ప్రత్యేక అధికారులు ఆధ్వర్యంలో ప్రత్యేక గ్రామసభలు

తూర్పుగోదావరి/
సీతానగరం/ఏప్రియల్ 14/జనసముద్రం న్యూస్ :

మండలంలో ప్రత్యేక గ్రామసభలు నిర్వహణలో భాగంగా 12 గ్రామ పంచాయతీల నందు ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో గ్రామసభలు మంగళవారం నిర్వహించారు. సింగవరం, కూనవరం, బొబ్బిలంక, సీతానగరం, వంగలపూడి, చిన్న కొండేపూడి, ములకలంక, జాలిముడి, ముగ్గుళ్ళ, వెదుళ్ళపల్లి, రఘుదేవపురం, ఇనుగంటివారిపేట గ్రామ పంచాయతీల నందు గ్రామ సభలు నిర్వహించగా, ప్రత్యేక అధికారులైన ఎంపీడీవో ఎం భారతి, డిప్యూటీ ఎంపీడీవోలు ఎంవి రెడ్డి, కె వి ఎస్ ఎస్ మూర్తి, ఎమ్మార్వో అంకం శ్రీనివాస్ పాల్గొని ముందుగా అంబేద్కర్ జయంతి సందర్భంగా చిత్రపటాలకు నివాళులర్పించి, తదుపరి గ్రామంలో గల పలు అంశాలపై గ్రామస్తులతో చర్చించడం జరిగింది.



కూనవరంలో మాట్లాడుతున్న ఎంపీడీవో ఎం భారతి



ఇనుగంటివారిపేటలో మాట్లాడుతున్న డిప్యూటీ ఎంపీడీవో ఎంవీ రెడ్డి

ఈ కార్యక్రమంలో ఆయా గ్రామపంచాయతీలు కార్యదర్శులు మరియు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరివాడు : డాక్టర్ కుక్కమూడి ప్రసాద్

జనసముద్రంన్యూస్, దుర్గి, నర్సరావుపేట, ఏప్రిల్ 14;

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరూ వాడని,స్వాతంత్ర సమరయోధుడు, సంఘసంస్కర్త రాజకీయ నాయకుడు ఈ దేశం తొలి న్యాయశాఖ మంత్రిగా ఆయన అందించిన సేవలు మరువలేనివని పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ మరియు దళిత బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కుక్కమూడి ప్రసాద్ అన్నారు. మంగళవారం సాంఘిక సంక్షేమ శాఖ పల్నాడు జిల్లా వారి ఆధ్వర్యంలో నరసరావుపేట లోని జిల్లా కలెక్టరేట్ గుర్రం జాషువా మీటింగ్ హాల్ నందు కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్ల (ఐఏఎస్))అధ్యక్షతన జరిగిన ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ.. కులరహిత సమాజం కోసం,దళితులు అట్టడుగు వర్గాల హక్కుల కోసం,వారి అభ్యున్నత కోసం, సామాజిక సమానత్వం, మహిళల సాధికారత కోసం జీవితాంతం పోరాటం చేసిన వ్యక్తి మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మొదటగా గడియార స్తంభం సెంటర్లో ఉన్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి కలెక్టర్ కృత్తికా శుక్లా, అధికారులు



ప్రజాసంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అక్కడి నుండి విద్యార్థులతో కలిసి ర్యాలీగా బయలుదేరి కలెక్టరేట్లోని గుర్రం జాషువా మీటింగ్ హాల్ నందు ఏర్పాటుచేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సభలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి అయినటువంటి. నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు, నరసరావుపేట శాసనసభ్యులు చదలవాడ అరవిందు బాబు, రాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబర్ మేకల బిక్షం కలెక్టర్ కృత్తికా





శుక్లతో కలసి జ్యోతి ప్రజ్వలన తెలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందించిన సేవలను వారు కొనియాడారు. పల్నాడు జిల్లా డివిఎంసి సభ్యులు,దళిత ప్రజా సంఘాల నాయకులు, రాజకీయ పార్టీ నాయకులు పాల్గొని మాట్లాడారు. పలు సమస్యలను కలెక్టర్ మరియు ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లారు.ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ సోషల్ వెల్ఫేర్ డిడి, ప్రభుత్వ అధికారులు, మహిళలు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# నర్సింగాపూర్ లో రాజ్యాంగ నిర్మాత జయంతి వేడుకలు

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి
సిరిపురం మధుకర్ ఏప్రిల్ 14:

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ . బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు భీమారం మండలం నర్సింగపూర్ గ్రామపంచాయతీలో ఘనంగా నిర్వహించబడ్డాయి.

కాసిపేట రవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.

ఈ వేడుకల్లో , నీలాల తిరుపతి (చిన్న), నీలాల దుర్గయ్య, నీలాల తిరుపతి, నీలాల పోశం, గాదన వేణి మల్లేష్, దుర్గం శ్రీనివాస్, , కుంభాకర్ సుధాకర్, నీలాల బాపు మేస్త్రి చెవుల నరేందర్,



మారపాక రాజేష్ నీలాల పవన్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ పెద్దల, రూప బాపు, గ్రామ కార్యదర్శి క్రాంతి తేజ, 8వ ,వార్డ్ మెంబర్ నీలాల నరేందర్ హాజరై అంబేద్కర్ ఆశయాలను ప్రజలు ఆచరించాలని



సూచించారు.

ఈ సందర్భంగా నీలాల రాజమల్లు, నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ చూపిన సమానత్వ మార్గం సమాజానికి దిక్సూచి అని పేర్కొన్నారు. వేడుకలు గ్రామంలోఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి.

# గ్రామ సభలో ప్రయాణికుల బస్సు షెల్టర్ పై చర్చ

మొగల్తూరు ఏప్రిల్ 14
పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్

పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం ఉదయం గ్రామ ప్రత్యేక అధికారి ఎంపీడీవో సిహెచ్ త్రిశూలపాణి అధ్యక్షతన గ్రామసభ మంగళవారం ఉదయం నిర్వహించారు. సభలో మొగల్తూరు గాంధీ బొమ్మ సెంటర్లో శిథిలావస్థకు చేరిన బస్సు షెల్టర్ పై చర్చించారు. స్థల దాతలు నిర్మాణానికి ఈనెల 18వ తేదీ వరకు గడువు అడిగారని ఆ తర్వాత వారు ముందుకు రాకపోతే ప్రయాణికుల బస్సు షెల్టర్ పూర్తిగా నిర్మించేందుకు మొగల్తూరు గ్రామానికి చెందిన కేంద్ర మాజీ మంత్రి స్వర్గీయ



ఉప్పలపాటి వెంకట కృష్ణంరాజు సతీమణి శ్యామలాదేవి ముందుకు వస్తున్నారని కార్యదర్శి బొండాడ పరమానందరావు తెలిపారు.

ప్రయాణికుల బస్సు షెల్టర్ పూర్తిచేసిన అక్కడ గాంధీ బొమ్మ సెంటర్ పేరు మాత్రం మార్చరాదని మాజీ సర్పంచ్ మామిడి శెట్టి సత్యనారాయణ అభిప్రాయం వ్యక్తం చేశారు.మొగల్తూరులో ప్రయాణికుల బస్సు షెల్టర్ నిర్మాణము పై ఎంపీడీవో సిహెచ్ త్రిశూలపాణి మాట్లాడుతూ కేంద్ర మంత్రి కృష్ణంరాజు సతీమణి శ్యామలాదేవి స్వయంగా ఫోన్ ద్వారా తనతో చర్చించారని తెలిపారు. స్థల దాతలు కు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని సభలో పలువురు అభిప్రాయం చేశారు. ఈ సమావేశంలో మొగల్తూరు వైస్ ఎంపీపీ కైలా సుబ్బారావు, జల సంఘం ఉపాధ్యక్షుడు ముక్కు పుల్లయ్య నాయుడు, మండల టిడిపి అధ్యక్షుడు గుబ్బల నాగరాజు, దేశంశెట్టి శ్రీనివాస్, గ్రామానికి చెందిన మరికొందరు పెద్దలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలును కొనసాగిద్దాం.

## - ఘనంగా అంబేద్కర్ కు ఘన నివాళులు.





కుందుర్పి, ఏప్రిల్ 14 జన సముద్రం న్యూస్ :

బారత రాజ్యంగ నిర్మాత దివంగత బి,అర్, అంబేద్కర్ ఆశయాలును ఆచరణలోప ప్రతి ఒక్కరు ముందుకు కొన సాగిద్దామని వక్తలు అతావుల్లా, తిమ్మరాజు లు పిలుపునిచ్చారు. బిఆర్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని మంగళవారం మండల కేంద్రమైన కుందుర్పిలో స్థానిక యం,పి,పి మెయిన్ పాఠశాల వద్ద బి,ఆర్, అంబేద్కర్ నిలువెత్తు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు
**రాజకీయ నాయకులు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.**

బారత రాజ్యంగ నిర్మాతగా దేశ ఔన్నత్యాన్ని ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాప్తంచేసిన కీర్తి శిఖరం బారత రత్న బి,ఆర్, అంబేద్కర్ అని తెలిపారు.

జ్ఞానానమే ఆయుధంగా మలుచుకొని పోరాటం మార్గంగా ఎన్నుకొని సమానత్వమే లక్ష్యంగా నిరంతరం శ్రమించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అన్నారు.

ఆ మహనీయుడు సేవలను స్మరించుకుంటూ ఆయన అడుగుజాడల్లో నడిచి భావితరాలకు సమ సమాజాన్ని అందించాలని కోరారు.

# రాజ్యాంగ స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్..

## యనమల మదన్ మోహన్



లక్కిరెడ్డిపల్లి.. జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 14

లక్కిరెడ్డిపల్లి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు యనమల మదన్ మోహన్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మదన్ మోహన్ మాట్లాడుతూ భారతదేశ రాజ్యాంగ నిర్మాత, భావితరాలకు స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని రాజ్యాంగాన్ని అందించడమే కాకుండా సమానత్వం, న్యాయం,స్వేచ్ఛ, సౌభ్రతత్వం అనే నాలుగు స్తంభాలపై దేశాన్ని నిలబెట్టిన మహానుభావుడు అని తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశలు, ఆశయాలు ప్రతి భారతీయని హృదయంలో స్థిరస్థాయిగా నిలిచిపోవాలని ఆయన బాటలో నచ్చినప్పుడే సమాజంలో అసమానతలు తొలగిపోతాయని తెలిపారు. డాక్టర్ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మరియు వారి సోదరుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి గారు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం పాటుపడుతున్నారని సమాజంలో వారికి తెలుగుదేశం పార్టీ పెద్దపేట వేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ ఎస్ఎండి షఫీ నాయక్ తో పాటు దేవానంద్ రెడ్డి, పాపయ్య, దళిత వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు లక్కిరెడ్డిపల్లి ఓబులేసు, మండ్ల రామాంజనేయులు, సయ్యద్ మసూద్, రెడ్డప్ప రెడ్డి, కాలువ ఆనంద్, కావాలి ఆంజనేయులు, రజాక్, మాజీ సర్పంచ్ కేశవులు, చింతకుంటపల్లె బాబు, టీచర్ రామచంద్ర, రిజ్వాన్, మాజీ ఎంపిటిసి గంగయ్య, వేణు, నాగ శేషు, కర్నూతుల శ్రీను, పకీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి



తూర్పుగోదావరి/సీతానగరం/ఏప్రియల్ 14/జనసముద్రం న్యూస్ :

మండలంలోని పలు గ్రామాల్లో డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. చిన్నకొండేపూడి, సింగవరం, వంగలపూడి, రామచంద్రపురం తదితర ప్రాంతాల్లో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ ఎంఎల్ రాష్ట్ర కార్యదర్శి పలివెల వీరబాబు పాల్గొని, రాజ్యాంగ రూపకల్పనలో అంబేద్కర్ చేసిన కృషిని కొనియాడారు. సామాజిక న్యాయం కోసం ఆయన చూపిన బాటలో నడవాలని పిలుపునిచ్చారు. సీతానగరం గంగాధర్ ఫ్రెండ్ సర్కిల్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. యువత, స్థానిక నాయకులు మరియు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# గుడివాడ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన

## ఇంటి చోరీ కేసును పోలీసులు వేగంగా




జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. ఏప్రిల్.14.

గుడివాడ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఇంటి చోరీ కేసును పోలీసులు వేగంగా స్పందించి కేవలం 6 గంటల్లోనే సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ఛేదించారు. బేతవోలు వడ్డేవారి వీధిలో నివసించే ఫిర్యాదుదారుడు 11-04-2026 ఉదయం ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లి, మధ్యాహ్నం తిరిగి వచ్చేసరికి ఇంటి వెనుక తలుపు పగులగొట్టి లోపలికి ప్రవేశించి, బీరువా పగలగొట్టి రూ.80,000/- నగదు దొంగిలించబడినట్లు గమనించి గుడివాడ వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, సీఐ కొండపల్లి శ్రీనివాస్ పర్యవేక్షణలో, ఎస్సై పి.కుమార్ రాజా ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం ఏర్పాటుచేసి దర్యాప్తు చేపట్టారు. సాంకేతిక ఆధారాలు మరియు సమాచారం ఆధారంగా ముద్దాయి దొడ్డరపు వెంకటేశ్వర్లు ను గుడివాడ ఏ ఎన్ ఆర్ కళాశాల సమీపంలో అదుపులోకి తీసుకున్నారు. విచారణలో ముద్దాయి ఈ నేరాన్ని అంగీకరించడంతో పాటు, గతంలో తెలంగాణ రాష్ట్రంలో పలు నేరాలు చేసినట్లు, 2024లో విజయవాడ కృష్ణలంక పోలీస్ స్టేషన్ పరిధిలో మోటార్ సైకిల్ దొంగతనం, 2025లో గుడివాడలో మరో ఇంటి చోరీ చేసినట్లు ఒప్పుకున్నాడు. ముద్దాయి వద్ద నుండి ఈ కేసుకు సంబంధించిన రూ.80,000/- నగదును స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ముద్దాయిని గుడివాడ AJFCM కోర్టులో హాజరుపరచగా, కోర్టు వారు 14 రోజుల రిమాండ్ విధించారు. తదుపరి ముద్దాయిని మచిలీపట్నం సబ్ జైలు కు తరలించారు.

# అగ్రహారం సచివాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 14

అంబేద్కర్ జయంతి సందర్భంగా కే అగ్రహారం సచివాలయం నందు సచివాలయం సిబ్బందితోపాటు గ్రామ టిడిపి నాయకులు పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారుఅర్పించారు కార్యక్రమం లో టీడీపీ రాష్ట్ర ముదిరాజ్ సాధికార కమిటీ సభ్యులు మండ్ల రామాంజనేయులు, గంగాల శ్రీనివాసులు, ఓబుల్ రెడ్డి, రామ్ మోహన, మాజీ సర్పంచ్ రమణ, వైయస్ రమణ, వేముల మల్లికార్జున, కుర్నూతల పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ రాజా కుమారి పంచాయతీ సెక్రటరీ వెంకటేష్ సచివాలయం సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

## పోలంపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి భూమి పూజ,




**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 14:**
భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్, అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలలో భాగంగా భీమారం మండలంలోని పోలంపల్లి గ్రామపంచాయతీ పరిధిలో అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి గ్రామస్తులు భూమి పూజ నిర్వహించారు,
ఈ కార్యక్రమంలో పోలంపల్లి ఉపసర్పంచ్ కామెర నరేందర్, ముంజం శ్రావణ్, బొల్లం శ్రీనివాస్, నక్క సంపత్, నక్క రాజన్న, వడ్లకొండ మహేష్, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## డాక్టర్ బి.ఆర్, అంబేద్కర్ గారి 135 వ జయంతి



**జనసంద్రం న్యూస్ ఏప్రిల్ 15 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం ఆర్సి రిపోర్టర్ హుజూర్నగర్ :**
మున్సిపాలిటీ లో పాస్టర్స్ ఫెలోషిప్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బిషప్ జి డేవిడ్ రాజు గారు నియోజకవర్గ చైర్మన్ టీ సుధాకర్ గారు హుజూర్నగర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పి ఆమోస్ గారు పాస్టర్ పి మోసెస్ మీసాల సైదులు ఘనమైన నివాళులు అర్పించానారు. ఈ ఈ కార్యక్రమంలో ఆర్డిఓ శ్రీనివాసులు గారు స్థానిక ఎమ్మార్వో గౌ శ్రీమతి కవిత గారు మున్సిపాలిటీ చైర్మన్ గౌరవ దొంత గాని శ్రీనివాస్ గౌడ్ గారు గౌ వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున్ గారు గౌరవ ఫ్లోర్ లీడర్ సంపత్ రెడ్డి గారు గౌ రాష్ట్ర ఐయన్టియుసి కార్యదర్శి ఎరగని నాగన్న గారు సీఐ చరమంద రాజు గారు ఎస్సై మోహన్ బాబు గారు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు




**మెదక్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 14( జనసముద్రం న్యూస్):-**
మెదక్ జిల్లా కొల్చారం మండలం కొంగోడు, నాయిని జలాల్పూర్ గ్రామా లలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలను గ్రామ సర్పంచ్లు స్వామి, దేవి సింగ్ మరియు అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.
ఈ సందర్భంగా ఆ మహనీయుని ఫోటోకు పూలమాల వేసి కొబ్బరికాయ కొట్టి జెండా ఎగురవేసి వారిని స్మరించుకోవడం జరిగింది. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ వెంకట నరసింహులు సీనియర్ నాయకులు వేమారెడ్డి అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు డి .జె రాజు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు యేసు రాజు, పంచాయితీ వార్డు మెంబర్లు గంగ స్వామి ప్రసాద్ ఫీల్డ్ అసిస్టెంట్ సత్యనారాయణ నాయకులు ప్రభాకర్ కిష్టయ్య ప్రభుదాస్ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## దళిత రత్న అవార్డుకు దక్కిన సన్మానం.

### - దళిత రత్న అవార్డు గ్రహీత బీజేఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు యోహాన్..



**కొల్చారం,ఏప్రిల్ 14( జనసముద్రం న్యూస్):-**
గత సంవత్సరం భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ చేతులమీదుగా రవీంద్రభారతిలో దళిత రత్న అవార్డు అందుకున్న బహుజన జాగృతి సమితి వ్యవస్థాపక అధ్యక్షులు గోషికే యోహాన్ అయితే వారి సొంత గ్రామంలో నిర్వహించిన 135వ జయంతి వేడుకల్లో కుల బాంధవులు గ్రామ పెద్దలు వారిని ఆ అవార్డుకు గౌరవాన్ని తెచ్చే విధంగా వారు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి చేతుల మీదుగా తీసుకున్నప్పుడు పొందలేని ఆనందం తగిన గౌరవం ఉత్సాహం సంతోషం పొందలేనంత ఈ అవార్డు అందుకోవడానికి అర్హత సాధించడానికి కారకులైన గ్రామ పెద్దలు కుల బంధువుల చేతుల మీదుగా ఈ అవార్డు అందుకోవడం వారిచేత సన్మానించబడడం నన్ను ఎంతగానో ఆనందానికి గురిచేస్తుంది ఈ సందర్భంగా వీరందరికీ కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేస్తూ ఇంకా మునుముందు ఏ ఏ అవకాశాలు ఏ అవార్డులు ఎంత పెద్ద ఘనత కూడా కన్నతల్లి లాంటి గ్రామాన్ని కుల బంధువులను మర్చిపోను అని యోహాన్ తెలియజేశారు.

## రోడ్డు ప్రమాదాలు జరగకుండా రక్షణ చర్యలే తక్షణ కర్తవ్యంగా భావించాలి .

### -జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్,ఎస్పీడీవి శ్రీనివాసరావు




**మెదక్ జిల్లా, ప్రతినిధి, ఏప్రిల్ 14( జనసముద్రం న్యూస్):**
కలెక్టరేట్ కార్యాలయం ముందు నేషనల్ హైవే 765-డి జీ రోడ్డు మరమ్మత్తులు, ప్రాంతాన్ని కలెక్టర్, ఎస్పీ నేషనల్ హైవే అధికారులు, పోలీస్ యంత్రాంగంతో కలిసి కలెక్టర్ పరిశీలించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ నేషనల్ హైవే అధికారులకు పలు .సూచనలు చేస్తూ త్వరితగతిన మరమత్తుల పనులు పూర్తి చేసి తుది రూపు తీసుకువచ్చి పునరుద్ధరించాలని, వాహన చోదకులకు, సురక్షిత ప్రయాణాన్ని అందుబాటులోకి తీసుకురావాలన్నారు వేగాన్ని నియంత్రించే రక్షణ చర్యలు చేపట్టి ప్రమాదాల నివారణ లక్ష్యంగా పనిచేయాలన్నారు.
ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీఓ,రమాదేవి, డీఎస్పీ ప్రసన్నకుమార్, జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటస్వామి , నేషనల్ హైవే డి .ఈ ప్రవీణ్ రెడ్డి ఈఏ ఈ.ఈ కరుణ, తదితరులు పాల్గొన్నారు.

## గత ప్రభుత్వ విధ్వంసకర పాలనతో రాష్ట్ర అభివృద్ధి నిలిచిపోయింది

- మూడు రాజధానుల పేరుతో గందరగోళం
- కీలక ప్రాజెక్టుల నిర్లక్ష్యంతో భారీ నష్టం
- కూటమి ప్రభుత్వంతో అభివృద్ధి పనులు పునఃప్రారంభం
- సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వం కట్టుబాటు
- మీడియా సమావేశంలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి



**నెల్లూరు, ఏప్రిల్ 14, జన సముద్రం జిల్లా ప్రతినిధి**
నెల్లూరు గత ఐదు సంవత్సరాల్లో రాష్ట్రంలో జరిగిన పరిపాలన పూర్తిగా విధ్వంసకరంగా మారిందని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తీవ్రంగా విమర్శించారు.
నెల్లూరు జిల్లా ఆత్మకూరు ఆర్ అండ్ బి అతిథి గృహంలో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. ఇది ఒక్క ప్రాంతానికి మాత్రమే పరిమితం కాకుండా మొత్తం రాష్ట్రాన్ని ప్రభావితం చేసిందని అన్నారు.
రాష్ట్ర విభజన తర్వాత అమరావతిని రాజధానిగా అభివృద్ధి చేయాలని నిర్ణయించగా, రైతులు భూములు ఇచ్చి సహకరించారని, కేంద్ర ప్రభుత్వం కూడా ఆర్థిక సహాయం అందించిందని గుర్తుచేశారు. అయితే తరువాత వచ్చిన ప్రభుత్వం ఆ అభివృద్ధిని పూర్తిగా నిలిపివేసిందని విమర్శించారు.
రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని అమరావతిలో ఏర్పాటు చేయాల్సిన చోట విజయవాడలో ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఉంచడం దురదృష్టకరమని పేర్కొన్నారు.
మూడు రాజధానుల పేరుతో గందరగోళం సృష్టించి రాష్ట్ర అభివృద్ధిని దెబ్బతీశారని, విశాఖపట్నం, కర్నూలు, విజయవాడ అంటూ స్పష్టత లేకుండా నిర్ణయాలు తీసుకున్నారని ఆరోపించారు.
ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమరావతి అభివృద్ధి పనులు మళ్లీ ప్రారంభమయ్యాయని తెలిపారు. నివాస గృహాలు, రహదారులు, ఎక్స్‌ప్రెస్‌వేలు వంటి మౌలిక వసతుల నిర్మాణం వేగంగా కొనసాగుతోందన్నారు.
గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో పోలవరం, అన్నమయ్య వంటి కీలక ప్రాజెక్టులు దెబ్బతిన్నాయని, చిన్నపాటి నిర్వహణ లేకపోవడంతో భారీ నష్టం వాటిల్లిందని అన్నారు. ప్రస్తుతం ఆ ప్రాజెక్టులను పునరుద్ధరించే పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.
నెల్లూరు జిల్లాలో కూడా అభివృద్ధి నిలిచిపోయిందని, కృష్ణపట్నం పోర్ట్ కార్యకలాపాలు తగ్గిపోయాయని, ఇప్పుడు మళ్లీ పునరుద్ధరించి వ్యాపారాన్ని పెంచుతున్నామని చెప్పారు. దగదర్తి విమానాశ్రయం పనులు కూడా తిరిగి ప్రారంభమవుతున్నాయని తెలిపారు. జువ్వలదిన్న ఫిషింగ్ హార్బర్ వంటి ప్రాజెక్టులను పూర్తి చేసి మత్స్యకారులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు.
ప్రతిపక్షం అసెంబ్లీకి హాజరుకాకపోవడం బాధాకరమని, ప్రజా సమస్యలను ప్రస్తావించాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ వారు దానిని నిర్వర్తించడం లేదని విమర్శించారు. ప్రస్తుతం ప్రభుత్వం సంక్షేమ పథకాలను సమర్థంగా అమలు చేస్తోందని, పెన్షన్లు, ఉచిత బస్సు ప్రయాణం, గ్యాస్ సిలిండర్లు, త్రాగునీరు, సాగునీరు, విద్యుత్ వంటి సేవలను ప్రజలకు అందిస్తున్నామని తెలిపారు.
రాష్ట్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, కేంద్ర సహకారంతో మరిన్ని పరిశ్రమలు, ప్రాజెక్టులు తీసుకొస్తామని చెప్పారు. ప్రతిపక్షం అనవసర విమర్శలు చేయకుండా ప్రజల ప్రయోజనాల కోసం సహకరించాలని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సూచించారు.

## డిండిలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు





**జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 14: డిండి :-**
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండల కేంద్రంలోని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మంగళవారం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో గల అంబేద్కర్ విగ్రహానికి రాజకీయ నాయకులు ఉద్యోగులు,యువకులు,గ్రామ ప్రజలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తాసిల్దార్ హనుమంతు శ్రీనివాస్ గౌడ్,ఎస్సై బాలకృష్ణ,సర్పంచ్ నల్లగంతుల రవి మాట్లాడుతూ అణగారిన వర్గాలకు రాజ్యాంగ బద్ధమైన హక్కులను కల్పించిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఆధునిక భారత రాజ్యాంగ నిర్మాత అని ఆయన కేవలం ఒక కులానికో,వర్గానికో పరిమితమైన నాయకుడు కాదని,సమస్త మానవాళి సమానత్వం కోసం పోరాడిన విశ్వమానవుడని, బహుముఖ ప్రజ్ఞాశాలిగా దేశ నిర్మాణంలో ఆయన పాత్ర అద్వితీయమని, అంబేద్కర్ అపారమైన మేధస్సు,కుల నిర్మూలన పోరాటం,దళితుల మరియు మహిళల హక్కుల కోసం ఎంతో కృషి చేశారని,అంటరానితనాన్ని రూపుమాపి,సామాజిక సమానత్వం కోసం జీవితాంతం పోరాడిన ఆయన అణగారిన వర్గాలకు రాజ్యాంగబద్ధమైన హక్కులను కల్పించి,భారతదేశ ప్రగతికి బాటలు వేశారని వారి ఆశయాలను మనమందరం ముందుకు తీసుకెళదామని అన్నారు. రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరూ విధిగా పాటించాలని ఈ సందర్భంలో పాల్గొన్న వారిచే ఎస్సై బాలకృష్ణ ప్రతిజ్ఞ చేయించారు. యువజన సంఘం సభ్యులు, యువకులు రాజకీయ నాయకులు హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారిపై భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు బొల్లె శైలేష్,మాజీ ఎంపీటీసీ ఏటి రాధిక,ఉప సర్పంచ్ మహమ్మద్ కౌసర్ రషీద్, యువజన కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గడ్డమీది సాయి,బిఆర్ఎస్ పార్టీ డిండి పట్టణాధ్యక్షుడు గిరమోని శ్రీను,స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు బాదమోని శ్రీనివాస్ గౌడ్,బిజెపి దేవరకొండ అసెంబ్లీ కన్వీనర్ ఏటి కృష్ణ, మాజీ ఉప సర్పంచ్ నూకం వెంకటేష్, యాదవ సంఘం అధ్యక్షుడు భయ్యా మల్లయ్య, కాంగ్రెస్ నాయకులు వావిళ్ల సలయ్య,శ్రీన, ఉద్యోగులు, యువకులు,గ్రామ ప్రజలు, రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయశీ అంబేద్కర్ చూపిన మార్గం.

### - జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్..





**మెదక్, కొల్చారం ఏప్రిల్ 14( జన సముద్రం న్యూస్):-**
భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా మంగళవారం మెదక్ కలెక్టరేట్ సమావేశ మందిరం లో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్,జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు , అదనపు కలెక్టర్ నగేష్ లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సామాజిక న్యాయం, సమానత్వం, హక్కుల పరిరక్షణ కోసం చూపిన మార్గం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని తెలిపారు. భారత రాజ్యాంగ రూపకర్తగా దేశ నిర్మాణంలో ఆయన చేసిన అపార సేవలను స్మరించుకున్నారు.
సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, విద్య,ఉపాధి అవకాశాలు అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తితోనే కొనసాగుతున్నాయని తెలిపారు. యువత అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తితో సమాజ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.
జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ అంబేద్కర్ ఆదర్శప్రాయుడని, అంబేద్కర్ జీవితంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొన్ని ఉన్నత స్థాయిలో ఎదిగారని అందరికీ ఆదర్శప్రాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, జెడ్పి సీఈఓ ఎల్లయ్య,డిఆర్డిఓ శ్రీనివాసరావు, డీఎఫ్ఓ జోజి,మున్సిపల్ చైర్మన్ కనుగుల రాధిక భూపతి రాజ్,ఆర్డీవో రమాదేవి ,టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు నరేందర్,రాజ్ కుమార్, కమిటీ గౌరవ అధ్యక్షులు ఆకుల పెంటయ్య, ఉత్సవాల కమిటీ చైర్మన్ దుబాషి సంజీవ్, వైస్ ఛైర్మన్ గరుగుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి దుర్గ ప్రసాద్, కడారి నాగరాజు,పాతూరి రాజు,సంజీవ,మురళీ,మైసయ్య,శ్యామిల్, బాలరాజు, అశోక్,యాదగిరి,సురేష్,సంగమేశ్వర్,బలరాం తదితరులు పాల్గొన్నారు.

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్.





**- ఆయన అడుగు జాడలలో నడుస్తూ ఆ మహనీయుని ఆశయాలను కొనసాగిద్దాం**
**- ఘనంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు**
**- నివాళులర్పించిన కలెక్టర్ ప్రతి మాసింగ్, ఎస్పీ డివి శ్రీనివాసరావు...**

మెదక్ జిల్లా, ప్రతినిధి ,ఏప్రిల్ 14( జన సముద్రం న్యూస్):-

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అడుగు జాడలలో నడుస్తూ ఆ మహనీయుని ఆశయాలనుకొనసాగించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్అన్నా రు.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. మెదక్ జిల్లా కేంద్రంలో డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో రాందాస్ చౌరస్తాలో నిర్వహించగా, కలెక్టర్ ప్రతిమా సింగ్ , ఎస్పీడీ.వి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి కలెక్టర్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, షెడ్యూల్ కులముల మార్గదర్శకులు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆలోచనలు,ఆశయాలు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ప్రపంచంలో చిన్న చిన్న దేశాలు సాధించని స్వేచ్ఛ భారతదేశం సాధించిందంటే అది డాక్టర్ అంబేద్కర్ కృషి అన్నారు. అన్నిదేశాలనుండి స్వీకరించిన అంశాలతో రాజ్యాంగం రూపొందించడం జరిగిందని, మేధావుల ఆలోచనల వలననే మనం ఈ రోజు ప్రజాస్వామ్యంతో స్వేచ్ఛ, స్వతంత్ర్యాన్ని అనుభవిస్తూ ఆనందంగా జీవిస్తున్నామన్నారు.

ఉన్నత భావాలతో రచించిన రచనలు ప్రతి ఒక్కరినీ ఆకట్టుకొని, జీవితాలను ప్రభావితం చేశాయన్నారు. జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాజ్యాంగం స్వేచ్ఛను,సమానత్వాన్ని ప్రసాదించిందని, సమాజంలో ప్రజలందరూ ఆనందంగా జీవించేందుకు రాజ్యాంగం దోహదపడిందన్నారు.

ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీఓ రమాదేవి, మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, డీఎస్పీ ప్రసన్నకుమార్, జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటస్వామి,ఎస్సీ కార్పొరేషన్ అధికారి డిఆర్డిఓ శ్రీనివాసరావు, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డి ఎఫ్ ఓ జో.జి, తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పరిశ్రమల అధికారి ప్రకాష్ రావు, అంబేద్కర్ ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు ఆకుల పెంటయ్య, కమిటీ చైర్మన్ దుబాషి సంజీవ్ , వైస్ చైర్మన్ గరుగుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాద్, కార్యదర్శి నాగరాజు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కొల్చారం మండల వ్యాప్తంగా అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు.

## - రాజ్యాంగ రూపకర్త ఊరు వాడల నీరాజనాలు.



కొల్చారం, ఏప్రిల్ 14( జన సముద్రం న్యూస్):-

ఊరు వాడల చిన్న పెద్ద, కులమాతాల అతీతంగా, పార్టీల అతీతంగా అందరూ సందడిగా చేరి ప్రతి గ్రామంలో పండగను తలపించేలా మొదటి న్యాయశాఖమంత్రి, భారత రాజ్యాంగా నిర్మాణకుడు డాక్టర్ భీంరావ్ అంబేద్కర్ 135 వ జయంతి ఉత్సవాలు ఓ గొప్ప వేడుకగా చేసుకున్నా ప్రజానికం. కొల్చారం మండలంలోని చిన్నఘణాపూర్, రంగంపేట, యెనగండ్ల, కోనాపూర్, తుక్కపూర్, పైతర, సదాశివనగర్, సంగాయిపేట, వరిగుంతం, కోల్చారం, అంసానిపల్లి, పోతాన్ శెట్టి పల్లి, కిష్టాపూర్, రాంపూర్, జలాల్ పూర్, కొంగొడ్ గ్రామాలలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గారి జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి మరియు చిత్రపటాలకు పూలమాలాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ గారు చేసిన కృషిని కోనియాడుతూ రాజ్యాంగ నిర్మాణంలో ఆయన పొందు పర్చిన అంశాలను గుర్తుచేసుకున్నారు. ఆ మహానీయుని సేవలు ఆయన ఎదుర్కోన అంటారాని రూపుమాపడానికి చేసిన కృషి మహోన్నతం. నేడు సమాజంలో అందరూ భినత్వంలో ఏకత్వం కలిసి మెలిసి జీవిస్తూన్నారంటే కారణం అంబేద్కర్ గారు భారత రాజ్యాంగంలో 3 వ భాగంలో 14-18 అధికరణంలో సమానత్వపు హక్కు ఇవ్వడంతో ఎటువంటి తారతమ్యం లేకుండా సహోదర భావంతో ఉంటున్నారని గుర్తుచేసుకోవడం జరిగింది. అంబేద్కర్ గారి ఆశయా సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చెయ్యాలని నాయకులు పిలుపు నివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజకీయ నాయకులు, వివిధ సంఘ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని జయంతి వేడుకలను విజయవంతంగా నిర్వహించారు.

# అతివేగం , నిర్లక్ష్యం తోనే రోడ్డు ప్రమాదాలు.

**- చిన్న జాగ్రత్తలు పాటిస్తూ ప్రాణాలు కాపాడుకోవాలి..**
**- బైక్ పై ఉన్నవారు హెల్మెట్, కారులో ప్రయాణించేవారు విధిగా సీటు బెల్ట్ ధరించాలి.**
**- రాందాస్ చౌరస్తాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణ పై ప్రతిజ్ఞ కార్యక్రమం, సెల్ఫీ పాయింట్, ఓపెనింగ్.**
**- రోడ్ సేఫ్టీ పై అవగాహన పెంచుకోవాలి.**
**- కలెక్టర్ ప్రతిమా సింగ్ , జిల్లా ఎస్పీ ,డీ.వి శ్రీనివాసరావు...**

మెదక్ జిల్లా, ప్రతినిధి, ఏప్రిల్ 14( జన సముద్రం న్యూస్):-












ప్రస్తుత సమాజంలో అతివేగం, నిర్లక్ష్యంతో వాహనాలు నడిపి ఎందరో విలువైన తమ ప్రాణాలను కోల్పోతున్నారని.. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నిబంధనలు పాటిస్తూ ప్రమాదాల నివారణకు చేయాలని కలెక్టర్ ప్రతిమా సింగ్ పేర్కొన్నారు.

ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా

రోడ్డు ప్రమాదాలను నివారించే ఉద్దేశంతో అరైవ్ - అలైవ్ కార్యక్రమంలో భాగంగా

రాందాస్ చౌరస్తాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణ పై జిల్లా అధికారులు, ఆటో డ్రైవర్స్, విద్యార్థుల సమక్షంలో ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించిన అనంతరం, సెల్ఫీ పాయింట్, ప్రారంభించారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రత సేఫ్టీ కమిటీ చైర్ పర్సన్ గా కలెక్టర్ మాట్లాడుతూ

ప్రజల్లో చైతన్యం పెంచి రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు అతివేగం నిర్లక్ష్యం తోనే రోడ్డు ప్రమాదాలు జాగ్రత్తలతో ప్రాణాలు కాపాడుకోవచ్చు రోడ్ సేఫ్టీ పై అవగాహన పెంచుకోవాలని

ప్రస్తుత సమాజంలో అతివేగం, నిర్లక్ష్యంతో వాహనాలు నడిపి ఎందరో విలువైన తమ ప్రాణాలను కోల్పోతున్నారని.. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నిబంధనలు పాటిస్తూ ప్రమాదాల నివారణకు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.జిల్లా ఎస్పీడీవి శ్రీనివాసరావు మాట్లాడుతూ

మనం తీసుకునే జాగ్రత్తలతోనే రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా ఉంటామన్నారు. అరైవ్ - అలైవ్ కార్యక్రమంలో భాగంగా ప్రజల్లో చైతన్యం పెంచి రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు సర్పంచ్ అధ్యక్షతన గ్రామానికి రోడ్డు కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. గ్రామ సభలో రోడ్డు భద్రత నిబంధనలు ప్రజలకు వివరించడం జరిగిందన్నారు. పంచాయతీరాజ్, ఆర్అండ్ బీ, రవాణా శాఖ అధికారులు.. రోడ్డు ప్రమాదాల నివారణకు స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు చేయాలన్నారు. ప్రాణాల కంటే ఏది విలువైంది కాదని చిన్న చిన్న జాగ్రత్తలు ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. గ్రామాల్లో అత్యవసర వేళ సంప్రదించాల్సిన అంబులెన్స్, పోలీసుల నెంబర్ పై అవగాహన కల్పించాలని సూచించారు.

అందరి భాగస్వామ్యంతోనే రోడ్డు ప్రమాదాలు తగ్గుముఖం పడతాయని.. ప్రతి ఒక్కరూ రోడ్డుపైకి వచ్చినప్పుడు బాధ్యతతో మెలగాలని సూచించారు. అనంతరం ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీఓ రమాదేవి, మునిసిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, డీఎస్పీ ప్రసన్నకుమార్, జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటస్వామి, అధికారి డిఆర్డిఓ శ్రీనివాసరావు, నేషనల్ హైవే డి .ఈ ప్రవీణ్ రెడ్డి ఈఏ ఈ.ఈ కరుణ, తదితరులు పాల్గొన్నారు.

# కోనాపూర్ లో ఘనంగా అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు.








కొల్చారం, ఏప్రిల్ 14( జనసముద్రం న్యూస్):-

మెదక్ జిల్లా కొల్చారం మండలం కోనాపూర్ గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి కొల్చారం ఎస్ఐ మహ్మద్ మొహీనుద్దీన్ ముఖ్యఅతిథి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మోత్కు నిర్మల మల్లేశం, ఉపసర్పంచ్ మురళి, కొల్చారం మండల యువత విభాగం అధ్యక్షుడు తుంకులపల్లి సంతోష్ రావు, మాజీ సర్పంచ్ కన్నారం రమేష్, గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్లు ఎల్లయ్య, కన్నారం పద్మారావు, బండి అంజయ్య, సదాశివరెడ్డి, కన్నారం సిద్దయ్య, సాకలి భాగయ్య, అంబేద్కర్ యూత్ సభ్యులు బొడ్డు రూబెన్, మెట్టి యాదగిరి, ఎర్ర అనిల్, ఎర్ర సుమన్, ఎర్ర మహేందర్, ఎర్ర పురుషోత్తం, ఎర్ర ప్రవీణ్ , ఎర్ర సుధాకర్, ఎర్ర హర్షవర్ధన్, బండి మల్లేశం మోత్కు శంకర్, చాకలి నిఖిల్, బండి చిన్న మల్లేశం, కోనాపూర్ గ్రామ పెద్దలు చిన్నలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram